ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

ఇడి విచారణకు
కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా 5లో

ప్రముఖ గజల్ గాయకుడు
పంకజ్ ఉదాస్ కన్నుమూత

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 27 పేజీలు: 12 వెల: 6.50



# 'వికసిత భారత్' కేంద్రం లక్ష్యం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** దేశంలోని అతిపెద్ద టెక్స్‌టైల్స్ 2024 ఈవెంట్‌ను ఢిల్లీలోని భారత మండపం వేదికగా ప్రధాని నరేంద్రమోడీ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 100 దేశాలనుంచి మూడు వేలమందికిపైగా ఎగ్జిబిటర్లు, కొను గోలుదారులు, 40వేలమంది వాణిజ్యసందర్శకులు హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ టెక్స్‌టైల్స్ రంగం భవిష్యత్తులో దేశ అభివృద్ధికి కీలకంగా మారనుంద న్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్ల పూర్తవుతుంది. అప్పటికి భారత్ అభివృద్ధిలో టెక్స్ టైల్స్‌రంగం కీలకపాత్ర పోషించనుంది. ఈ లక్ష్యాన్ని చేరుకునేం దుకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిం చేందుకు సిద్ధంగా ఉంది. 2014 భారత్ టెక్స్‌టైల్స్ మార్కెట్ విలువ రూ.7 లక్షల కోట్లకంటే తక్కువగా ఉంది. ప్రస్తుతం అది రూ.12 లక్షల కోట్లకు చేరుకుంది. మరి కొన్నేళ్లలో దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని కేంద్రం సంకల్పించింది అని మోడీపేర్కొన్నారు. వికసిత్‌భారత్‌కు పేదలు,రైతులు, యువత, మహిళలు ముఖ్యస్తంభాలని, వీరితో భారత్ టెక్స్ టైల్స్‌రంగం ముడిపడి ఉందన్నారు. అందువల్ల ఈ కార్య క్రమం మనందరికి ఎంతో ముఖ్యమైందన్నారు. తాను ఎలాంటి సమాజాన్ని చూడా లనుకుంటున్నానో ప్రధాని వెల్లడించారు. ప్రభుత్వం జోక్యం తక్కువగా ఉన్న సమాజాన్ని సృష్టించడమే తన లక్ష్యమని తెలిపారు. ఇది ప్రజల శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగాపనిచేస్తుం దన్నారు. అందుకు పదేళ్లుగా పోరాడుతు న్నానని, రానున్న అయిదేళ్లలో ఈజోక్యాన్ని పూర్తిగా తగ్గిస్తానని హామీ ఇచ్చారు.

# సురభిని మించిన 'జగన్నా'టకం

- రాష్ట్రాన్ని రాక్షస పాలననుంచి విడిపిద్దాం
- వైఎస్సార్సీ పాలనలో నేనుకూడా బాధితుడినే
- ఎర్రన్నాయుడు ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ
- 'రా.. కదాలిరా' బహిరంగసభలో చంద్రబాబు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించేందుకు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. సిఎం జగన్ ఆడుతున్న నాటకం సురభి నాటకాన్ని మించిపోయిందని ఆయన ఆక్షేపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన రా..కదలిరా.. సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్ పైనా, వైఎస్సార్సీ పాలనపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు సంధిం చారు. జగన్ అరాచక పాలనకు స్వస్తి చెబుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎర్రన్నాయుడిని ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, బిసిల నేతగా చంద్రబాబు అభివర్ణించారు. వైఎస్సార్సీ పాలనలో అందరితోపాటు తానుకూడా బాధితుడినేనని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావుల అరెస్టులను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. రాష్ట్ర విభజన కంటే జగన్ విధ్వంసక పాలనలో రాష్ట్రం మరింత నష్టపోయిందని విమర్శించారు.

త్వరలో రాజకీయ తుఫాన్ రాబోతోందని, జగన్ పని అయిపోయిందని, మార్పు మొదలైందని చెబుతూ 2024లో గెలుపు టిడిపి-జనసేన కూటమిదేనని ధీమా వ్యక్తంచేశారు. సంక్షేమం పేరుతో జగన్ పదిరూపాయలు ఇచ్చి వంద రూపా యలు దోచేస్తున్నాడని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 35 యేళ్ల వెనక్కి వెళ్లిపోయిందని విమర్శించారు. మళ్లీ తగుదునమ్మా అంటూ కోడి కత్తి కమలాసన్ జగన్ కొత్త నాటకానికి తెర తీశాడని ఎద్దేవా చేశారు. జగన్‌ని కలియుగ భస్మాసురుడిగా చంద్రబాబు ఈ సందర్భంగా అభివర్ణించారు. జగన్ ఆడుతున్న నాటకం ముందు సురభి నాటకం కూడా పనికి రాదని అపహాస్యం చేశారు. జగన్ పాలనలో తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో >>2




సోమవారం శ్రీకాకుళంలో జరిగిన 'రా.. కదలి రా' సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు. సభకు హాజరైన జనం




సోమవారం కుప్పం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం వైఎస్ జగన్, హాజరైన జనం

# ప్రజలకూ బాబు వెన్నుపోటు

విపక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు

కుప్పం బహిరంగసభలో సిఎం జగన్

కృష్ణాజలాలకు పూజచేసి విడుదల చేసిన సిఎం

**కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల్ని తాను గుండెల్లో పెట్టుకుని మంచి చేస్తున్నానని, కులమతాలు, ప్రాంతాలు, పార్టీలు చూడక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కుప్పం నియోజకవర్గం రాజుపేటలో కృష్ణాజలాలకు పూజలుచేసి నీటిని విడుదల చేశారు. అలాగే పాలారు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈసంద ర్భంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లిలో జరిగిన బహిరంగసభలో సిఎం జగన్ ప్రజలను ద్దేశించి ప్రస ంగించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై నిప్పులు చెరిగారు. పేదలకు మంచి చేయని చంద్రబాబు రాష్ట్రానికి సిఎంగా, శాసన భ్యుడిగా అర్హుడా?అని ప్రశ్నించారు. వంచన, మోసం, కుట్ర, వెను న్నపోటు చంద్రబాబు మార్క్ రాజకీయాలు అని విమర్శించారు. ప్రజలకు మేలు చేసి ఉంటే చంద్రబాబుకు పొత్తులు ఎందుకని ప్రశ్నిస్తే సమాధానం ఉండదన్నారు. 75 ఏళ్ల వయ సులో నలుగురితో పొత్తుతో ఎన్నికల్లో దిగారని 14 ఏళ్లు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఫలానా మంచి చేశానని చెప్పగలరా?అని ప్రశ్ని ంచారు. దత్తపుత్రుడితో తలుపులు బిగించి >>2

## పత్తిపాడు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### నలుగురు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నలుగురు అక్కడి కక్కడే మృతి చెందారు. ప్రత్తిపాడు జాతీయ రహ దారిని ఆనుకుని ఉన్న పాదాలమ్మ గుడి వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశా నుంచి బాపట్ల జిల్లా ఉల్లికురవ మండలం నక్కబొక్కలపాడు వెళ్తున్న రెండు లారీలలో ఒక లారీకి టైర్ పంచర్ అయ్యింది. దీంతో రెండు లారీలను డ్రైవర్లు రోడ్డు ప్రక్కన ఆపి టైర్‌ను మారుస్తుండగా విశాఖపట్నం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న ఎపిఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వారిపై నుంచి దూసుకుపో వడంతో ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతులు పేర్లు దాసరి కిషోర్, దాసరి ప్రసాద్, నాగయ్య, గుర్తించారు. అలాగే పాదా లమ్మ తల్లి గుడి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న విడిది లోవరాజును ఢీకొట్టింది. దీంతో లోవరాజు కూడా అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మొత్తం నలుగురు అక్కడి కక్కడే మృతి చెందారు. మృతదేహాలు సైతం నుజ్జు నుజ్జు అయ్యాయి. దీంతో రెక్కాడితే గాని డొక్కాడని ఆ నలుగురు జీవితాలు తెల్లవారక ముందే వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.




సోమవారం కొత్తూరులో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల. హాజరైన జనసందోహం

# పేదలకు ప్రతినెల 5 వేలు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇస్తామని పార్టీ అధ్యక్షుడు ఖర్గే హామీ

సభలో జగన్, చంద్రబాబుపై నిప్పులు చెరిగిన షర్మిల

సభకు కాంగ్రెస్‌తోపాటు వామపక్ష నేతలు హాజరు

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడి అకౌంట్‌లో నెలకు 5వేలు వేస్తామని ఈ విధంగా సంవత్సరానికి 60వేలు వేసి ఆయా పేద కుటుంబాలను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ తరుపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. ఈ ప్రకటనకు సభలోని జనాల నుంచి మంచి స్పందన లభించింది. వేదికపై నున్న నాయకులు చేతులు ఊపుతూ ప్రజలకు అభివాదం చేయగా ప్రజల నుంచికూడా మంచి స్పందన లభించింది. అనంతపురం లోని కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఎత్తున జనం విచ్చేశారు. కాంగ్రెస్‌తోపాటు సిపిఐ, సిపిఎం పార్టీల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. సభలో కాంగ్రెస్ జెండాలతోపాటు సిపిఐ, సిపిఎం జెండాలుకూడా రెపరెపలాడాయి. బహిరంగసభ జరిగిన ప్రాంగణంలో అనంతపురంలోని వివిధ కూడళ్లలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధినేత వైఎస్.షర్మిల ఫ్లెక్సీలు ఎక్కడ చూసినా కనిపించాయి. ఈ సభ >>2

# టిడిపిలోకి పార్థసారధి

ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైఎస్సార్సీకి బిగ్‌షాక్

మరికొందరు కూడా టిడిపిలో చేరిక



సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరిన పెనమలూరు ఎంఎల్ఎ పార్థసారధి

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్‌సికి రాజీనామా చేసిన మాజీమంత్రి కొలుసు పార్థసారధి సోమవారం అధికారికంగా తెలుగు దేశంలో చేరారు. విజయవాడలో టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు.ఇప్పటికే టిడిపి కొలుసు పార్థసారధికి నూజివీడు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించింది.అధికారిగా ఆ నియోజకవర్గ అభ్య ర్థిగా ప్రకటించింది.ఆయన మాత్రం నేడు టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విజన్ భావితరాలకు ఎంతో అవసర మన్నారు."బీసీ,ఎస్సీ,ఎస్టీలకు వైకాంగ్రెస్ పార్టీలో ఏ మాత్రం ప్రాధాన్యత లేదు.బలహీన వర్గాలకు వైకాంగ్రెస్ పార్టీలో అన్ని అవమానాలే అన్నారు. ఎవరి పెత్తనంపైనో ఆధారపడాల్సి వస్తే, ఆత్మాభి మానం మాత్రం చంపుకోలేమన్నారు.నూజివీడులో అందరితో కలిసి వెళ్తూ తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తానన్నారు, పార్థసారధితో >>2

## రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్! 2లో

# 'అమృత్‌భారత్'తో 553 స్టేషన్ల ఆధునీకరణ

### -ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** నవీన భారతావని కన్న కలలు సాకారంచేసేందుకు పగలనక రాత్రనక కృషి జరుగుతోందని ప్రధానిమోడీ అన్నారు. సోమ వారం సుమారు రెండువేలకుపైగా రైల్వే మౌలిక వనరులప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ 41వేల కోట్లు రూపాయ లని మోడీ పేర్కొన్నారు. మూడో విడత తమ ప్రభుత్వం జూన్‌నుంచి ప్రారంభం అవుతుందని, అందుకు తగినట్లుగానే మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టు లతోముందుకు వస్తామన్నారు. అమృత్ భారత్ రైల్వేస్టేషన్లతో స్థానిక సంస్కృతి, చేతివృత్తులకు కూడా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. రైల్వేలకు ఆర్థికనష్టం అనేది సర్వసాధారణంగా గతంలోభావించారని, ఇపుడు ఈ జాతీయ రవాణా వ్యవస్థ పరివర్తనం దిశగా ముందుకుపోతున్నదని మోడీ పేర్కొన్నారు. భారతీయ యువత కలలను సాకారంచేయడమే తన ప్రధాన పరిష్కార లక్ష్యమన్నారు. గతంలో ప్రభుత్వ నిధులు లూటి చేసారని, తన హయాంలో ప్రభుత్వ ప్రతిపైసా కూడా రైల్వే సేవల ఆధునీకరణ, అభివృద్ధికే వినియోగించామన్నారు. మొత్తం 27 రాష్ట్రాల్లోని 300 జిల్లాల్లో 554 రైల్వేస్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నామని, ఉత్తరప్రదేశ్‌లోని గోమతీ నగర్ రైల్వే స్టేషన్ ఇప్పటికే ప్రారంభించామన్నారు. అలాగే రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్‌బ్రిడ్జిలు భారతీయ రైల్వేల్లో 1500కుపైగా నిర్మించామని మోడీ చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం జూన్‌నుంచి మళ్లీ పాలనపగ్గాలుచేపడుతుందని, రైల్వేల్లో జరిగిన వేగవంతమైన అభివృద్ధిని మళ్లీ దేశప్రజలంతా చూస్తారని మోడీ అన్నారు. గడచిన పదేళ్లలో నవీనభారతావని నిర్మాణం జరిగిందని, వికసిత్‌భారత్‌తో యువత కలలు అన్నీ సాకారం చేసే విధంగా కృషిచేస్తానని ఇది మోడీ ఇస్తున్న హామీ అన్నారు. అమృత్‌భారత్ స్టేషన్ స్కీం కింద దేశంలోని 553 స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఈప్రాజెక్టులవల్ల ప్రజలకు సులభ తర జీవనశైలి ఏర్పడుతుందని మోడీ స్పష్టంచేసారు.

# కడప రెడ్ల పెత్తనమేంటి?

### -మంత్రి ధర్మాన



**శ్రీకా కుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి ధర్మాన ప్రసాద రావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో డైరెక్ట్‌గా కాకపోయినా ఇన్ డైరెక్ట్‌గా సెటైర్లు వేస్తున్న ఆయన ఈసారి ఏకంగా కడప రెడ్ల మీద విమర్శలు, ఆరోపణలు సంధించారు. శ్రీకాకుళం జిల్లాలో భూములు కొంటామంటూ కడప రెడ్లు అంటున్నారని, ఎవడు రమ్మన్నాడని ప్రశ్నించారు. అంతేకాకుండా.. శ్రీకాకుళం జిల్లా అంటే మీ అబ్బ సొత్తా అని కూడా నిలదీశారు.. ఇక్కడ భూములు కొనడం ద్వారా జిల్లా ప్రజలపై అజమాయిషీ చేద్దామని అనుకుంటు న్నారని, కడప రెడ్ల తీరు జిల్లా ప్రజలను అవమా నించేదిగా ఉందని వ్యాఖ్యానిం చారు. వాళ్లెవరో కూడా తనకు తెలియ >>2



సోమవారం తిరుమలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశం దృశ్యం

## శ్రీవారి ఆలయ నిర్మాణానికి టిటిడి సలహాలు

రూ. 3.72 కోట్లతో 5 భాషల్లో భగవద్గీత

జమ్ము ఆలయంలో ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎలు పెంపు

టిటిడి పాలక మండలి కీలక నిర్ణయాలు

# కొలంబోలో తిరుమలేశుడు

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయడంలో భాగంగా, శ్రీలంక దేశంలోని కొలంబో సమీ పంలో దేవదేవుడి ఆలయ నిర్మాణానికి టిటిడి సూచనలు సలహాలు ఇవ్వాలని నిర్ణయించింది. అక్కడ ఆలయ నిర్మాణానికి కొలంబోలోని మయూరపతి భద్రకాళి అమ్మన్ ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు సుందరలింగం పుట్టాలం జిల్లాలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించేందుకు సుముఖత చూపారన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు మాత్రమే తిరుమల తిరుపతి దేవ స్థానం అధికారులు ఇస్తారన్నారు. అలాగే శ్రీలంకలో త్వరలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించారు. బాలబాలికల్లో ధార్మిక,నైతిక విలువలు పెంపొందించడంలో భాగంగా సులభశైలిలో రూపొందించిన భగవద్గీతను తెలుగు,తమిళం, కన్నడ,హిందీ,ఆంగ్ల భాషల్లో 98లక్షలు కాపీలు ముద్రించేందుకు 3.72కోట్లు రూపాయలు మంజూరుకు ఆమోదించారు.

జమ్మూలో తిరుమల తిరుపతిదేవస్థానం నిర్మించిన శ్రీవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రస్తుతం మంజూరుచేస్తున్న ఇంటి అద్దె అలవెన్స్‌ను (హెచ్‌ఆర్‌ఎ)కొంత పెంచేందుకు ఆమోదం.తిరుమలలో ఎస్వీ నిత్యాన్నప్రసాద విభాగంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సేవలందించేందుకు అవసరమైన సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకోసం అనుమతికోరుతూ ప్రభుత్వానికి ప్రతిపా >>2



రిక్రూట్‌మెంట్‌ను త్వరగా చేపట్టాలని సోమవారం కోల్‌కతాలో ఆందోళన చేస్తున్న టీచర్లు

# సురభిని మించిన 'జగన్నా'టకం

>> ప్రచారం కోసం జగన్ 20 కోట్లు వెచ్చించి మూడు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. మంత్రి ధర్మాన ప్రసాదరావును, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ని ఇసుక దొంగలుగా అభివర్ణించారు. మద్యం రేట్లు పెంచేసి జగన్ ప్రజల రక్తం తాగుతున్నాడని ఆరోపించారు. ఎక్కడ పడితే అక్కడ ప్యాలెస్‌లు కట్టుకుంటున్న జగన్ ఏరకంగా పేదవాడవుతాడని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పూర్వాశ్రమంలో రుషులుండే రుషి కొండలో ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడని ఆరోపించారు. రోడ్డెక్కి సైకిలెక్కడంతో పాటు గ్లాసు పట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక యువతకు బంగారు భవిష్యత్తు చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. జగన్ పాలనలో తెలంగాణ-ఏపిల తలసరి ఆదాయంలో 44శాతం మేరకు వ్యత్యాసం ఏర్పడిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో సుజల స్రవంతికి జగన్ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం కోటి రూపాయలేనని విమర్శిస్తూ మంత్రి ధర్మానకు, స్పీకర్ తమ్మినేనికి సిగ్గుందా అని ప్రశ్నించారు. గతానికి భిన్నంగా ప్రజలు ఆమోదించిన వారికే టిక్కెట్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజుని కొండల్ని మింగేసే అనకొండ గాను, పాతపట్నం ఎమ్మెల్యే శాంతిని నియోజకవర్గానికి పట్టిన అశాంతిగాను, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను జగన్‌కు భజన దాసుగాను చంద్రబాబు అభివర్ణించారు.

## ఏపిలో కొత్తగా 34 అమృత భారత్ రైల్వే స్టేషన్లు

### రూ.843.54కోట్లతో ఆధునీకరణ, వర్చువల్‌గా ప్రధాని మోడీ శంకుస్థాపన

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రూ.843.54కోట్లతో కొత్తగా 34 భారత్ రైల్వే స్టేషన్లను కేంద్రం నిర్మిస్తోంది. వీటికి ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసారు. అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధి. భాగంగా ఏపీలో 34 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తుంది. ఇదే సందర్భంలో తెలంగాణ 15 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. వర్చువల్ విధానంలో వీటికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేసారు. దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా నేడు 500లపైగా అమృత్ భారత్ స్టేషన్ల వర్చువల్ విధానంలో ప్రధాని శంకుస్థాపన చేసారు. 1500 రైల్వే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లకు ప్రధాని శంకుస్థాపన చేసారు. తొలి దశలో అనకాపల్లి, ఏలూరు, కాకినాడతో పాటు సింగరాయకొండ, తాడేపల్లిగూడెం, తెనాలి, తుని రైల్వే స్టేషన్లను అమృత్‌భారత్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని కేంద్రం నిర్ణయించింది. అనంతపురం, అనపర్తి. ఆదోని, బాపట్ల. చీరాల, చిత్తలూరు, కంభం, ధర్మవరం, డోన్, యలమంచిలి, గిద్దలూరు, గుత్తి, గుడివాడ, గుణదల, గుంటూరు, కడప, మాచర్ల, మచిలీపట్టణం, అమృత్‌భారత్ స్టేషన్లుగా ఎంపిక చేపారు. మంగళగిరి, మంత్రాలయం, మార్కాపురం, నడికుడి, నంద్యాల, నర్సరావుపేట, పాకాల, రాజమండ్రి, రాజంపేట, రాయనసాడు, సామర్లకోట, సత్తెనపల్లి, శ్రీకాళహస్తి, తాడిపత్రి, వినుకొండ రైల్వేస్టేషన్లుగా ఎంపిక చేసారు.

# ప్రజలకూ బాబు వెన్నుపోటు

>> పార్టీలు మాట్లాడతారని విమర్శించారు. అసలు కాపులకు చంద్రబాబు చేసిన మేలేంటి, వంగవీటి రంగాను హత్య చేయించింది మీరే కదా అని అడిగితే మాట్లాడరని పేర్కొన్నారు. రంగరంగుల మేనిఫెస్టోతో వచ్చి చంద్రబాబు మరలా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తారని అవసరమైతే కిలో బంగారం, బెంజ్‌కారు ఇస్తానని కూడా హామీలు ఇస్తారన్నారు.

**మరలా గెలిస్తే పేదల భవిష్యత్తు బాగు చేస్తా**

వచ్చే ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రి కాగానే పేదల భవిష్యత్తు బాగు చేస్తానని అందుకు అవకాశం కల్పించాలని దేవుడ్ని, ప్రజల్ని కోరుతున్నట్లు సిఎం జగన్ పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా నవరత్నాలు సంక్షేమ పథకాల్ని నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకే జమ చేశామన్నారు. ప్రతి పేద కుటుంబం బ్యాంకుకు వెళ్లి తమ వద్దే బ్యాంక్ స్టేట్మెంట్ అడిగితే గతంలో చంద్రబాబు వారి ఖాతాల్లో ఒక్కరూపాయి కూడా వేయలేదన్న విషయం తెలుస్తుందన్నారు. ఎవరిది మనసున్న పాలన, పేదల ప్రభుత్వం అనేది ప్రజలు ఆలోచించాలని కోరారు. పారదర్శకంగా అర్హులకు పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఫలానా మంచి చేశా అని చెప్పగలరా అని ప్రశ్నించారు. 14 ఏళ్ల సిఎంగా ఉన్నచంద్రబాబు హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు ఎందుకుపూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు పనులను భారీ వాటా ఇచ్చే వారికి ఇచ్చి తన జేబుల్లో నిధులు నింపుకున్నారన్నారు. హంద్రీ-నీవా జలాల కోసం కుప్పం, పలమనేరు ప్రజలు కలలుగన్నారని వారి పట్ల చిత్తశుద్ధి చూపించి నేడు కృష్ణాజలాలు అందిస్తున్నామన్నారు. 2015లో మొదలైన హెచ్ఎన్ఎస్ఎస్ అంచనాలు 565కోట్లకు పెంచిన బాబు బినామీలకు పనులు అప్పగించారన్నారు. 2022 సెప్టెంబర్ 23న కుప్పంలో ఇచ్చిన మాటను తాను నిలబెట్టుకున్నానని ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు అన్నారు. దేవుడి దయ, ప్రజలదీవెనలతో కుప్పం ప్రజలకు నీళ్లు అందించడం జరిగిందన్నారు. కుప్పానికి ప్రయోజనం లేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అంబటి రాంబాబు, రోజా, ఎంపిలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, తలశిల రఘురాం, ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ విజయానందరెడ్డి, రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ డా సుధీర్, కార్పోరేషన్ ఛైర్మన్లు విద్యాసాగర్, వనిత శ్రీను, భవానమ్మ, డిసిసిబి ఛైర్మన్ రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొలంబోలో తిరుమలేశుడు

>> దనలు పంపాలని తీర్మానించారు. క్రింది స్థాయి పోస్టులను కార్పొరేషన్, ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించుకునేందుకు ఆమోదం. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల కోడ్‌కు ముందు సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకటసుధీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్, పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం పాల్గొన్నారు. టిటిడిలో వివిధ విభాగాల్లో అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్పొరేషన్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న 9వేల మందికి వేతనాలు పెంచేందుకు పాలకమండలి నిర్ణయించింది. వెంకన్నఆలయం లోపల జయవిజయుల ద్వారపాలకులు ఉన్న తలుపులు అరిగిపోవడంతో 1.69కోట్ల రూపాయలతో నూతన బంగారు తాపడం తలుపులు ఏర్పాటుకు ఆమోదించారు. భక్తులకు శ్రీవారి వివాహకానుకగా పలు నమూనాలలో మంగళసూత్రాలు, లక్ష్మీకాసులు 4గ్రాములు, 5,10 గ్రాములతో ఏడు నమూనాలలో తయారుచేయాలని తీసుకున్న నిర్ణయంతో 4కోట్ల రూపాయలతో నాలుగు ప్రముఖ బంగారు ఆభరణాల తయారీ సంస్థలకు అనుమతివ్వాలని నిర్ణయించి ఆమోదించారు. తిరుపతి అలిపిరి వద్ద ఉన్న సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమకుండం భక్తుల సౌకర్యార్థం శ్రీవాణి ట్రస్ట్‌నుంచి 4.12కోట్ల రూపాయలు మంజూరుచేసి శాశ్వత యాగశాల నిర్మాణానికి ఆమోదించారు. ఇందుకు 1.38కోట్ల రూపాయలు విరాళంగా ఇవ్వడానికి దాత శేఖర్‌రెడ్డి ముందుకు వచ్చారు. తిరుమలలో మరిన్ని ఎక్కువ సంఖ్యలో లడ్డూల తయారీకి శ్రీవారి పోటులో అదనంగా 15మంది పోటు సూపర్‌వైజర్లు పోస్టుల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని తీర్మానించారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు నూతన బంగారు కవచాలు తయారీ, 15లక్షల రూపాయలతో రెండు తండ్లకు బంగారు మలాంవేసిన రాగిరేకులు ఏర్పాటుకు ఆమోదం. టిటిడి ఆస్థాన సిద్దాంతి తంగిరాల వెంకటకృష్ణప్రసాద్ సిద్దాంతి పదవీకాలం మరో మూడు సంవత్సరాలు పొడిగిస్తూ ఆమోదించారు.



నోనియా, బిన్డ్, బేల్దార్‌లను ఎస్టీల జాబితాలోకి తీసుకువాలని సోమవారం పాట్నాలో ఆందోళన చేస్తున్న మహిళలు

# పార్థసారథి

>> పాటు వైకాంగ్రెస్ పార్టీ నేతలు బొప్పన రవికుమార్, ఇటీవలే పార్టీ, పదవికి రాజీనామా చేసిన కమ్మ కార్పోరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని), శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, కొల్లు రవీంద్ర, కొనకొళ్ళ నారాయణ, వర్లకుమార్ రాజా, బోడె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం- జనసేన కూటమి ప్రకటించిన అభ్యర్దుల జాబితాలో పార్దసారధికి చోటు దక్కింది. ఏలూరు జిల్లా నూజివీడు నుంచి ఆయన పోటీ చేయనున్నారు.

రాష్ట్ర రాజధాని ప్రాంతంలో కీలకమైన విజయవాడ, మచిలీపట్టణం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పలువురు తెలుగుదేశం నేతలు అయోమయంలో ఉన్నారు. విజయవాడ, మచిలీపట్టణం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 10 మంది అభ్యర్థుల తొలి జాబితాను ఇటీవల ఆపార్టీ నేత చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ పశ్చిమ, అవిని గడ్డలు పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారంటున్నారు. మిగిలిన పెనమలూరు, మైలవరం స్థానాలకు సంబంధించి అభ్యర్దులు ఎవ్వరన్నదనే అంశంపై స్పష్టత లేదు. లభించిన సమాచారం ప్రకారం విజయవాడ వెస్ట్‌ను జనసేన ఆశిస్తోంది. ఇక్కడ గత ఎన్నికల్లో అభ్యర్దిగా నిలిచిన పోతిన మహేష్‌కే టిక్కెట్టు లఃభిస్తుందంటున్నారు. అయితే చంద్రబాబు ఈ స్దానంలో పవన్ కల్యాణ్‌ను నేరుగా పోటీచేయమన్నట్లు సమాచారం. లేని పక్షంలో అవనిగడ్డనుంచి పోటీ చేయాలని పవన్‌కు కొందరు సూచించినట్లు చెబుతున్నారు. జనసేన మాట అలా ఉంచితే తెలుగుదేశం మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న ఆ సీటు టిడిపికే ఇస్తారని, తానే పోటీ చేస్తారంటున్నారు. లేని పక్షంలో ఏలాంటి త్యాగాలకైనా సిద్దమని చెబుతున్నారు. విజయవాడ పశ్చిమ, అవనిగడ్డ వైకాంగ్రెస్ కంచుకోటలు లాంటివంటున్నారు. ఇక్కడ అభ్యర్దులు ఆషామాషీ స్థాయిలో ఉంటే గెలవరనే భావన ఉంది. అవనిగడ్డలో మండలి బుద్ద ప్రసాద్‌కు సీటు లేదనే చెబుతున్నారు. ఇక పెనమలూరుపై మాజీ ఎంఎల్‌ఏ బోడే ప్రసాద్ ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇక్కడ నుంచి మైలవరం శాసనసభ్యుడు కృష్ణ ప్రసాద్ పోటీ చేసే అవకాశాలున్నాయంటున్నారు. సిట్టింగ్ ఎంఎల్‌ఏ, బీసీ వర్గానికి చెందిన కొలసు పార్దసారధి, టీడీపీలో చేరి నూజి వీడు నుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ నుంచి పోటీ చేస్తే జనసేనతో పొత్తున్నందున రెండు అగ్రవర్ణ సామాజిక కోట్లు టిడిపికే పడతాయనే ఆశతో ఆ పార్టీ ఉంది.1

# రెడ్ల పెత్తనమేంటి?

>> దని అంటూనే ఇలాంటి చర్యలను తాను ఉపేక్షించబోనని చెబుతూ పార్టీ అని కూడా చూడనని హెచ్చరించారు. కాగా ధర్మాన చేసిన వ్యాఖ్యలు స్థానికంగానే కాకుండా ఉత్తరాంధ్రా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

ఎవరిని ఉద్దేశించి ఆయన ఈ విధమైన కామెంట్స్ చేసి ఉంటారనేది చర్చనీయాంశమైంది.

# రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్ టిడిపిలోకి!

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మరో రెండు రోజుల్లో టిడిపిలో చేరబోతున్నారు. తాను రాజకీయ కుటుంబం నుంచి వచ్చానన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనన్నారు. తరువాత ప్రత్యర్ది పార్టీ విధానాలను విమర్శించాలని, వ్యక్తిగతం కాదని, అందరితో మంచి సంబంధాలుండాలని నమ్ముతానన్నారు. వైఎస్సార్సీలో ఆ వాతావరణం లేదన్నారు. సంక్షేమ పథకాలు అందరికి బర్త్‌డే కేక్‌లు మాదిరిగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదన్నారు. సిఎం జగన్ విధానాలపై మరిన్ని విమర్శలు ఆయన చేసారు. తాను చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో రెండు రోజుల్లోపు చేరుతానన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో ఉండలేకే టిడిపిలో చేరుతున్నానని తెలిపారు. విపక్షనేతలను తిట్టేవారికి వైకాంగ్రెస్ పార్టీలో టిక్కెట్లు ఇస్తారని దుయ్యబట్టారు. టిడిపిలో చేరిన తరువాత చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావుతో తనకు వ్యక్తిగత విబేధాలు లేవన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 625921
2nd Prize Rs.7000/- 24625
3rd Prize Rs.3500/-
03905 21089 22475 41687 43733
49899 55657 65608 72803 78712
4th Prize Rs.200/-
0420 1638 2360 2718 4081 5683 6751
6764 7771 9879
5th Prize Rs.100/-
1351 2023 2597 3917 4509 5137 8132
8674 8765 9788
6th Prize Rs.50/-
0161 1264 2574 3868 5945 7792 9274
0271 1565 2584 3880 6198 7814 9281
0359 1639 2690 4058 6260 7960 9282
0368 1666 2694 4211 6633 7975 9456
0421 1715 3158 4554 6701 8274 9619
0433 1723 3193 4684 6755 8462 9635
0715 1732 3205 4752 6793 8636 9902
0803 1774 3282 4910 6910 8686 9904
0818 1819 3350 4962 7042 8826 9947
0855 1878 3529 5026 7053 8827 9952
0885 1885 3653 5142 7072 8923
0963 1937 3688 5307 7265 8968
0981 2182 3714 5314 7335 9082
1068 2251 3792 5600 7339 9204
1174 2426 3813 5667 7359 9248

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 939234
2nd Prize Rs.7000/- 54714
3rd Prize Rs.3500/-
12359 14034 14631 16848 16856
26781 36401 36416 74590 89970
4th Prize Rs.200/-
0057 2257 2489 2673 2695 4852 5149
6610 6611 8653
5th Prize Rs.100/-
4369 4816 5234 5339 5770 7054 7336
7397 8298 9170
6th Prize Rs.50/-
0017 1378 2599 4189 5545 7364 8696
0050 1477 2668 4353 5552 7389 8835
0100 1536 2747 4517 6077 7400 9050
0394 1622 2908 4518 6136 7454 9205
0438 1800 3000 4542 6184 7463 9347
0590 1897 3206 4557 6283 7563 9578
0734 1942 3238 4615 6289 7737 9602
0837 2069 3350 4813 6348 7814 9621
0854 2088 3445 5103 6365 7831 9638
0942 2128 4073 5117 6375 7872 9881
1099 2145 4081 5192 6530 7978
1167 2185 4124 5290 6907 8279
1192 2373 4163 5366 7150 8306
1198 2437 4165 5475 7246 8553
1256 2548 4168 5477 7337 8661

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:26/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 122463
2nd Prize Rs.7000/- 31766
3rd Prize Rs.3500/-
04542 18095 39796 58451 69405
86136 87049 91395 92578 94661
4th Prize Rs.200/-
0209 3233 3560 3675 4525 4662 6955
7126 7286 9558
5th Prize Rs.100/-
0190 0523 1333 1820 5027 6547 6641
7752 8216 8809
6th Prize Rs.50/-
0130 1601 3482 5368 6143 7058 9240
0300 1932 3705 5423 6145 7080 9344
0402 2041 3753 5514 6163 7345 9416
0598 2211 3900 5573 6214 7668 9490
0735 2311 3984 5591 6303 7704 9572
0778 2352 4017 5736 6425 7755 9691
1025 2518 4090 5821 6488 7937 9770
1050 2796 4190 5859 6562 8025 9810
1166 2860 4356 5884 6565 8369 9813
1181 2862 4548 5935 6632 8465 9937
1271 2932 5091 5985 6642 8550
1330 2978 5119 5997 6685 9045
1345 3030 5124 6113 6691 9117
1358 3270 5167 6131 6747 9118
1535 3408 5318 6140 6915 9153

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 368986
2nd Prize Rs.7000/- 56331
3rd Prize Rs.3500/-
02829 04500 26108 26212 31294
37129 37847 57240 74439 90053
4th Prize Rs.200/-
0296 2372 2598 3159 4841 4939 6114
6626 7793 9936
5th Prize Rs.100/-
0173 1061 1215 2735 2982 6143 6558
8115 8535 9734
6th Prize Rs.50/-
0131 1539 2737 4803 6218 7549 9156
0160 1664 3562 4894 6329 7593 9351
0209 1901 3679 4935 6394 7662 9460
0213 1943 3772 4965 6458 7753 9488
0429 2107 3795 4978 6615 7931 9531
0431 2183 3947 5029 6624 8423 9571
0467 2280 4047 5371 6773 8440 9671
0580 2517 4070 5522 6839 8484 9769
0651 2582 4073 5625 6844 8584 9856
0708 2591 4142 5666 6918 8669 9925
0863 2616 4369 5673 6953 8752
0866 2631 4397 5756 7037 8857
1262 2639 4472 6036 7141 8967
1263 2646 4544 6149 7471 8988
1266 2656 4592 6198 7494 9075

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 854670
2nd Prize Rs.7000/- 15472
3rd Prize Rs.3500/-
07251 07292 12565 20709 58040
64321 65886 71065 80345 81964
4th Prize Rs.200/-
1783 2507 2861 5443 5478 6286 7898
8775 9827 9940
5th Prize Rs.100/-
1638 2450 3157 4744 5092 6681 7045
7256 8024 9188
6th Prize Rs.50/-
0080 0712 2021 4310 5564 7131 8936
0095 0715 2134 4377 5573 7400 9095
0101 0822 2219 4502 5608 7440 9155
0238 0846 2586 4616 5927 7445 9170
0262 0908 2609 4748 6196 7476 9262
0271 1030 2833 4831 6298 7480 9605
0279 1034 2931 4874 6339 7626 9755
0332 1059 2964 4947 6509 7679 9826
0419 1176 2994 5070 6755 7817 9949
0500 1213 3214 5215 6811 8220 9960
0550 1425 3438 5248 6889 8455
0571 1435 3575 5258 6895 8480
0589 1467 3661 5279 6932 8519
0645 1540 4126 5349 6972 8752
0701 1596 4232 5451 6982 8798

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 795272
2nd Prize Rs.7000/- 75092
3rd Prize Rs.3500/-
06103 26119 26990 34292 34611
53248 55659 57575 60942 68561
4th Prize Rs.200/-
2021 2755 3291 4753 6174 7355 7405
8166 8516 8930
5th Prize Rs.100/-
0289 1016 1733 3324 3485 5213 5732
5780 8302 9082
6th Prize Rs.50/-
0069 1556 2905 4668 5644 7750 8817
0114 1653 3088 4685 5737 7755 8879
0234 1761 3279 4754 5793 7841 8989
0340 1855 3310 4778 5885 7933 9014
0342 1909 3506 4822 6014 8123 9024
0562 2006 3542 4835 6236 8126 9128
0567 2137 3613 4875 6427 8224 9417
0660 2234 3769 4876 6500 8252 9494
0697 2285 3788 4937 6643 8435 9591
1008 2457 3887 4939 6752 8438 9706
1329 2490 3899 5176 6976 8605
1350 2611 4243 5348 7034 8639
1353 2619 4308 5364 7372 8674
1395 2728 4374 5442 7374 8690
1457 2803 4648 5595 7678 8693

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 216141
2nd Prize Rs.7000/- 06576
3rd Prize Rs.3500/-
01426 08158 20285 27209 45210
47093 63385 64906 79744 97754
4th Prize Rs.200/-
1432 1753 2357 2919 5497 7170 7526
7600 8037 8901
5th Prize Rs.100/-
0367 0737 2471 2743 5650 5845 5888
6122 7622 9567
6th Prize Rs.50/-
0178 1977 3370 4962 5806 7095 9363
0268 2310 3410 4964 5822 7522 9387
0429 2412 4004 4980 5909 7572 9392
0482 2435 4060 5016 6200 7630 9534
0527 2532 4118 5040 6252 7764 9588
0645 2856 4223 5080 6399 7902 9630
0738 2946 4353 5138 6434 8417 9670
0779 2991 4395 5184 6715 8664 9885
0936 3048 4428 5236 6742 8686 9914
1097 3124 4446 5353 6783 8739 9998
1153 3159 4486 5451 6784 8798
1172 3182 4559 5480 6799 8830
1232 3212 4635 5601 6925 8947
1664 3252 4792 5626 7031 9225
1973 3255 4840 5723 7084 9234

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 527729
2nd Prize Rs.7000/- 83201
3rd Prize Rs.3500/-
05526 15160 18626 40622 55726
66720 73407 73738 76951 80148
4th Prize Rs.200/-
1355 1683 1741 2212 8058 8585 8796
9064 9391 9968
5th Prize Rs.100/-
0864 1444 1479 2159 2163 5001 6301
7734 8947 8964
6th Prize Rs.50/-
0054 1876 2963 4498 5768 6946 8573
0080 2119 3041 4556 5948 6983 8794
0268 2173 3181 4589 6055 6990 9012
0341 2245 3242 4592 6225 7007 9158
0594 2298 3301 4628 6260 7159 9499
0707 2397 3392 4875 6268 7169 9580
0744 2424 3574 4970 6329 7355 9816
1259 2486 3641 4987 6331 7363 9827
1293 2487 3702 5232 6360 7405 9870
1326 2552 3737 5429 6461 7496 9893
1492 2564 3840 5527 6642 7521
1586 2583 3997 5528 6679 7980
1603 2743 4126 5540 6780 8272
1773 2790 4328 5559 6792 8467
1833 2961 4417 5713 6861 8513

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 457218
2nd Prize Rs.7000/- 72920
3rd Prize Rs.3500/-
04880 15998 30005 46871 49159
56545 69781 72841 92187 97693
4th Prize Rs.200/-
0167 0693 1867 2107 3443 3587 4948
7074 8335 9543
5th Prize Rs.100/-
1828 2058 2896 4702 5193 6688 7695
8085 8201 8970
6th Prize Rs.50/-
0021 1319 2783 4924 6322 7305 9129
0031 1578 2947 4930 6562 7362 9196
0094 1605 3026 4939 6574 7381 9338
0199 1636 3040 4981 6578 7592 9469
0270 1637 3122 5046 6647 7787 9498
0389 1783 3168 5176 6682 7967 9614
0492 1912 3334 5190 6808 7986 9801
0557 1979 3388 5320 6831 8279 9939
0678 2110 3645 5453 6861 8412 9949
0826 2220 3791 5505 6895 8432 9994
0849 2334 3971 5557 6965 8478
1002 2513 4181 5649 7014 8621
1214 2524 4239 5745 7121 8632
1288 2603 4268 5912 7176 8909
1312 2629 4874 6200 7269 9047

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 845703
2nd Prize Rs.7000/- 35613
3rd Prize Rs.3500/-
09517 29015 33581 55431 57135
73019 75044 77784 78723 84683
4th Prize Rs.200/-
1587 2417 2484 2524 3459 4607 5154
5723 6282 7788
5th Prize Rs.100/-
1271 1359 4152 4941 6247 6303 6381
6893 8104 8767
6th Prize Rs.50/-
0058 1750 3447 4506 6338 7926 8962
0079 1790 3537 4826 6350 7989 8977
0323 1797 3644 4837 6436 8008 9047
0397 1844 3723 4850 6511 8112 9109
0689 2054 3750 5270 6552 8155 9644
0806 2163 3862 5274 6799 8197 9672
0809 2175 3912 5317 7181 8219 9731
0877 2803 4022 5470 7305 8333 9782
0980 2838 4137 5484 7422 8364 9861
1188 2923 4139 5558 7513 8389 9944
1220 2973 4234 5604 7561 8408
1289 3070 4296 5661 7645 8420
1455 3095 4352 5748 7679 8744
1504 3132 4369 5929 7708 8802
1573 3230 4497 6266 7841 8937

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 241675
2nd Prize Rs.7000/- 96529
3rd Prize Rs.3500/-
17412 17603 28970 39226 39884
52355 52979 63376 74372 85489
4th Prize Rs.200/-
3125 5409 6005 6074 7328 7811 7939
8420 8900 9265
5th Prize Rs.100/-
0609 0800 1757 2969 4246 5217 6737
7738 9167 9301
6th Prize Rs.50/-
0016 1533 3225 4287 5563 6955 8531
0129 1582 3233 4347 5598 6994 8678
0166 1739 3326 4351 5657 7071 9097
0219 1762 3363 4458 5722 7186 9254
0260 1769 3375 4532 5745 7332 9340
0280 2070 3410 4689 5754 7621 9558
0311 2105 3484 4772 5891 7702 9637
0428 2120 3687 4786 6371 7857 9664
0439 2213 3723 4961 6479 8132 9807
0604 2576 3770 5011 6488 8210 9886
0617 2650 3782 5127 6580 8217
0695 2718 3848 5156 6601 8270
0895 2830 4019 5488 6606 8379
1429 2879 4029 5536 6781 8434
1432 3093 4132 5544 6929 8474

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 527671
2nd Prize Rs.7000/- 73208
3rd Prize Rs.3500/-
16326 27501 38319 49584 51449
62549 73703 84261 95104 95372
4th Prize Rs.200/-
1111 1454 4644 4660 4786 4895 4898
8731 9634 9841
5th Prize Rs.100/-
0119 0229 1608 1745 5802 6991 7781
7988 9274 9341
6th Prize Rs.50/-
0005 1717 3120 4593 5670 6730 7916
0037 1744 3129 4619 5672 6759 8483
0138 1968 3441 4629 5682 6796 8503
0277 2173 3507 4651 5685 6977 8660
0286 2191 3711 4732 5687 7125 8669
0324 2203 3734 4760 5778 7207 8911
0562 2226 4000 4764 5916 7352 8924
0617 2327 4173 4963 5963 7390 9501
0697 2362 4256 4980 6335 7448 9751
0757 2414 4333 4990 6351 7686 9879
0852 2728 4530 5062 6390 7702
1139 2736 4533 5159 6401 7721
1325 2756 4563 5196 6498 7798
1632 2889 4566 5385 6688 7820
1680 2965 4583 5667 6701 7902

# జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు సోమవారం జనసేన పార్టీలో చేరారు. హైదారాబాద్‌లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను నేరుగా కలుసుకున్నారు. ఆయనకు జెఎస్పీ కండువా కప్పి పార్టీలోకి పవన్ ఆహ్వానించారు. పవన్‌కు సుబ్బారాయుడు పుష్పగుచ్ఛం అందజేసారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు. కొత్తపల్లి చేరికతో పశ్చిమగోదావరి జిల్లాలో జనసేపకు కొత్త ఉత్సాహం వస్తుందని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని పవన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీతో గతంలో అత్యంత సన్నిహిత సంబంధాలు కొత్తపల్లి సుబ్బారాయుడు నేరపారు. ఉమ్మడి ఎపికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన విద్యుత్తు శాఖా మంత్రిగా పనిచేసారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో కీలకంగా వ్యవహరించారు. పార్టీ కాంగ్రెస్‌లో వీలనం కావడంతో ఆ పార్టీలో కొనసాగారు. ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే అయ్యారు.



శనివారం హైదరాబాద్‌లో పవన్ సమక్షంలో జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు

2014 నాటికి తిరిగి టిడిపిలో చేరారు. కాపు కార్పోరేషన్ చైర్మన్ చేసారు. అనంతర పరిణామాలో తిరిగి వైకాంగ్రెస్‌లో చేరారు. జిల్లా పునర్విభజన సమయంలో ఆయన పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభియోగంపై వైకాంగ్రెస్‌ను సస్పెండ్ అయ్యారు. ఇప్పుడు జనసేనలో చేరారు.

# పేదలకు ప్రతినెల 5 వేలు

>> ద్వారా కాంగ్రెస్ క్యాడర్‌లో ఉత్సాహం కనిపించింది. సభలో మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ప్రత్యేకంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రసంగానికి తెలుగులో అనువాదం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అనంతపురం నుంచి ఎన్నికల సంగ్రామం పూరించేందుకు సోమవారం వామపక్ష పార్టీలతో కలిసి కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ జన సమీకరణ చేశారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రతి పేదవానికి నెలకు రూ.5వేలు అకౌంట్‌లో వేస్తామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్ష అభ్యర్థులను గెలిపించి ప్రధాని మోడీకి బుద్ధి చెప్పాలని ఎఐసిసి అధినేత మల్లిఖార్జున ఖర్గే, పిసిసి అద్యక్షురాలు షర్మిల ప్రకటించడం విశేషం. సభలో ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.5వేలు ఇస్తామని ప్రకటించడంతో ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కలిసి వైఎస్.షర్మిల కూడా చప్పట్లతో ఆనందాన్ని పంచుకున్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్ నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు. అనంతపురం కాంగ్రెస్ సభలో కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఎన్నికల్లో ముందుకు పోతున్నట్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపైన, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి పైన ప్రతిపక్ష పార్టీలైన చంద్రబాబుపై సభలో కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తన ప్రసంగంలో.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ షర్మిల తన ప్రసంగంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న సిఎం జగన్ ప్రభుత్వ తీరును గత ఐదేళ్లలో జగన్ అనుసరించిన విధానాలను తప్పు పడుతూనే మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తీరును కూడా బిజెపితో దోస్తి కొనసాగించడంపై నిప్పులు కురిపించారు. ఓ వైపు జగన్‌ను, మరోవైపు చంద్రబాబునాయుడును సభలో వైఎస్.షర్మిల ఏకి పారేశారు. వైఎస్ షర్మిల ప్రసంగాన్ని సభకు వచ్చిన వారు ఆసక్తిగా ఆలకించారు. శర్మిల ప్రసంగం విమర్శనాత్మకంగా టిడిపి తీరును, అటు వైసీపీ తీరును దుయ్యబడుతూ పలు అంశాలపై మాట్లాడినప్పుడు ప్రజలు ఆసక్తిగా విన్నారు. అయితే ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన మాత్రం కనించలేదని చెప్పవచ్చు.

## వారం - వర్జ్యం

తేది :27-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
తదియ తె.1.54, హస్త పూర్తి
వ.మ.1.58-3.46, దు.ఉ.8.58-9.45
21) రా.11.03-11.50, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఋణం ఇవ్వడం, తీసుకోవడం రెండూ కలిసి రావు. కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు.

**వృషభం:** కష్టసాధ్యమైన పనులను కూడా సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు.

**మిథునం:** చర్చలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం:** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూల పడే సూచనలున్నాయి

**సింహం:** ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కన్య:** నిజాయితీగా వ్యవహరిస్తారు. గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు.

**తుల:** మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**వృశ్చికం:** చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. శ్రమ అధికంగా ఉంటుంది.

**ధనుస్సు:** స్థిరాస్తి వ్యవహారాలలో కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు. ప్రయాణాలు.

**మకరం:** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం:** సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది. విందు, వినోదాలు.

**మీనం:** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. దేవాలయాలను సందర్శిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టిటిడి నుండి రమణదీక్షితులు ఔట్

**టిటిడిపై నిందారోపణలతో గౌరవ ప్రధాన అర్చకుడిగా తొలగింపు**




**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ,తిరుమల తిరుపతిదేవస్థానమ్ పాలనా నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన తిరుమల ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు, గౌరవ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులును ఉద్యోగం నుండి తొలగిస్తూ టిటిడి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం తిరుమలలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశంలో ఆయనను తొలగించాలని తీర్మానం చేసినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. టిటిడిలో వైఖానస ఆగమం ప్రకారం సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాల్లో, సేవల్లో అగ్రగామిగా సుమారుగా నాలుగుదశాబ్దాల పాటు విధులు నిర్వహించిన ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు ఇటీవల ఏకంగా టిటిడి అధికారులు, పాలకమండలి,జియ్యంగార్లు,ఆలయ అర్చకులతో బాటు అహోబిల మఠంపై నిందారోపణలు చేశారు. గతంలోనూ ఈయన ఆలయం లోపల తవ్వకాలు, మరమ్మతులు అనధికారికంగా చేపట్టారని, స్వామివారికి నిత్య కైంకర్యాలు సక్రమంగా నిర్వహించడంలేదని, సమయానికి నైవేద్యం పెట్టడం లేదనే బలమైన ఆరోపణలు మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించి వెల్లడించారు. అంతేకాక స్వామివారి ఆలయ హుండీలో కానుకలు వేయవద్దని కూడా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఏకంగా మూడు సంవత్సరాలుగా ఆలయంలో విధులు నిర్వహణకు దూరంగా ఉంటున్నారని ఇటీవల ఆలయ ప్రధాన అర్చకులు కూడా వెల్లడించారు. ఈ నేపథ్యంలో రమణ దీక్షితుల బాధ్యతారాహిత్యాన్ని, నిందారోపణలను తీవ్రంగా పరిగణించిన టిటిడి బోర్డు ఎట్టకేలకు సోమవారం ఉద్యోగం నుండి తొలగించింది. ఐదు సంవత్సరాల క్రిందట 2019వ సంవత్సరంలో టిటిడిలో పనిచేస్తున్న అర్చకులు ప్రభుత్వ నిబంధనల మేరకు 60ఏళ్లకు పదవీవిరమణ చేయాలని గత ప్రభుత్వంలోని టిటిడి పాలక మండలి తీర్మానించి నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఈ కోవలో ఆలయ ప్రధాన అర్చకుడుగా ఉన్న రమణదీక్షితులుతోబాటు మరికొందరు అర్చకులు కూడా విధుల నుండి బయటకు వచ్చారు. దీనిపై అప్పట్లో ప్రతిపక్షనేతగా ఉన్న, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసిన రమణదీక్షితులు పలు అంశాలపై చర్చించారు. ఏకంగా హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడిపై నిందారోపణలు చేసిన విషయం విదితమే. ఇటీవల కొంతకాలంగా ఆయన టిటిడి అధికారులు, పాలకమండలి, జియ్యంగార్లు వ్యవహారంపై వీడియో ఆరోపణలు చేయడం తీవ్రంగా పరిగణించిన టిటిడి ఎట్టకేలకు ఆయనను విధుల నుండి తొలగించింది. మరి ఆయన ఇకపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? స్వామివారి సేవలకు దూరంగా ఉంటారా!!అనేది వెల్లడికావలసి ఉంది.

## నియంతపాలనలో నోరువిప్పటం నేరమా?

**టిటిడి ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులపై వేటు దారుణం: లోకేష్**

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** నియంత పాలనలో నోరువిప్పటం నేరమా?, తిరుమల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వైకాపా నాయకులు చేస్తున్న అకృత్యాలను బయటపెట్టిన ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులుపై వేటు వేయడం దారుణమని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కొండపై వైకాపా నేతలు, కొంతమంది అధికారులు కలిసి చేస్తున్న దారుణాల గురించి ఆ కలియుగ దైవమే రమణదీక్షితులు నోటి నుంచి భక్తులకు తెలిసేలా చేశారన్నారు. చేసినతప్పులు, పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సింది పోయి రమణదీక్షితులుపై కేసు పెట్టటం, అరెస్టు చేయాలని చూడటం, జగన్ అహంకారానికి నిదర్శనమని అన్నారు. దేవుడి జోలికి వెళ్లినవారు ఎవ్వరూ బాగుపడినట్టు చరిత్రలో లేదన్నారు. దైవంతో ఆటలాడొద్దు అని లోకేష్ వ్యాఖ్యానించారు.

## తిరుమల సమాచారం



## మార్చి 1నుంచి తిరుపతిలో కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

### 8న మహాశివరాత్రి పర్వదినం

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా ఉన్న ప్రసిద్ధ శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో మార్చి 1వతేదీ నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి.

మార్చి 8వతేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు అంగరంగ వైభవంగా జరగనుంది. కపిలేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల పాటు మార్చి 10వతేదీ వరకు ఉదయం,రాత్రి వాహనసేవలు,భజన కార్యక్రమాలు జరుగుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో మార్చి 1వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం, 2వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 3న ఉదయం భూతవాహనం, రాత్రి సింహవాహనం, 4న ఉదయం మకర వాహనం, రాత్రి శేషవాహనం, 5న ఉదయం తిరుచ్చి ఉత్సవం,రాత్రి అధికార నందివాహనం, 6వతేదీ ఉదయం వ్యాఘ్రువాహనం, రాత్రి జగవాహనం, మార్చి 7వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి అశ్వవాహనం, 8న ఉదయం రథోత్సవం(భోగితేరు), రాత్రి నందివాహనం, 9వతేదీ ఉదయం పురుషామృగవాహనం, సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి తిరుచ్చివాహనం, 10వ తేదీ ఉదయం త్రిశూల స్నానం, సాయం త్రం ధ్వజావరోహణం,రాత్రి రావణాసుర వాహనంతో ముగుస్తాయి.

## సంపర్క్‌క్రాంతికి పూర్తి స్థాయి విద్యుత్ రైలింజన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు మార్చి 02 నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్-హజరత్ నిజాముద్దీన్-యశ్వంతపూరుల మధ్య వారానికి ఐదు రోజులపాటు తిరిగే నెంబర్ 12649/50 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు ప్రస్తుతం యశ్వంతపూర్-హుబ్లీ, కాచిగూడ-హజరత్ నిజాముద్దీన్‌ల మధ్య మాత్రమే విద్యుత్ రైలింజన్‌లతో నడుపుతుండగా, హుబ్లీ, గుంతకల్లు, ద్రోణాచలం, కర్నూలు, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడల మధ్య డీజిల్ ఇంజన్‌తో నడుపుతున్నామని, ఈ మార్గంలో పూర్తిస్థాయిలో విద్యుద్దీకరణ అందుబాటులోకి రావడంతో ఈ రైలు సర్వీసులను ఈ చివరి నుంచి ఆ చివరి వరకు (ఎండ్ టు ఎండ్) పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వివరించాయి.

## మద్యపాన నిషేధం చేయలేని వైఎస్సార్సీ ప్రభుత్వం

**తిరుపతిలో ప్రజాస్వామ్యపాలన సాగడం లేదు: టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్**



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒకేఒక ఛాన్స్‌అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారని టిడిపి తిరుపతి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహయాదవ్ అన్నారు. ఐదేళ్ళ కాలంలో ప్రజల నడ్డివిరిచేలా విద్యుత్‌ఛార్జీల బాదుడు మోపారని, సామాన్యప్రజలు విద్యుత్‌బిల్లులు చూస్తేనే షాక్ తగిలేలా వైసిపి నేతలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, తిరుపతిలో ఆ ఇద్దరు నేతలు తప్ప మిగిలిన వాళ్ళు ఎవరూ కూడా నోరుతెరిచే అవకాశం లేని పాలన సాగుతోందన్నారు. తండ్రీకొడుకులిద్దరూ తిరుపతిని అభివృద్ధిచేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఏం అభివృద్ధిచేశారో మీడియా సమక్షంలో ప్రజలకు వివరించాలని నిలదీశారు. తిరుపతి నగరంలో మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఎవరికోసం వేశారని, దీనివల్ల ఎందరికి ప్రయోజనం అని ప్రశ్నించారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లకు భూములిచ్చిన వాళ్ళకు టిడిఆర్ బాండ్లలో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయని, ప్రతిపనికి కమీషన్‌లు లేనిదే ఆ ఇద్దరు నేతలు అంగీకరించరని, నిద్ర కూడా పోరని ఘాటుగా విమర్శించారు. తిరుపతిలో భూకబ్జాలు పెరిగిపోయాయయని, నగర పాలకసంస్థలో ఆయన చెప్పిందే వేదంగా దారాదత్తం చేసేశారన్నారు.

తిరుపతిలో వైసిపి నేతలు, రాష్ట్రప్రభుత్వం మోసాలపై సోమవారం టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, పరిశీల కుడు చిట్టిబాబు, నేతలు పుష్పావతియాదవ్, ఆర్‌సి మునికృష్ణ, దంపూరిభాస్కర్, శ్రీధర్ వర్మ, వట్టికుంట చిన్నబాబు తదితరులుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

## స్టేషన్ల పునరభివృద్ధికి శంకుస్థాపన

### గుడివాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి 26.78కోట్లు

**గుడివాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గుడివాడ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం రైల్వే అధికారులు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రైల్వే అధికారులు విజయవాడ సీనియర్ డివిజనల్ ఎన్విరాన్మెంటల్ కీపింగ్ మేనేజర్ ఎం.కిషోర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ,బిజెపిజిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు,జిల్లా ప్రధానకార్యదర్శి అంగడాల సతీష్‌లు మాట్లాడుతూదేశవ్యాప్తంగా 554స్టేషన్ల పురాభివృద్ధి, 15వందల రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో 22 అండర్ పాస్‌లు, పది రైల్వే స్టేషన్‌లను అమృత్‌స్టేషన్లుగా అభివృద్ధి చెందుతాయన్నారు. గుడివాడ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి రూ.26.78కోట్లనిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్ మాస్టర్ డి.రమేష్‌బాబు, సిసిఐ భగవాన్‌నాయక్, అసిస్టెంట్‌కమిషనర్ కృష్ణారావు, బిజెపి అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.100కోట్లతో గీతం 'మూర్తి' పరిశోధనా కేంద్రాలు

**వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** విజ్ఞానశాస్త్ర పరిశోధనలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకింగ్‌ను సాధించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రూ.100కోట్ల రూపాయలతో విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో మల్టీ డిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చి ఆన్ ట్రాన్స్ లేషనల్ ఇనిషియేటివ్స (మూర్తి) పరిశోధనా కేంద్రాలను అభివృద్ధి చేస్తోందని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్దవట్టం పేర్కొన్నారు. గీతంమూర్తి పరిశోధన కేంద్రంలో సోమ వారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. భోదనతో పాటు పరిశోధనలలోను విశ్వవిద్యాఆయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ప్రణాళికాయుతంగా కృషిచేస్తున్నామని ఆయన తెలిపారు. అత్యున్నత స్థాయి పరిశోదనలను నిర్వహించడానికి వీలుగా వివిధ కేంద్ర పరిశోధన సంస్థలలో కీలకస్థానాలలో పనిచేసిన వారిని డీన్‌లుగా, విశిష్టప్రొఫెసర్‌లుగా అలాగే పరిశోధనలలో గుర్తింపు పొందిన పోస్ట్ డాక్టోరల్ పరిశోధకులను గత ఏడాది నుంచి గీతం ప్రాంగణాలలో నియమిస్తూ వచ్చామని ఆయన వెల్లడించారు. గీతంలో పరిశోధకులుగా (పిహెచ్‌డి) ప్రవేశం పొందే వారిలో ప్రతిభ గలవారిని గుర్తించి మూర్తి ఫెలోషిప్‌ను సహితం అందచేస్తున్నామని తెలిపారు.

**28న గీతం బెంగళూరుప్రాంగణంలో గీతంమూర్తి పరిశోధన కేంద్రం ప్రారంభం:** ఈనెల 28వ తేదీన గీతం బెంగళూరు ప్రాంగణంలో మూర్తి పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు వైస్‌చాన్స్‌లర్ వెల్లడించారు. వివిధ పరిశ్రమలు గీతం ప్రాంగణం చుట్టూ తమ కార్యక లాపాలను విస్తరిస్తున్నాయని, ఈ నేపథ్యంలో గీతం మూర్తి పరిశోధశన కేంద్రం పరిశ్రమలతో కలిసి వారి అవసరాలకు అనుగుణంగా 13 అంశాలపై పెద్దఎత్తున పరిశోధన ప్రయోగశాలలు నెలకొల్పుతుందని తెలిపారు. వీటిలో డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్, సాయిల్ రీసెర్చిల్యాబ్, జిలాయో-స్పేషియల్‌రీసుక్చి లాయ్బ్, స్మార్ట్ ఎగ్రికల్చర్ రీసెర్చిల్యాబ్, నానో సెన్సార్, ఫోటోనిక్స్, బయోసెన్సార్ రీసెర్చి ల్యాబ్‌లు, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్ రీసెర్చిల్యాబ్, పరిశోధనలు చేపట్టనున్నట్టు వైస్‌చాన్సలర్ తెలిపారు.

## ఎసిబి శాఖలో అవినీతి అధికారులు నిఘా పెట్టి ఒకేసారి ఐదుగురిపై వేటు

### సమగ్ర విచారణకు ఉన్నతాధికారుల ఆదేశం

**విజయవాడ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఏసీబీ రేంజి కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు డిఎస్పీలు, ఇద్దరు ఇన్స్‌పెక్టర్లు, ఒక కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులు వేటు వేశారు. అవినీతి అధికారులతో కుమ్మక్కు కావడం, కీలక సమాచారాన్ని లీక్ చేయడం, వారి నుంచి ఆర్థికంగా లబ్ధి పొందడం, ఇలా పలు ఆరోపణలు రావడంతో వీరిని అనిశా నుంచి తప్పించి, మాతృయూనిట్లకు సరెండర్ చేశారు. ఈ ఉదంతంపై ఏసీబీ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. అనిశానుంచి తప్పించిన డీఎస్పీలు శరత్, శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్లు కృపానందం,శివకుమార్, కానిస్టేబుల్ సురేష్లు దాదాపు నాలుగేళ్ళుగా ఏసీబీలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ఫిర్యాదులపై నామమాత్రపు చర్యలు తీసుకుంటూ అవతలి వ్యక్తులతో కుమ్మక్కు అయినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. అవినీతి అధికారుల నుంచి ఆర్థికంగా ప్రయోజనం పొందుతూ కేసులను నీరుగారుస్తున్నట్లు తెలిసింది. వీటిపై రహస్య విచారణ నిర్వహిం చగా ప్రాథమిక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిష్పక్షపాత విచారణ నిమిత్తం అయిదుగురినీ అనిశా నుంచి వెనక్కు పంపించారు. డీఎస్పీలను డీజీపీ కార్యాలయానికి, సీఐలను వారి రేంజి కార్యాలయానికి, కానిస్టేబుల్ను జిల్లా యూనిట్కు సరెండర్ చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ బాలనాగ ధర్మసింగ్ అవినీతిని తొలుత ఈ అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని సమాచారం. అందుకే ఫిర్యాదు దారులు ఆధారాలతో సహా అనిశా సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) హి విభాగాన్ని ఆశ్రయించినట్లు తెలిసింది. గత ఏడాది నవంబరులో సీఐయూ అధికారాలు సబ్‌రిజిస్ట్రార్ ఆస్తులపై వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేశారు. సబ్‌రిజిస్ట్రార్కు ఈసమాచారం ముందుగా అందడంతో పరారయ్యారు. మూడు నెలలుగా ఆయన ఆచూకీదొరకలేదు.సరెండర్ అయిన వారి నుంచే సబ్‌రిజిస్ట్రార్‌కు సమాచారం వెళ్ళినట్లుగా ఉన్నతాధికారులు అనుమాని స్తున్నారు.


**KURNOOL MUNICIPAL CORPORATION**
**e-Procurement Notice**


Tender Notice No. 76-1 to 76-6/General Funds/EE&SE/Knl/23-24, dt. 26.02.2024 (3 days Short Tender) & Tender Notice No. 76-7 to 76-20/General Funds/EE&SE/Knl/23-24, dt. 26.02.2024 (7 days Short Tender)

| Name of the Scheme | General Funds (3 days Short Tender) | General Funds (7 days Short Tender) |
|---|---|---|
| No. of Works | 06 | 14 |
| Bid document download starting date | 27/02/2024 at 5:30 P.M. | 27/02/2024 at 5:30 P.M. |
| Bid document download end date | 02/03/2024 at 4:00 P.M. | 06/03/2024 at 4:00 P.M. |
| Last Date & Time for receipt of Bids | 02/03/2024 at 5:00 P.M. | 06/03/2024 at 5:00 P.M. |
| Commercial Bid Opening Date | 02/03/2024 at 5:30 P.M. | 06/03/2024 at 5:30 P.M. |

Further details and Corrigendum can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- **A. BHARGAV TEJA,** I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 9849908470.


## మహాశివరాత్రికి ముఖ్యమంత్రికి ఆహ్వానం



ముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని స్వామి అమ్మవార్ల ఆశీర్వచనాలు అందుకోవాలని సోమవారం తిరుపతి జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికలను అందించారు.ప్రతి ఏడాది మహాశివరాత్రికి రావాలని స్థానిక నాయకులు ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి ని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ కార్యనిర్వహణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, నర సింహ రాజు(నంద), వేదపండితులు త్రినాథ్, ఆంజనేయుల అవధాని, రాకీలు ముఖ్యమంత్రిని కలసి ఆహ్వాన పత్రికతో పాటు, స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందించారు.

**ఉత్సవాలు సంప్రదాయాలకు నిలయాలు:సిఎం**

ఉత్సవాలు సంప్రదాయాలకు, ఆచర వ్యవహారాలకు ప్రతికలు, ఆలయాలు ధార్మికతకు నిలయాలు కాబట్టి భారీ ఎత్తున జనం మెచ్చే రీతిలో నిర్వహించాలని సిఎం ఆహ్వాన పత్రికను అందించిన వారికి సూచించారు. తిరుపతి జిల్లాలో తిరుపతి తరువాత శ్రీకాళహస్తికి ప్రాదాన్యత ఉంది. ఇక్కడ శివయ్య పండగను 13రోజులు చేస్తారని కాబట్టి జనం మెచ్చేరీతిలో జరపాలన్నారు. గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ సందర్భంగా మీరు నియమించిన ధర్మకర్తల మండలి రెండేళ్ళ హయాంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించి నివేదికను ముఖ్యమంత్రికి అందిం చారు. ఇంకా బాగా అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు.

## కాంగ్రెస్‌ను వెంటాడుతున్న మోడీ ప్రభుత్వం

**ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ధ్వజం**

**జగన్, చంద్రబాబులు బిజెపితో దోస్తీపై సమాధానం చెప్పాలన్న షర్మిల**



అనంతపురంలో జరిగినసభలో మాట్లాడుతున్న ఖర్గే, షర్మిల

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో :** ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం కాంగ్రెస్ జపమే చేస్తోంది. కాంగ్రెస్ వల్ల భయం లేకపోతే కాంగ్రెస్‌ను వెంటాడవలసిన అవసరం ఏముందని ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని ప్రభుత్వ కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ హయాంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి కొండంత అండగా నిలబడింది. అందుకే ఇందిరాగాంధీ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ అంటే ఎంతో ఇష్టం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అపూర్వ పాలన అందించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. వైఎస్ ఆశయాలాతో కాంగ్రెస్ పార్టీని బలపర్చేందుకు వైఎస్.షర్మిలారెడ్డి బాధ్యతలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధిహామీ పథకాన్ని అమలు చేసి, దేశంలోనే పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధనికుల కోసం పని చేస్తోందని, బిజెపి పాలనలో ఏమైనా ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్నించారు. రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ప్రధాని మోదీకి వెన్నుదన్నుగా నిలిచారని, రాష్ట్రాన్ని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద వానికి ఐదువేలు ఇస్తామని ఈ పథకాన్ని కాంగ్రెస్ నేతలు జనంలోకి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గత పదేళ్ల పరిపాలించిన చంద్రబాబు నాయుడు, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలు రాష్ట్ర హక్కుల కోసం పని చేయలేదని, రాష్ట్రాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని, అటు సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు ప్రత్యేక హోదా విషయంలో స్పందించలేదన్నారు. జగన్ కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో హామీలు ఇచ్చాడని ఎంపిలను గెలిపిస్తే.. కేంద్రం మెడలు వంచుతానన్నారు కానీ ఏ ఒక్కటీ చేయలేదన్నారు. చంద్రబాబు, జగన్‌రెడ్డిలు, బిజెపికి ఎందుకు బానిసలుగా మారారో అన్నది ప్రజలకు సమాధానం చెప్పి తర్వాతనే ప్రజలను ఓట్లుఅడగాలని ఆమెడిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు అర్జునుడిల్లా జనంలోకి వెళ్లాలని, కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ మంత్రి రఘువీరెడ్డి సూచించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తన ప్రసంగంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు, రాష్ట్రంలో బిజెపి పల్లకి మోస్తున్న వైఎస్ జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాల కూటమి, పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తన ప్రసంగంలో భారతదేశంలో బిజెపి తరపున నరేంద్ర మోదీ పెద్ద మోడీ అయితే ఆంధ్రలో జూనియర్ చిన్నమోడీ వైఎస్. జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు.

సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తులసిరెడ్డి తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్ నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS CELL, Headquarters Telangana & Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana & Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 02 | Nellore, Kadapa |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 02 | Guntur, Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 10 | Anantapur, Chittoor (02), Giddalur, Kadapa, Mahbubnagar, Nellore, Secunderabad-I (02), Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 06 | Giddalur, Guntur, Kadapa, Mahbubnagar, Secunderabad-I, Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 10 | Anantapur, Chittoor, , Eluru, Golconda, Kadapa, Mahabub-nagar, Secunderabad-I (02) Secunderabad-II, Vijayawada |
| Pharmacist | B Pharmacy **OR** 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Karimnagar, Kurnool, Mahbubnagar, Secunderabad-I, Guntur |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 10 | Chittoor, Eluru, Giddalur, Kurnool, Khammam, Mahbub nagar, Nellore , Secunderabad-1, Secunderabad-II, Kadapa |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 02 | Giddalur, Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 08 | Eluru, Guntur (02), Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-I, Vijayawada |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 02 | Guntur, Golconda |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 04 | Eluru, Golconda, Secunderabad-I & Secunderabad-II |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 01 | Golconda |
| Female Attendant | Literate | 16,800/- | 11 | Eluru, Golconda, Giddalur, Guntur, Kurnool, Khammam, Karimnagar, Mahbubnagar, Nellore, Secunderabad-I & Secunderabad-II |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Chittoor, Giddalur, Kadapa, Khammam, Secunderabad-I, Vijayawada |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Golconda, Kurnool, Nellore, Secunderabad-I, Secunderabad-II, Vijayawada, Khammam |
| Safaiwala | Literate | 16,800/- | 04 | Chittoor, Guntur, Kurnool, Nellore |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

**(2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES**. For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen.

**(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **14 Mar 2024 (1800hours).** Any application received after **14 Mar 2024** will not be accepted. **Online applications will not be accepted.**

**(4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. 5. Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience, and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

Note : Candidates Not Submitting Complete / Incorrect Document Will Not Be Called For Interview

వార్త

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

-గురునానక్

# రైతు సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాలి

**రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు.ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు.**


డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఇప్పటికి దరిదాపు 58 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారంటే భారతదేశంలో వ్యవసాయ రంగమే జీవనాధార రంగంగా కొనసాగుతుందని చెప్పాలి. దశాబ్దాలుగా వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. కానీ దేశంలో 142 కోట్ల జనాభాకి ఆహారం అందిస్తున్న వ్యవసాయ రంగానికి రైతుకిమాత్రం ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలువలేకపోయాయి. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయడానికి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ముందుకు రానినేపథ్యంలో రైతులు తమ సమస్యల పరిష్కారంకోసం ఉద్యమబాట పట్టారు. రైతునుభూమి నుండి దూరం చూసే చట్టాలు, భూమిపై హక్కు కోల్పోయే చట్టాలు, వ్యవసాయం కార్పొరేటీకరణ చేసే విధానాలకు వ్యతిరేకంగా తమసమస్యల పరిష్కారంకోసంరైతులు 2020 లో ఉద్యమ బాటపట్టారు. ఆ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మరొకసారి రైతాంగం ఉద్యమబాట పట్టారు. 2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడుసాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. దరిదాపు 16 నెలలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 32 రైతు సంఘాలు మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించారు. ఆ ఉద్యమంలో దరిదాపు 750మందికిపైగా రైతులు మరణించినా సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనకకు తీసుకునే వరకు మొక్కవోని దీక్షతో రైతులు ఉద్యమించి విజయం సాధించారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటానికి దిగివచ్చిన ప్రభుత్వం సాగుచట్టాలను వెనకకు తీసుకోవటమే కాదు సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ కూడా చెప్పారు. వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని చెబుతూ కనీస మద్దతు ధరలకి (ఎంఎస్‌పి)చట్టబద్ధత కల్పించే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి అధికారులు రైతులతో ఒక ఉన్నతస్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేస్తామనే హామీ ఇచ్చారు. 2021లో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మరోసారి రైతులు ఉద్యమ బాటపట్టారు. రైతు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సర్వన్ సింగ్ పందేర్ జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నేతృత్వంలోని సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర) కిసాన్ మజ్దూర్ మోర్చాలు ప్రభుత్వం ముందు పది డిమాండ్లను పెడుతూ ఢిల్లీ చలో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఢిల్లీలోకి ప్రవేశించడానికి వేలాది మంది రైతులు పంజాబ్ హర్యానా సరిహద్దులైన శంభుఖనోరి వద్ద మోహరించి తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్నారు. ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, 2020 విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేయాలని, రైతుకి రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, 2021 ఉద్యమ సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిరసనలలో మరణించిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని, లాఖీంపుర్ ఖేరి ఘటన బాధితులకు న్యాయం చేయాలని, భారత్ డబ్ల్యూటిఓ నుండి వైదొలగాలని, వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచి దేశీయ రైతులను కాపాడాలని, సంవత్సరానికి ఉపాధి హామీ పనులను 200 రోజులు కల్పిస్తూ రోజుకి 700రూపాయల వేతనం చెల్లించాలనే ప్రధానమైన డిమాండ్లను రైతు ఉద్యమ నేతలు ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల డిమాండ్లపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా పియూష్ గోయల్ నిత్యానంద రాయ్ మంత్రుల




బృందానికి రైతు సంఘాలకు మధ్య నాలుగు దఫాలుగా చర్చలు జరిగినా ఒక అంగీకారానికి రాలేకపోయినారు. ఎంఎస్‌పి విషయంలో ఐదుసంవత్సరాలపాటు ప్రభుత్వఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకి పంటలు కొనుగోలు చేస్తామని పంటల వైవిధ్యం,వ్యవసాయ వ్యర్థాలు లాంటి అంశాలపై ప్రభుత్వ ప్రతిపాదనలు అంగీకారయోగ్యంగా లేవని రైతు సంఘాలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. రైతు సంఘాలు ప్రభుత్వం ముందు ఉంచినా అనేక డిమాండ్లు సహేతుకమైనవి నిర్మాణాత్మకమైనవి, కనీస మద్దతుధరలు, రైతు రుణమాఫీ, కేసుల ఎత్తివేత, ఉద్యమ సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు లాంటి డిమాండులు అసాధ్యమేమికాదు. రైతుల ప్రధాన డిమాండ్ అయిన 23 పంటలకు ఇస్తున్న కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం వలన ఇరవైఒక్క వేల కోట్ల రూపాయల ఆర్థికభారం పడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించే విషయాన్ని ఆర్థికభారం కోణం నుండి కాకుండా రైతులకు రక్షణ కల్పించేకోణంలో చూడాలి. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలమాఫీ చేసిన విధంగానే దేశవ్యాప్తంగా ఉన్న రైతురుణాలను మాఫీ చేయడంతో పాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సహాయాన్ని ఆరువేల రూపాయల నుండి పదివేల రూపాయలకు పెంచడం ద్వారా రైతులకు కొంత మేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లు అవుతుంది. ఎం.ఎస్.పి.కి చట్టబద్ధత కల్పించిన తర్వాతపంటల వైవిధ్యం విషయంలో ప్రభుత్వం రైతులను ఒప్పించాలి. పప్పుధాన్యాలు, నూనె గింజలు మొక్కజొన్న పత్తిలాంటి పంటలు పండించడం వలన రైతుల ఆదాయం పెరగటమేకాదు.దేశంఈ ఉత్పత్తుల దిగుమతులపై కూడా ఆధారపడటం తగ్గిపోతుంది. కాబట్టి ఈ పంటలు పండించే విధంగా ప్రభుత్వమే రైతులను ప్రోత్సహించాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ డబ్ల్యూటిఓ నుండి బయటకు రావాలి. దిగుమతి సుంకాలను పెంచాలి. విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలిలాంటి డిమాండ్ల విషయంలో రైతులు కూడా ఒక మెట్టు దిగాలి. ఈ హామీల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి.వివిధసందర్భాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం, కానీ మేము కొత్తగా ప్రభుత్వం ముందు ఏ డిమాండ్లు పెట్టడం లేదని రైతు సంఘాలు వాదిస్తున్నాయి. రైతు సంఘాల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. రైతు సంఘాలు కూడా దేశవిస్తృత ప్రయోజనాల దృష్ట్యా పట్టువిడుపులతో వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరొకసారి ప్రారంభమైన రైతు ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. ప్రభుత్వం ఒకవైపు రైతు సంఘాలతో చర్చిస్తూనే మరొకవైపు రైతులను ఢిల్లీలోకి ప్రవేశించకుండా శంభుకనోరీ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిలువరిస్తున్నాయి. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కోవడానికి రైతులు కూడా ట్రాక్టర్లు బుల్డోజర్లు,ఐరన్ షీల్డ్‌లు మాస్కులు పతంగులు రక్షణ కవచాలుగా ఉపయోగిస్తున్నారు. రైతు ఉద్యమంలోకి సంఘ విద్రోహశక్తులు ప్రవేశించాయని పార్టీలు రైతుఉద్యమాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎగదోస్తున్నాయని ప్రభుత్వం భావించకుండా రైతు సహజ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రైతు ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చకముందే పరిష్కార మార్గాలను వెతకాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఆందోళనలో ఇప్పటికే ఒక యువ రైతు మరణించారు. వందలాది మంది రైతులు గాయపడ్డారు. అయినా రైతులు తమ డిమాండ్ల సాధనకు ముందుకే కదులుతున్నారు. ఆరు నెలలైనా ఉద్యమాన్ని కొనసాగించే విధంగా రైతులు సిద్ధపడి వచ్చినట్లుగా కనపడుతుంది.కాబట్టి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. సమగ్రమైన వ్యవసాయ విధానం రూపొందించి ప్రభుత్వం హామీ ఇచ్చినమేరకు రైతుల ఆదాయాలను రెట్టింపు చేసే చర్యలుచేపట్టాలి. రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు.ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. ●

## మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదే పదే మాటలు చెప్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన,ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతు న్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువులధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌ల్లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధరమరో నగరంలో ఉండడం లేదు. ఇలా ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళలోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటినుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈవిషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధరఇప్పించి వినియోగదారులకు సరైన ధర లకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారం వైపు ప్రయత్నాలు చేయడంలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిటశాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచేత తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపిక పైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి.దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు.అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాలనుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.అందుకే ధరలెప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో? ఎందుకు అలా జరుగుతున్నదో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈసారి వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండింది. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం గతంలో ఎన్నడూ లేనంతగా కిలో రూ.70ల వరకు చేరుకున్నది. పద్నాలుగు శాతంనుంచి పద్దెనిమిది శాతంవరకు పెరిగినట్లు అధికారవర్గాలేఅంగీకరిస్తున్నాయి. భారత్ 2018-22మధ్య ప్రపంచంలోనే అతిపెద్దబియ్యం ఎగుమతిదారుగా గుర్తింపు పొందింది. వాతావరణ పరిస్థితులు, దిగుబడులు, దేశంలో ధరలనియంత్రణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని బాస్మతీయేతర, నూకల బియ్యం ఎగుమతులపై కేంద్రం నిషేధంవిధించింది. సరఫరాలు తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగాబియ్యం ధరలు ఏడుశాతం మేరకు ఎగబాకాయి. అంతర్జాతీయ ధాన్యమండలి లెక్కలప్రకారం థాయిలాండ్‌లో 33శాతం, వియత్నంలో 44శాతం పెరిగాయి.భారత్ నిషేధం విధించడంవల్ల ప్రపంచ మార్కెట్లోబియ్యం సరఫరాలో దాదాపు కోటిన్నర మెట్రిక్ టన్నుల కొరత ఏర్పడింది. ఆయా దేశాల్లో బియ్యం ధర పెరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ సమృద్ధిగా పంటలదిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుబట్టడం లేదు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. సమస్యలను ఇలానే నిర్లక్ష్యంచేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.


సిసిరో

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# చేనేత రంగాన్ని అభివృద్ధిపరచాలి

జి. యోగేశ్వరరావు

వ్యవసాయం తర్వాత ఔళి,చేనేతరంగాలు ఆర్థిక వ్యవస్థలో రెండో అతిపెద్ద రంగాలుగా నిలిచాయి. అధిక సంఖ్యలో ప్రజలకు ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. చేనేతకార్మికులు, అనుబంధ ఉద్యోగ సంఘాల్లో 70శాతం మంది మహిళలే ఉన్నారు.మహిళా సాధికారితలో ఈ రంగం అతి ముఖ్యపాత్ర పోషిస్తోంది. అదేకాకుండా నాలుగో అఖిల భారత జనాభా గణన 2019-20 ప్రకారం సుమారు 31.45 లక్షల కుటుంబాలు చేనేత,సంబంధిత కార్యకలాపాల్లో జీవనోపాధి పొందుతున్నాయి. చాలా కాలంగా చేనేత, చేతి వృత్తుల పరిశ్రమలు, తమ శ్రమను అందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయి. చేనేత రంగానికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక స్థానంఉంది. ఈరంగానికి చెందిన కార్మికులను గౌరవించడమే కాకుండా వారి సంక్షేమానికి తగిన కార్యాచరణ అవలంభిస్తోంది. ఈ రంగంలో ప్రస్తుత సవాళ్లను కూడా త్వరితగతిన పరిష్కరించింది. మౌలిక సదుపాయాలను బలోపేతం చేసింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న చేనేత అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమలో ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటిగా వర్ధిల్లుతోంది. సహకార శాఖలో 2,00,310 మంది చేనేత కార్మికులు,బయట సహకార శాఖలో 1,58,902 మంది ఉన్నారు. రాష్ట్రంలో సుమారు81వేల పవర్‌లూమ్‌లు సహకార, వెలుపల సహకార శాఖలో పనిచేస్తున్నాయి.కాటన్ 896, సిల్క్ 325, ఊలు 61తో కూడిన 1282 వీవర్స్‌కో ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి.ఇవికాకుండా166 టైలర్‌సొసైటీలు,193 పవర్లూమ్స్, ఇతర సొసైటీలు ఉన్నాయి. చేతనే ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ఒక ఉన్నత సహకార సంఘం'ఆప్కో' సమర్థవంతంగా పనిచేస్తోంది.దేశంలో చేనేతరంగాన్ని కాపాడి, అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ప్రయత్నం. ఈ నేపథ్యంలో కేంద్రం చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకాలతోపాటు నూలు సరఫరా పథకాన్ని కూడా అందిస్తోంది. ఈ పథకాల కింద ముడిపదార్థాలు, మగ్గాలు, ఉపకరణాల కొనుగోలు, దేశీయ సంస్థల పరిరక్షణ, అభివృద్ధిలో భాగంగా జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం మీద తీసుకుంటున్న శ్రద్ధతో సమానంగా చేనేత వస్త్ర,పరిశ్రమ మీదా తీసుకుంటోంది. కేంద్రం అందిస్తున్న అభివృద్ధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సంక్షేమాన్ని, సహకారాన్ని అందించి చేనేత రంగాన్ని పరిరక్షిస్తోంది.ప్రభుత్వసంస్థలు ఎంతచేసినా ఇంతపెద్ద కుటీర పారిశ్రామిక రంగం సరైనస్థాయిలో ప్రజల తోడ్పాటు, కొనుగోళ్లు లేకపోతే సుస్థిరంగా నిలదొక్కుకోవడం అసాధ్యం. ప్రతి భారతీయుడు తానుకొనుగోలుచేసే వస్త్రాలలో కనీసం 15-20 శాతం చేనేతతయారీలు వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం నిరంతరం జీవించగలుగుతుంది. చేనేత మీద ఆధారపడిన లక్షలాది కుటుంబాలు మనుగడ సాధించగలుగుతాయి.గ్రామీణ జీవనోపాధిలో అత్యంత ముఖ్యమైనదిగా చేనేత మంచిస్థానంలో నిలిచింది. భారతీయ చేనేత రంగం తక్కువ మూలధనంతో నిర్వహించగలిగిన అంశం. అద్భుతమని అనుకునేదంతా కళాకారుల చేతుల్లోనే ఉంది. ●

# ప్రజావాక్కు



### మంత్రి పదవులు బిసిలకు కేటాయించాలి

తెలంగాణరాష్ట్రం నూతనంగా ఏర్పడినప్పటినుండి ఇప్పటి వరకు కీలకమైన పదవులు బిసిలకు కేటాయించలేరు. ఏ పార్టీ అధికారంలోకివచ్చినా బిసిలకు తగినన్యాయం చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కువజనాభా కలిగిన సామాజికవర్గం బిసి సామాజికవర్గం కానీ 2014 నుండి ఇప్పటివరకు కీలకమైన పదవిలో బిసిలు లేరు. ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇప్పటివరకు రాలేదు. కాబట్టి ఇంకో ఉప ముఖ్యమంత్రి పదవిని ఏర్పాటు చేసి బిసిలకు ఇవ్వాలి. కీలకమైన హోంశాఖని కూడా బిసిలకు కేటాయించాలి. అధికారమిచ్చే సామాజిక వర్గంబిసి కానీ పదవికి మాత్రం అర్హత లేకుండాపోయింది. రాబోయే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా ఒక ఉప ముఖ్యమంత్రి పదవి, హోంశాఖ పదవులుబిసిలకే కేటాయించాలి. అతిపెద్దసామాజిక వర్గం, బిసి సామాజిక వర్గం కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గ విస్తరణ చేసి బిసి సామాజిక వర్గానికి న్యాయం చేయాలి. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి బిసిలను ఓటర్లుగానే చూస్తున్నారు. కానీ అధికారం ఇవ్వడం లేదు.

-ముచ్కుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

### అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి. అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు,పెన్షనర్‌లకు ఉచిత పథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-వి.వివేక్, విశాఖపట్నం

### ఆధార్ అవస్థలు తీర్చాలి

తెలంగాణలో ఏ ఆధార్ సెంటర్‌లో చూసినా కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. అరగంట సమయం కూడా పట్టని పనికి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రతి పనికి ఆధార్అవసరం కావడంతో నిత్యం సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో సొంతంగా చేసుకునే అవగాహన కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### జీవోలు సవరించాలి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా పరిపాలనపై అభిప్రాయాలు ప్రజలకు ఉంటాయి. పాదయాత్రతో ప్రజలకు చేరవై ఒక అవకాశం పేరుతో, అత్యధిక మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించిన జగన్మోహన్ చాలా కాలంగా ఎవరితోనూ మాట్లాడడం లేదు. వారి కిందిస్థాయి వ్యక్తులు మాత్రమే మాట్లాడుతూ ఉన్నారు. బొత్స సత్యనారాయణ మాటలు ఎవరికీఅర్థంకాదు. సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగులకు, జగన్మోహన్ రెడ్డికి పెద్ద అగాధాన్ని సృష్టించేవారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఉద్యోగులకు కొన్ని వరాలు ఇవ్వండి. వారి కోరికలు గొంతెమ్మ కోరికలు కానే కాదని మరువకండి, పిఆర్సీ బకాయిలుఇవ్వండి. ఇంటి అద్దె ఎవరైనా పెంచుతారు కానీ తగ్గించరు. హెచ్ఆర్‌పి తగ్గించడం, ప్రకటించిన ఐఆర్ కంటే తక్కువగా పిఆర్సీ ప్రకటించడం పిఆర్సీ నివేదికనే బయట పెట్టకపోవడం. చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. చాలా బాధాకరంగా కూడా ఉంది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### అఖిల భారత విద్యాహక్కు

అఖిల భారత విద్యాహక్కు వేదిక విజయం సాధించింది. ఎలాగా అంటారా పోయినా ప్రభుత్వం కేజీ టూ పీజీ ఫ్రీ ఎడ్యుకేషన్ అని అన్నా ఇప్పటి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం అన్న మన ఊరు మన బడి అన్న ఇవన్నీ అఖిల భారత విద్యాహక్కు వేదిక పోరాట ఫలితమే. దాని పునాదులు తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉన్నాయి. మరి ఎంత బలంగా అంటే అసలు అఖిల భారత విద్యాహక్కు వేదిక ఏర్పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం సాక్షిగా ఫామ్ అయ్యేంత తెలంగాణలోను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను సంఘాలు విస్తృతస్థాయి పోరాటాల ఫలితంగా చాలా పాలిసీలు మార్చుకోవలసి వస్తుంది. ఇవ్వాలా స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చేత ప్రతి తండాకు ప్రతి గూడెంకి ప్రభుత్వ నినాదంగా మారింది.

-అవినాష్ భారత్, జనగామ

### గురుకుల గురువుల పిల్లలకు ఉచిత విద్య


తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గురుకులాలో ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగింది. వారి పిల్లలు గురుకులలో చదువుకోవడానికి ప్రతి ఉద్యోగికి వారికుటుంబం నుండి ఒకరికి ఉచిత విద్యాసౌకర్యం గురుకులాలలో కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

# కార్పొరేట్ టాక్స్‌తో నిరుద్యోగానికి చెక్

మేకిరి దామోదర్

నూతన సాంకేతిక, నయా ఉదార విధానాలు నిరుద్యోగాన్ని పెంచాయి. ఉద్యోగ, ఉపాధులను ఒక సార్వత్రిక హక్కుగా గుర్తించాలి.సంపన్నుల సంపదపై పన్నుతోనే నిరుద్యోగ నిర్మూలనమార్గం.ఏ నిరుద్యోగి యాచకుడుకాదు? ఉద్యోగ, ఉపాధుల కల్పన ప్రభుత్వాల బాధ్యత. మనదేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నానాటికీ తీవ్రరూపం దాల్చడంతో నిరుద్యోగుల జీవితాల్లో, వారి కుటుంబాల్లో కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. దీని మూలంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈ పరిణామాలు దేశానికి క్షేమం కాదు! విద్యావంతుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతున్నా ఉపాధి, ఉద్యోగాలు కల్పించబడనందువల్ల నిరుద్యోగుల రేటు పెరిగిపోతుంది.కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలవేళ నిరుద్యోగుల ఓట్లు దండుకోవడానికి ఉపాధి,ఉద్యోగ అవకాశాలు,నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీలవల విసిరి అధికార పీఠాన్ని అధిరోహించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గత పదేళ్ల పాలనలో ఆ ప్రక్రియలను చిత్తశుద్ధితో చేపట్టకుండా కల్లబొల్లి మాటలతో,అనేక లోపభూయిష్ట విధానాలతో నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో నిరుద్యోగుల పరిస్థితి ఇంతలా దిగజారడం ఇదేప్రథమం. కరోనా సమయంలో లాక్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధులు కోల్పోయారు. వారిలో అనేక మందికి నేటికీ సరైన అవకాశాలు లభించడంలేదు. 2023-24లో స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) 2019-20లో నమోదైన దానికంటే 18% అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నప్పటికీ,గత ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో వృద్ధిలేదని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' అనే సంస్థ తెలిపింది. నిరుద్యోగుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండడానికి మరో కారణం. నయా సరళీకరణ విధానాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వాల పెత్తనం తగ్గడం, పెట్టుబడిదారీ, ప్రైవేటీకరణ పెరగడంతో ఉద్యోగ కల్పనలో వృద్ధిసగానికి సగం తగ్గిపోయింది.సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వందమంది చేసేపనిని 50 మందితోనే చేయిస్తున్నారు. తక్కువ మందితో పని చేయించుకొని ఎక్కువ లాభాలు ఆర్జించేందుకే ప్రైవేటు,కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం వారికి ఉండదు. నయా ఉదార వాద విధానాలు అమల్లోకి తెచ్చిన ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేటీకరణకు పూనుకున్నాయి. లాభాల బాట నడిపే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడంలో మునిగిపోయాయి. ఈ నిరుద్యోగ సమస్య నిర్మూలించబడాలంటే ఉపాధి కల్పనను ఓ హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించిన




ప్పటికీ అందుకయ్యే ఖర్చుజిడిపి 3శాతం మించదు. ఉపాధి పెరిగితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా వస్తు ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల ఉద్యోగుల కల్పన పెరుగుతుంది. ప్రజలకు ఉపాధి కల్పించాలంటే పార్లమెంటులో చట్టాన్ని చేయవలసి ఉంటుంది. ఇందుకు పాలకులు సంసిద్ధపడతారా అనేది ప్రశ్న? ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండటం అతడు లేదా ఆమె తప్పు కాదు. ముమ్మాటికీ ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆవ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకు చేతకాదని నిర్ధారణ అవుతుంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి. సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి. అంటే ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగాఉండాలి. దానికి రాజ్యాంగపరమైన గారంటీ ఉండాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏ విధంగా అంటే ఉపాధి హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధిహక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో 3 శాతం కన్నా ఎక్కువ ఖర్చుకాదు. ఒక నిరుద్యోగికి కనీస వేతనం నెలకు 20 వేల చొప్పున చెల్లించాలనుకుంటే ప్రస్తుతం నిరుద్యోగ రేటు10% ఉంటుందని లెక్కవేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకు ఏడాదికి రూ.9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇదిమన జిడిపిలో 3.2 శాతం. దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటుకన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిహరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగాపెరిగింది కానీ ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో ఇస్తూ వస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంటుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకొని పట్టణాలకు వలసలు పోవడం మొదలుపెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది. ఇలాంటివేళ రాజకీయ పార్టీలుసైతం అయిష్టంగా ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెబుతూ ప్రతి ఒక్కరికి కనీసం ప్రాథమిక ఆదాయం కల్పించాలన్న ప్రతిపాదనను ఓట్లు దండుకోవడానికి ముందుకు తెస్తున్నాయి. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ప్రభుత్వం దాన్ని రద్దుచేసే అవకాశం ఉంటుంది. కనీస ఆదాయం అనేది ప్రభుత్వాలు దయతో ఇచ్చే బిక్షకాదు? నిజానికి ఏ నిరుద్యోగి యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలు కావాలి లేదా ఉపాధి కల్పించబడాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమవుతున్నప్పుడు ఈ దేశంలో ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపేహక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్లు పొందగలగాలి. ఉపాధిహక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలని, దానికోసం దేశంలోని సంపన్నులుగా ఉన్న ఒక్కశాతం సూపర్ రిచ్ మీద ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వడం మానుకొని సంపదపన్నువిధిస్తే సరిపోతుంది. ఏదిఏమైనా ప్రభుత్వాలు ఆ యువతరానికి ఉద్యోగఉపాధిఅవకాశాలు కల్పించి 'యువశక్తి' నిర్వీర్యం కాకుండా చూడాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు **e-mail: editpage@vaartha.com**

# ఐఎన్‌ఎల్డీనేత హత్యలో స్థానిక నేతల హస్తం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఐఎన్‌ఎల్డీ నాయకుడు నాఫేసింగ్ రాథీ కాల్చి హత్యచేయడం వెనుక పాతకక్షలే ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఒక బిజెపి నేత ఆత్మహత్యకు కారకుడయ్యాడన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఇపుడు రాథీ కుటుంబం కూడా బిజెపి నాయకుని బంధువులే రాథీహత్యకు కుట్రపన్నారని ఆరోపిస్తున్నారు. గత ఏడాది జనవరిలో బహదూర్‌ఘర్ బిజెపి నాయకుడు జగదీష్‌రాథి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. హర్యానా మాజీ మంత్రి మంగేరామ్ నాంబర్దార్ కుమారుడుగా జగదీష్‌కు మంచి పేరుంది. ఆయన విషం సేవించి చనిపోయే ముందు ఒక ఆడియోనోట్ కూడా విడుదల చేసాడని ఆడియోక్లిప్‌లో అనేకమందిని ప్రస్తా విస్తూ వారిలో రాథిపేరును కూడా చెప్పాడని తేలింది.

2019లో తమ షాపును వారు కబ్జాచేసారని, తమకుచెందిన ఇంటిని కూడా స్వాధీనం చేసు కున్నారని రాథీ మరికొందరిపై కేసులు నమోదు చేసారు. అయితే కోర్టు వారికి ముందస్తు బెయిల్ మంజూరుచేసింది. ఈకేసులో జగదీష్‌రాది కుమారుడు గౌరవ్, సోదరుడు సతీష్‌లపేర్లు కూడా ఉన్నాయి. బిజెపినేత నరేంద్రకౌశిక్ బహూదర్‌ఘర్ మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ సరోజ్‌రాథి ముగ్గురు బంధువులు కూడా నిందితుల్లో ఉన్నారు. హత్య, నేరపూరిత కుట్ర వంటి సెక్షన్లు నమోదుచేసారు. అలాగే ఆయుధచట్టంకూడా ప్రయోగించి వారిపై కేసు రిజిస్టరు చేసారు.

ఈసందర్భంగా రాథికుమారుడు జితేంద్ర మాట్లా డుతూ తమకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. తానుసైతం నిఘాలోనే ఉన్నాయని, జిమ్‌కు వెళ్లడం కూడా మానుకున్నానని, నాసోదరులు కూడా ఉన్నారని, అనేకసార్లు తన తండ్రిపై హత్యాయత్నంచేస్తే రక్షించుకున్నామని అయితే హంతకులకు ఛాన్స్ వచ్చి బుల్లెట్లతో కాల్చిచంపారని ఆవేశంగా చెప్పాడు. తనకు సెక్యూరిటీని పెంచాలని రాథి ఎస్‌పి, ముఖ్యమంత్రి ఖట్టర్‌నుకూడా కలిసారని, లిఖితపూర్వక దరఖాస్తులు డిజిపి, సిఐడి, ప్రిన్సిపల్ సెక్రటరీ, హోం మంత్రిత్వశాఖకు పంపించారని అయితే వారు తిరస్కరిస్తూ వచ్చారన్నారు.

తండ్రి హత్యలో స్థానిక బిజెపి నాయకుల హస్తం కూడా ఉందని, అంతేకాకుండా వారు అధునా తన ఆయుధాలు వాడారని ఇందుకుగాను హంత కులకు నిధులు అందాయన్నారు. బహదూర్ ఘర్‌లోని ఆయన ఇంటికి ఎస్‌యువిలో వస్తుండగా రైల్వే క్రాసింగ్ వద్ద ఆగిన సమయం చూసుకుని హంతకులు మరోకారులో వచ్చి బుల్లెట్లవర్షంకురిపించారు. దీనితో రాథీతోపాటు ఆయన అనుచరుడు ఒకరు చనిపోగా మిగిలిన అందరూ తీవ్ర గాయాలపాలయ్యారు.



## ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత

**ముంబై, ఫిబ్రవరి 26:** బాలీవుడ్‌లో గజల్, ప్లే బ్యాక్ సింగర్‌గా విశిష్ట గుర్తింపు తెచ్చుకున్న పంకజ్ ఉదాస్ సోమవారం కన్ను మూశారు. 72 ఏళ్ల వయసున్న ఆయన చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు ఒక నోట్‌ను విడుదల చేశారు. పంకజ్ ఉదాస్ కూతురు నయాబ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న పద్మశ్రీ పంకజ్ ఉదాస్ ఫిబ్రవరి 26న కన్ను మూశారు. చాలా భారమైన హృదయంతో ఈ విషయాన్ని మీకు తెలియజెస్తున్నాం. ఇట్లు ఉదాస్ ఫ్యామిలీ' అని ప్రకటనలో పేర్కొన్నారు. కాగా పంకజ్ ఉదాస్ తన గాత్రంతో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. బాగా పాపులారిటీ సంపాదించిన పాటల్లో 'చిట్టి అయిహై', 'చండీ జైసా రంగ్ తేరా', 'తోడి తోడి పియా కరో','ఎక్ త రఫ్ ఉస్కా ఘర్', 'ఆజ్ జింకే కరీబ్ హోతే హై' వంటి సాంగ్స్ ఉన్నాయి. పంకజ్ ఉదాస్ మరణవార్త విని అభి మానులు, పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ ప్లేబ్లాక్ సింగర్ సోనూ నిగమ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంతాపం తెలియ జేశారు. 'నా బాల్యంలో అత్యంత ముఖ్య మైన భాగం ఈ రోజు కోల్పోయాను. పంకజ్ ఉదాస్ గారిని కోల్పోతున్నాను. మీరు లేరని తెలిసి నా హృదయం విలపిస్తోంది. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

## ఇడి విచారణకు కేజ్రీవాల్ మరోసారి డుమ్మా

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) వి చారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోసారి డుమ్మా కొట్టారు. కేజ్రీవాల్ ఈడీ విచారణకు గైర్హాజర్ అవడం ఇది వరుసగా ఏడవసారి కావడం గమ నార్హం. కాగా కేజ్రీవాల్ గైర్హాజరీపై ఆప్ నేతలు తమదైన శైలిలో ఘాటుగా స్పందించారు. ఈడీ పదే పదే తమ నేతకు సమన్లు జారీచేసే బదులు ఈ విషయమై సుప్రీం కోర్టులో జరుగుతున్న విచారణ గురించి తెలుసుకోవడం మంచిదని, దీనిపై న్యాయస్థానం నుంచి తుది నిర్ణయం వెలువడే వరకు వేచి చూడడం సరైనదని చెప్పారు. వచ్చే మార్చి నెల 16వ తేదీన సుప్రీం కోర్టులో దీ నిపై విచారణ జరగనున్నందున అప్పటి వరకు ఇడి ఎలాంటి సమన్లు జారీ చేయక పోవడం మంచిదని వారు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ రెండవ తేదీన మొదటి సారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, ఈ ఏడాది జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన నాలుగవసారి, దీని తరువాత జనవరి 31వ తేదీన ఐదవసారి, ఫిబ్రవరి 14వ తేదీన ఐదవసారి, ఫిబ్రవ రి 22వ తేదీన ఏడవసారి ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు తాఖీదులు జారీ చేయడం తెలి సిందే. అయితే ఏ విచారణకు ఆయన హాజరు కాలేదు. ఈడీ తనకు నోటీసులు జారీ చేయడం అక్రమమని ఆయన కొట్టివేశారు.

## బుర్కినాఫాసోలో చర్చిపై ఉగ్రవాదుల దాడి

### 15 మంది మృత్యువాత

**ఊగడొగొ (బుర్కినాఫాసో), ఫిబ్రవరి 26:** పశ్చిమ ఆఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఓ కేథలిక్ చర్చిపై దాడికి పాల్ప డ్డారు. ఈ ఘటనలో సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్ల డించింది. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రార్థనలకోసం చర్చికి వచ్చారు. ఆ సమ యంలో చర్చిని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

## తొలి వేద గడియారం సిద్ధం

### త్వరలో అందుబాటులోకి..



**భోపాల్, ఫిబ్రవరి 26:** ప్రపంచంలోనే మొట్ట మొదటి వేద గడియారం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో రూపొందింది. దీనిని మార్చ్ ఒకటిన ప్రధాని నరేంద్ర మోడీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ సంయుక్తంగా కాళిదాస్ అకాడమీలో ప్రారంభించనున్నారు. వేద గడియారానికి సంబంధించిన ఇన్‌స్టలేషన్, టెస్టింగ్ వర్క్ పూర్తయింది. భారత ప్రామాణిక సమయాన్ని ఈ వేద గడియారంలో చూడవచ్చు. ఈ గడియారంలో ఒక గంట 48 నిమిషాలు.. ఈ గడియారం వేద సమయంతోపాటు వివిధ ముహుర్తాలను కూడా చూపిస్తుంది. ఉజ్జయి నిలో క్రేన్ సాయంతో దాదాపు 80 అడుగుల ఎత్తులో వాచ్ టవర్‌పై దీనిని అమర్చారు. దీనిని ప్రధాన నరేంద్ర మోడీ మార్చి ఒకటిన ప్రారంభించనున్నారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డిజిటల్ వాచ్ కానుంది. ఇది భారతీయ ప్రామాణిక సమయం, గ్రీన్‌విచ్ మీన్‌టైమ్ మాత్రమే కాకుండా పంచాగంతో పాటు ముహుర్తాల గురించిన సమాచారాన్ని అందిస్తుంది. సుర్యోదయం, సూర్యాస్తమయాలే కాకుండా సూర్య, చంద్ర గ్రహణాల గురించి కూడా తెలియజేస్తుంది. కాగా వేద క్లాక్ రీడింగ్ కోసం మొబైల్ యాప్ రూపొందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిని స్మార్ట్‌ఫోన్ కంప్యూట్, టెలివిజన్ తదితర పరికరాలను వినియోగించే అవకాశం త్వరలో అందుబాటులోకి రానుంది. ఈ వేద గడియా రాన్ని వ్యవస్థాపించేందుకు ఉజ్జయినిలోని జివాజీ అబ్జర్వేటరీ సమీపంలో 85 అడుగుల ఎత్తైన టవర్‌ను నిర్మించారు.

## గాజా, వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రం

### పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా



**జెరూసలేం, ఫిబ్రవరి 26:** పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా చేశారు. గాజాతోపాటు వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రతర మవుతోన్న నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకు న్నట్లు తెలిపారు. అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌కు రాజీనామా లేఖ అందజేశారు. 'గాజా స్ట్రిప్‌పై దురాక్రమణకు సంబంధించి చోటుచేసు కుంటున్నపరిణామాలు, వెస్ట్‌బ్యాంక్, జెరూసలేం లలో హింసాత్మక ఘటనలు తీవ్రతరమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నా. రాజీ నామాను అధ్యక్షుడికి అందజేశాను' అని పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే పేర్కొన్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రా యెల్ చేస్తోన్న పోరు ముగిసినతర్వాత .. ఇక్కడ రాజకీయ ఏర్పాట్ల గురించి పాలస్తీని యన్లలో ఒక ఏకాభిప్రాయం ఏర్పడటానికి వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అయితే, రాజీనామా ఆమోదంపై అధ్యక్షుడి నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. పాలస్తీనా ఇన్వెస్టిమెంట్ ఫండ్ ఛైర్మన్‌గా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను నూతన ప్రధానిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది.

యుద్ధం ముగిసిన తర్వాత గాజా ప్రాంతాన్ని పాలించే రాజకీయ వ్యవస్థ నిర్మాణంపై ఇప్పటికే ప్రయత్నాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందు కోసం పాలస్తీనా అథారిటీని పునర్వ్యవస్థీక రించాలని అమెరికా భావిస్తోందనే వార్తలు వినిపి స్తున్నాయి. ఇదే అంశంపై పాలస్తీనా అధ్యక్షుడిపై అగ్రరాజ్యం నుంచి తీవ్ర ఒత్తిడి ఉందనే వాదన ఉంది. పాలస్తీనా అథారిటీలో సంస్కరణలు చేపట్టాలంటే అనేక అడ్డంకులు ఉన్నట్లు సమా చారం. ఈ క్రమంలోనే ప్రధాని రాజీనామా చేస్తు న్నట్లు ప్రకటించారు.

## షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయండి

### కలకత్తా హైకోర్టు ఆదేశాలు



**కోల్‌కతా, ఫిబ్రవరి 26:** పశ్చిబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళపై గూండాలు లైంగికవేధింపులు పాల్పడ్డారని, వారి భూములను ఆక్రమించా రన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో కలకత్తా హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయకూడదని తాము ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అతడిని అరెస్టు చేసి తీరాల్సిందేనని పోలీసులను ఆదేశించింది. సందేశ్‌ఖాలీ వ్యవహారంపై టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో పోలీసులు చేతులను కోర్టు కట్టేసింది. అందుకే షాజహాన్‌ను అరెస్టు చేయలేకపోతున్నాం అని అన్నారు. సోమవారం ఈకేసు కలకత్తా హైకోర్టులో విచారణకు రాగా అభిషేక్ వ్యాఖ్యలను అమికస్ క్యూరీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అరెస్టు నిలుపుదలచేశారా? లేదా అన్నదానిపై స్పష్టతనివ్వాలని కోరారు.

దీనికి ధర్మాసనం స్పందిస్తూ మేం అరెస్టుపై ఎలాంటి స్టే విధించ లేదు. ఎఫ్ఐఆర్ నమోదైంది. అతడు నిందితుడిగా ఉన్నాడు. అలాంటప్పుడు అతడిని అరెస్టు చేయాల్సిందే అని స్పష్టం చేసింది. సందేశ్‌ఖాలీ వ్యవహా రాన్ని హైకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టిన విషయం తెలి సిందే. ఈ నేపథ్యంలో షాజహాన్ షేక్, ఇడి, సిబిఐ, రాష్ట్ర హోం సెక్రటరీని పార్టీలుగా ఇంప్లీడ్ చేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీనిపై పబ్లిక్ నోటీస్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. అతడిపై న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు ఆ నోటీసుల్లో పేర్కొనాలంది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

## భారత్‌లో పేదిరికం 5 శాతమే: నీతిఆయోగ్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్‌లో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. 2022,23 మధ్య కాలంలో చేపట్టిన గృహ వినియోగ వ్యయ సర్వేను ఉటంకిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల ఆదాయం పెరిగిం దని నీతి ఆయోగ్ చేపట్టిన సర్వే తెలిపింది. 2011,12 నుంచి పోల్చి చూస్తే పట్టణాల్లో నెలవారీ సగటుఖర్చు 33.5శాతం పెరిగి రూ.3,510గా ఉందని, గ్రామాల్లో నెలవారీ ఖర్చు 40.42 శాతం పెరిగి రూ.2,008గా ఉందని స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆహారం కోసం తమ ఆదాయంలో 50 శాతం కంటే తక్కువ ఖర్చు చేస్తున్నట్లు సర్వే తెలిపింది. 2004,05లో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చేసే ఖర్చుల్లో 91 శాతం వ్యత్యాసం ఉండేదని, ఇప్పుడది 71 శాతానికి తగ్గిపోయిందని నివేదిక వెల్లడించింది. ఇది అసమానతల తగ్గింపును సూచిస్తుందని సర్వే పేర్కొంది. ప్రజల్లో ప్రాసెస్డ్ ఫుడ్, పానీయాలు, పండ్లు, పాల వినియోగం విపరీతంగా పెరిగింది. ఇది సమతుల్య ఆహార వినియోగానికి సూచన అని సుబ్రహ్మణ్యం చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆరోగ్య సంరక్షణ, ఉచిత విద్య వంటి ప్రయోజనాలను సర్వేలో చేర్చలేదని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

## వాయనాడులో సిపిఐ రాజా సతీమణి అన్నీరాజా పోటీ



**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** భారత కమ్యూనిస్టుపార్టీ ఈసారి సార్వత్రిక ఎన్ని కల్లో కేరళలోని వాయనాడు లోక్‌సభ స్థానంనుంచి సిపిఐ అభ్యర్థిగా అన్నీ రాజాను పోటీకి దించు తోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం ఈమేరకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. తిరువనంతపురంలో పార్టీ కార్య నిర్వా హక కమిటీ సమావేశం పూర్తయిన తర్వాత వివరాలను వెల్లడించారు. కేరళ లోని ఎల్డీఎఫ్‌లో సిపిఐ సిపిఎం మిత్రపక్షంగా కొనసాగుతున్న సంగతి తెలి సిందే. మొత్తం 20 లోక్‌సభ స్థానాల్లో సిపిఐ నాలుగుస్థానాల్లో పోటీచేస్తోంది. తిరువనంతపురం పరంగా కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ 2009 నుంచి ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. సిపిఐ సీనియర్ పార్టీ నాయకుడు పన్నియన్ రవీంద్రన్‌ను ఈస్థానంలో పోటీకి దించుతోంది. ఇక త్రిస్సూరులో బిజెపి సెలబ్రిటీ నేత సురేష్‌గోపి పోటీచేస్తారని తెలుస్తోంది. ఈస్థానంలో సిపిఐ అభ్య ర్థిగా మాజీమంత్రి విఎస్ సునీల్‌కుమార్ పోటీచేస్తారు. నాలుగో నియోజకవర్గం మావెలిక్కరలో సిపిఐ అభ్యర్థిగా సిఎ అరుణ్ కుమార్ పోటీలో ఉంటారని రాష్ట్ర కార్యదర్శి వెల్లడించారు. కన్నూరులోని ఇరిట్టి నివాసి అయిన ప్రముఖ మహిళా నాయకురాలు అన్నీరాజా వామపక్ష భావాలున్న క్రిస్టియన్ కుటుంబంనుంచి వచ్చారు. ప్రస్తుతం జాతీయ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుత సిపిఐ ప్రధాన కార్యదర్శి డిరాజాకు సతీమణి కావడంవిశేషం. అంతే కాకుండా జాతీయ మండలిసభ్యురాలు. సిపిఐ ఎఐఎస్ఎఫ్ సభ్యురాలిగా ఆమె వామపక్ష రాజకీయాల్లో ప్రవేశించారు. గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఇదే నియోజకవర్గంనుంచి 4.31 లక్షల ఓట్లతో గెలి చారు. సిపిఐ అభ్యర్థి పిపి సునీర్‌పై గెలిచారు. ఇటీవలే సీపిఐ రాహుల్‌కు వ్యతిరేకంగా వాయ నాడులో పోటీ చేయాలని నిర్ణయించింది.



## జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు

### జిల్లా కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

**లక్నో, ఫిబ్రవరి 26:** ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సోమవారం అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఈ ప్రార్థనా మందిరం సెల్లార్లో పూజలు చేసుకునేందుకు హిందువులను అనుమతించేలా జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో గల కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలో ఉన్న జ్ఞానవాపి ప్రార్థనా మందిరం విషయంలో యాజమాన్య హక్కుల కోసం కొన్నేళ్లుగా వివాదంజరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే మసీదు ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను ఆరాధించడానికి అనుమతివ్వాలంటూ కొంతమంది మహిళలు ఇటీవల కోర్టును ఆశ్రయించిన విషయం విది తమే. దీనిపై గతంలో విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, సీల్ చేసిన వాజూఖానా మినహా, మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతర పద్ధతులతో భారత పురావస్తు విభాగం (ఎఎస్ఐ) సర్వే చేసిన విషయం విదితమే.

ఈ సర్వేలో కీలక విషయాలు బయటపడినట్లు హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఇటీవల తెలిపారు. మసీదు కింద హిందూ ఆలయానికి సంబంధించిన అవశేషాలున్నట్లు నివేదిక పేర్కొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రార్థనా మందిరంలో సీల్ చేసిన బేస్‌మెంట్‌లో పూజలు చేసుకునేందుకు కొద్దివారాల క్రితం వారణాసి కోర్టు అనుమతినిచ్చింది. కాశీ విశ్వనాథ ఆలయానికి చెందిన అర్చకులతో పూజలు చేయించాలని కోర్టు సూచించినట్లు హిందూ మహిళల తరపు న్యాయవాది విష్ణు వెల్లడించారు.

## అమెరికాలో భారత సంతతి వ్యక్తికి ప్రతిష్టాత్మక అవార్డు!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** భారత సంతతికి చెందిన రీసెర్చర్ కంప్యూటర్ ఇంజనీర్‌ను అమెరికా ప్రతిష్టాత్మక వరించింది. టెక్సాస్‌లో అత్యున్నత అకడమిక అవార్డుగా పేరొందిన ఎడిత్ అండ్ పీటర్ ఓ డన్నెల్ అవార్డును ప్రొఫెసర్ అశోక్ వీరరాఘవన్‌కు అందచేశారు. ఈ అవార్డును ద టెక్సాస్ అకాడమీ ఆఫ్ మెడిసిన్, ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ యేటా అత్యుత్తమ పరిశోధనలు చేసిన వారికి ప్రతి యేటా అంది స్తుంది. అశోక్ వీర రాఘవన్ హూస్టన్‌లోని రైస్ యూనివర్సిటీకిచెందిన జార్జ్ ఆర్ బ్రౌన్‌స్కూల్‌లో ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇమేజింగ్ టెక్నాలజీలో చేసిన పరిశోధనలకు గాను వీరరాఘవన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా వీర రాఘవన్ మాట్లాడుతూ అవార్డు అందుకున్నం దుకు సంతోషంగా ఉంది. ప్రస్తుత ఇమేజింగ్ టెక్నాలజీలో చాలా సమస్యలున్నాయి. కాంతి ప్రసరించకుండా అడ్డంకులున్నచోట మనకు కావాల్సిన వాటిని చూడలేకపోతున్నాం. దీనిని అధిగమించేందుకు మేం చేసిన పరిశోధనలు చాలా వరకు పరిష్కారాన్ని కనుగొన్నాయి. ఉదా హరణకు కారు నడుపుతుంటే పొగమంచు వల్ల కాంతి పడకపోవడంతో ఎక్కువ దూరం రోడ్డును చూడలేకపోతున్నాం. విజిబిలిటీకి సంబంధించి ఇలాంటి సమస్యలు ఇక ముందు ఉండకపోవచ్చు అని తెలిపారు. అశోక్ వీరరాఘవన్ తన బాల్యాన్ని తమిళనాడులోని చెన్నైలో గడిపారు.

## సింహాలకు అక్బర్, సీత పేర్లు

### అధికారిపై వేటు

**అగర్తల, ఫిబ్రవరి 26:** పశ్చిమ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులో అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన విషయం విదితమే. వాటికి ఆ పేర్లు పెట్టడంపై కోల్‌కత్తా హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కాస్తా దుమారం రేపడంతో త్రిపుర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. రాష్ట్ర అటవీ వ్యవహారాల ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రబిన్ లాల్ అగర్వాల్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జంతువుల మార్పిడి కార్యక్రమం కింద బెంగాల్ అధికారులు ఫిబ్రవరి 12న త్రిపురలోని సిపాహీజలా జూపార్క్ నుంచి రెండు సింహా లను శిలిగుడి సఫారీ పార్కుకు తీసుకొచ్చారు. 'అక్బర్', 'సీత' పేర్లు కలిగిన ఆ మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచారు. దీనిపై విశ్వహిందూ పరిషత్ కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర అటవీశాఖ అధికారులే వాటికి ఆ పేర్లు పెట్టారని, అవి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించింది. వెంటనే ఆడ సింహం పేరు మార్చాలని డిమాండ్ చేసింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం, సింహాలకు ఆ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అనవ సర వివాదాలు ఎందుకు సృష్టిస్తారని ప్రశ్నిం చింది. వెంటనే వాటికి వారే పేర్లు పెట్టారని ఆదేశించింది.

దీనిపై బెంగాల్ ప్రభుత్వం స్పందిస్తూ త్రిపుర నుంచి తీసుకొచ్చేటప్పటికే వాటికి ఆ పేర్లు ఉన్నాయని, వాటిని మారుస్తామని కోర్టుకు తెలిపింది. ఈ వ్యవహారం వివాదాస్పదమవ డంతో త్రిపుర ప్రభుత్వం చర్యలకు దిగింది. రాష్ట్ర వైల్డ్‌లైఫ్ చీఫ్‌గా ఉన్న అగర్వాల్‌ను వివరణ కోరగా, తాను ఆ పేర్లు పెట్టలేదని చెప్పారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా, బెంగాల్‌కు అప్ప గించే సమయంలో డిస్పాచ్ రిజిస్టర్‌లో ఆయనే ఆ సింహాల పేర్లను అక్బర్, సీతగా నమోదు చేసినట్లు తెలిసింది. దీంతో అగర్వాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## జయలలిత అక్రమాస్తుల కేసులో రూ. 100 కోట్ల జరిమానా

### బంగారు నగలు, ఆస్తుల విక్రయం ద్వారా చెల్లింపు

**చెన్నై, ఫిబ్రవరి 26:** తమిళనాడు మాజీ ముఖ్య మంత్రి జయలలితకు చెందిన 28 కిలోల బంగారు ఆభరణాలు వేలం వేసేందుకు రంగం సిద్ధమైంది. అక్రమాస్తుల కేసులో జయలలితకు బెంగళూరు ప్రత్యేక కోర్టు 2014లో నాలుగేళ్ల జైలుశిక్షతో పాటు రూ.100 కోట్ల జరిమానా విధించింది. జయలలిత మరణించి ఆరేళ్లు అయినా ఆమెకు విధించిన జరిమానా కట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో ఆమె ఆస్తులు విక్రయించి జరిమానా చెల్లించేం దుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె ఇంట్లోంచి అవినీతి నిరోధకశాఖ స్వాధీనం చేసుకున్న 28 కిలోల బంగారు నగలు, 800 కిలోల వెండి, వజ్రాల నగలు కోర్టుకు అప్పగిం చారు. వీటిని వేలం వేసి వచ్చిన సొమ్ము నుంచి జరిమానా చెల్లించాలని నిర్ణయించారు. ఇందు కోసం ఆ నగలను వచ్చే నెల ఆరేడు తేదీల్లో తమిళనాడు తీసుకొచ్చి హోంశాఖ కార్యదర్శికి అప్పగిస్తారు. వీటివిలువ దాదాపు రూ.40 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మిగతా రూ.60 కోట్లను స్థిరాస్తులను వేలం వేయడం ద్వారా సమకూర్చనున్నారు. దీంతోపాటు కేసు ఖర్చు రూ.5 కోట్లను కూడా ఆస్తుల వేలం ద్వారా కర్ణాటక ప్రభుత్వానికి చెల్లించనున్నారు.

## అగ్నిపథ్‌తో యువతకు అన్యాయం

### రాష్ట్రపతి ఖర్గే లేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** సైనిక దళాల్లో నియామ కాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే విమర్శలు గుప్పిం చారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఆయన సోమవారం లేఖ రాశారు.

సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగు తోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామ కాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొం దన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారితీసిం దని ఖర్గే ఆరోపించారు. యువత సమస్యలు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోలేమన్నారు. వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతి ముర్మును కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే.. అగ్నిపథ్ విధానం రద్దు చేస్తామని ఖర్గే పేర్కొన్నారు. దాని స్థానంలో పాత నియామక పద్ధతిని పునరుద్ధరిస్తామ న్నారు.




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# బోడిపాలెం వంతెనకు పొంచి ఉన్న ముప్పు

- యదేచ్ఛగా మట్టి లారీల రాకపోకలు

- పట్టించుకోని అధికారులు

**కొత్తపేట ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**



కొత్తపేట బోడిపాలెం వంతెనకు ముప్పు పొంచి ఉంది. ఎన్నో దశాబ్దాల క్రితం నిర్మించిన పురాతనమైన ఈ వంతెన ఇటీవల కాలంలో శిధిలావస్థకు చేరడంతో భారీ వాహనాల రాకపోకలను నిషేదించారు. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా మట్టి లారీలు తిరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వంతెన పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఆర్ అండ్ బి అధికారులు కొన్ని సంవత్సరాల క్రితం నుంచి భారీ వాహనాల రాకపోకలను నిషేధించారు. ఈ మేరకు వంతెన సమీపంలో ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేసినా అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. వంతెనకు అవతలి ప్రాంతంలో ఉన్న గోదావరి లంక గ్రామాల్లో నిర్వహించే వందలాది ఇటుక బట్టీలకు భారీగా మట్టిని ఈ వంతెన మీదుగా భారీ వాహనాల్లో తరలిస్తుండడం పరిపాటిగా మారింది. రావులపాలెం మండలం ఊబలంక, పి.గన్నవరం మండలం యర్రంశెట్టి వారి పాలెం తదితర లంకల నుంచి మట్టిని భారీ టన్నేజీ ఉన్న లారీల్లో రేయింబవళ్ళు తరలిస్తుండడంతో వంతెన భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారింది. భారీ వాహనాల ధాటికి వంతెనకు ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భారీ వాహనాల రాకపోకలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.



# ప్రత్తిపాడు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..

-నలుగురు మృతి

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**



ప్రత్తిపాడు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రత్తిపాడు జాతీయ రహదారినిన ఆనుకుని ఉన్న పాదాలమ్మ గుడి వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఒరిస్సా నుంచి బాపట్ల జిల్లా ఉల్లి కురవ మండలం నక్కబొక్కల పాడు వెళుతున్న రెండు లారీలలో ఒక లారీకి టైర్ పంచర్ అయింది. దీంతో రెండు లారీలను డ్రైవర్లు రోడ్డు ప్రక్కన ఆపి టైర్ ను మారుస్తుండగా విశాఖపట్నం నుంచి రాజమండ్రి వైపు వెళు తున్న ఏపీఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వారిపై నుంచి దూసుకుపోవడంతో ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతులు పేర్లు దాసరి కిషోర్, దాసరి ప్రసాద్, నాగయ్య, గుర్తించారు. అలాగే పాదాలమ్మ తల్లి గుడి వాచ్ మెన్ గా పనిచేస్తున్న విడిది లోవరాజును ఢీకొట్టింది దీంతో లోవరాజు కూడా అక్కడకక్కడ మృతి చెందాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మొత్తం నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృత దేహాలు సైతం నుజ్జు నుజ్జు అయ్యాయి. దీంతో మృతులు రెక్కాడితే గాని డొక్కాడని ఆ నలుగురు జీవితాలు తెల్లవారకముందే వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలాన్ని పెద్దాపురం డి.ఎస్.పి లతా కుమారి, ప్రత్తిపాడు సీఐ శేఖర్ బాబు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, ఎస్ఐ లు పవన్ కుమార్, సతీష్, కిషోర్ లు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి వద్ద మృతుల బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు.



రాజమండ్రి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్ గా

# శంకుస్థాపన

-రాజమండ్రి రైల్వే స్టేషను రూపురేఖలు మారబోతున్నాయి..

మంత్రి వేణుగోపాల్ కృష్ణ

ఎంపీ భరత్ రామ్

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

భారతదేశంలో సుమారు 2 వేల రైల్వేస్టేషన్లో ఒకేసారి ఆధునీకరణ చేపట్టడం అనేది ప్రధానమంత్రి నరేంద్ర హాయ్ మోడీ తీసుకున్న గొప్ప నిర్ణయమని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని 554 అమృత్ భారత్ స్టేషన్లు మరియు 1500 రైల్వే ఫ్లైఓవర్/అండర్‌పాస్‌ల పునరుద్ధరణతో సహా దేశ వ్యాప్తంగా 2వేల రైల్వే ప్రాజెక్టులకు వర్చువల్ ద్వారా ప్రధాన మంత్రి మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేస్తారు. ఇందులో భాగంగా రూ. 270 కోట్లతో రాజమండ్రి రైల్వే స్టేషను పునరాభివృద్ధి పనులు జరగనున్నాయి. ఈ శంకుస్థాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,రాజమండ్రి ఎంపీ భరత్ రామ్, బీజేపీ సీనియర్ నేత సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ రాజమండ్రి రైల్వే స్టేషన్ 1845వ సంవత్సరంలో పనులు మొదలు కాగా 1852 సంవత్సరంలో పూర్తయిందని అన్నారు. ఆనాడు ధవలేశ్వరం ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ ను అందించటంలో ఈ రైల్వే స్టేషన్ ప్రధాన భూమిక పోషించిందని అన్నారు. 172 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ రైల్వే స్టేషన్ ను అతి పురాతనమైనదిగా పేర్కొనవచ్చు అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రైల్వే వ్యవస్థ ఒక్క భారతదేశంలో మాత్రమే ఉందని అన్నారు. భారతదేశంలోని రైల్వే వ్యవస్థను మరింత ఆధునికరించే దిశగా నేడు పిఎం చర్యలు చేపట్టడం స్వాగతియ్యమన్నారు. ఇప్పటికే వందే భారత్ ట్రైన్ ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో రైల్వే స్టేషన్ లో కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఉండేవని నేడు గ్రీన్ టాయిలెట్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల రవాణా కొరకు మరింత సౌలభ్యం సౌకర్యాలు అందిస్తూ భారత ప్రజల మనసుకు గెలుచుకునే విధంగా రైల్వే స్టేషన్ అభివృద్ధిని స్వాగతిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర భాయ్ మోడీకి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తరుపున నా తరఫున హృదయపూర్వక అభినందనలు చేస్తున్నానన్నారు. రాజమండ్రి నగరపాలక సంస్థ పరిధిలో రూరల్ నియోజకవర్గానికి సంబంధించి కొన్ని స్లమ్ ప్రాంతల్లో మురుగు నీరు పారుదల సక్రమంగా లేక డ్రైన్లు దుర్గంధపూరితంగా ఉన్నాయని వాటిని రైల్వే శాఖ అధికారులు అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా సౌకర్యమే ప్రధానమైన అభివృద్ధిని ఎంతో చరిత్ర కలిగిన రాజమండ్రి రైల్వే స్టేషన్ ను అధునాతన సౌకర్యాలతో ఆధునికరించి ప్రజలకు అంకితం చేయడంలో మా వంతు సహకారం కూడా అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఎం పి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా రాజమండ్రి రైల్వే అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే ఉన్నతాధికారులకు పంపడమే కాకుండా.. అనేక సార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని స్వయంగా కలిసి వివరించినట్లు తెలిపారు. ఆ ప్రతిపాదనలకు స్పందించి అమృత భారత్ స్టేషను పథకంలో రూ. 270 కోట్లు మంజూరు చేయడం పట్ల ప్రధాని మోడీకి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ భరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడున్న ప్రధాన రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనులలో భాగంగా అయిదు బళ్ళ మార్కెట్ వద్దకు వెళ్ళబోతోందని, అద్భుతమైన వెలివేషన్ తో అత్యంత అధునాతన సౌకర్యాలతో రైల్వే స్టేషను రూపు రేఖలు సంపూర్ణంగా మారబోతున్నాయని చెప్పారు. ఫైవ్ స్టార్ రేంజ్ లో రైల్వే స్టేషను ఆధునికతను సంతరించుకుని



ఇంటిగ్రేటెడ్ రైల్వే స్టేషను గా మారబోతోందన్నారు. ఇప్పటికే రాజమండ్రి రైల్వే స్టేషన్లో కొత్తగా 4, 5 ప్లాట్ ఫారములు వచ్చాయని, తూర్పు రైల్వే స్టేషను వైపుగా 6వ ప్లాట్ ఫారం రాబోతోందని తెలిపారు. భవిష్యత్తులో వేగవంతమైన వందే భారత్ వంటి రైళ్ళు అనేకం రానున్న దృష్ట్యా గోదావరి నదిపై మరో కొత్త వంతెనకు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి అందజేశానని, ప్రస్తుతం పరిశీలనలో ఉందన్నారు. ఇది కాకుండా కొవ్వూరు - భద్రాచలానికి కొత్త లైన్ పడుతోందని, విశాఖ - విజయవాడ థర్డ్ లైన్ వేస్తున్నారని ఎంపీ తెలిపారు. పోర్ట్ లైన్ ఆవశ్యకత కూడా ఉందన్నారు. రైల్వే స్టేషను రోడ్డు వెడల్పు చేయాల్సి ఉందని..ఇందుకు గాను వీల్ పురం వద్ద 4000 గజాల స్థలాన్ని రైల్వే శాఖకు అప్పగించినట్టు తెలిపారు. గోదావరి రైల్వే స్టేషను వద్ద మూడున్నర ఎకరాల స్థలం రైల్వే శాఖకు సంబంధించినది ఉందని, దానిని పార్కింగ్ నిమిత్తం ప్రతిపాదన చేశామన్నారు మెయిన్ రోడ్డులో పార్కింగ్ కు అసౌకర్యంగా ఉంటోందన్నారు. దానికి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు తెలిసిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా దేశంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీదుకున్నది ప్రధాని మోడీయేనని అన్నారు. 2014 నుండి 2023 వరకూ ఈ తొమ్మిదేళ్ళలో రైల్వే అభివృద్ధి చాలా గణనీయంగా జరిగిందని ఎంపీ భరత్ అన్నారు. మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోట్లాదిమంది ప్రయాణం చేసే రైల్వే వ్యవస్థ అత్యంత ప్రాధాన్యత నిస్తూ లాజిస్టిక్ హబ్ గా ప్రత్యేక గుర్తింపు తిసుకుని వస్తున్నారని, ఇది గిన్నిస్ బుక్ లో నమోదయ్యే అంశమని పేర్కొన్నారు. సముచితమైన ఆలోచన విధానంతో అత్యాధునిక సాంకేతిక కలిగిన సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరిచారన్నారు . రైల్వే రంగంలో ఇది ఒక చారిత్రాత్మకం సోము వీర్రాజు అన్నారు కార్యక్రమంలో చిన్నారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వికసిత్ భారత్, వికసిత్ అమృత్ అంశంపై వ్యాచరచన, డ్రాయింగ్ వ్యాయామ పోటీల్లో విజేతలైన చిన్నారులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మెమెంటో సర్టిఫికెట్స్ ను మంత్రి వేణుగోపాలకృష్ణ, మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎ ది ఏడి ఆర్ ఎం డి. శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఇంచార్జి డి. ప్రసాద్ తదితతులు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో కోటి పార్థీవలింగ మహా రుద్రాభిషేకం

-ప్రారంభించిన శివ స్వామి

-వేలాదిగా హాజరైన భక్తులు

-స్వహస్తాలతో కోటి పార్థివలింగాలపై అభిషేక జలాలతో అర్చన

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం కార్యక్రమం అమరావతికి చెందిన శ్రీశైవ క్షేత్ర వ్యవస్థాపక పీఠాధిపతులు, భారత ధర్మ దేవత, ఋషి రత్న బిరుదాంకితులు పరమ పూజ శ్రీశ్రీశ్రీ శివ స్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులతో కలిసి 24 జంటలు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్, రక్షా బంధం, పంచగవ్య ప్రాసన, దీక్షాధారణ, గోపూజ, వేద పారాయణం, యాగసాల ప్రవేశం మహాన్యాస పారాయణ జ్యోతిర్లింగాల ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం కుంకుమార్చన, లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించి, సాయంత్రం సౌరాష్ట సోమనాధేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం శివ స్వామి వారి ప్రవచనాలు భక్తులందరూ శ్రద్ధగా ఆలకించారు. శివ స్వామి మాట్లాడుతూ తల్లితండ్రులను మించిన దైవం లేదని హిందూ ధర్మం మాతృమూర్తులను పూజించాలని చెబుతుందని ఈరోజు జ్యోతుల నెహ్రూ చేస్తున్న ఈ దైవ కార్యక్రమాల ఈ ప్రాంతమంతా ఒక మహా క్షేత్రంగా వెలుగొందుతుందని కోటి పార్థీవ లింగ మహా రుద్రాభిషేకం చేయడం ఆ శివ సంకల్పమని అన్నారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 11 రోజులపాటు ఈ కోటి మట్టి శివలింగాలకు తమ స్వహస్తాలతో భక్తులు అభిషేకం చేయవచ్చని కావున ప్రతిరోజు భక్తులు విచ్చేసి ఆ శివకేశవుల దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి వారి కృపకు పాత్రులవుతారని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంసి హరీష్ బాలయోగి, చిక్కాల రామచంద్రరావు,వనమాడి కొండబాబు,కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు జిల్లాలోని, నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, వేలాదిగా భక్తజనం హాజరై కుంభాభిషేకంలో పాల్గొనే తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





# గంజాయి కేసు ఛేదనలో పోలీస్ సిబ్బందికి ప్రశంస

-అభినందించిన పెద్దాపురం డిఎస్ పి లతా కుమారి

**గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం మురారి గ్రామ రైతులు ఇచ్చిన సమాచారం మేరకు మురారి గ్రామ పోలవరం కాలువ వద్ద ఉన్న పుంత రోడ్డులో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన దామ ఖార తన ముగ్గురు స్నేహితుల సహాయంతో దారకొండ నుండి మహారాష్ట్రకు సుమారు 250 కేజీల గంజాయిని 12 ప్లాస్టిక్ బస్తాల్లో తరలిస్తుండగా పెద్దాపురం డిఎస్ పి కే. లతా కుమారి ఆదేశాల మేరకు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. లక్ష్మణరావు ఆద్వరంలో గండేపల్లి ఎస్సై ఎన్. రామకృష్ణ సిబ్బంది సహాయంతో అరెస్టు చేసి అతని వద్ద 250 కేజీల గంజాయి రెండు మోటార్ సైకిల్స్ ను స్వాధీనపరుచుకున్నామని. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని గండేపల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు తెలిపారు.గంజాయి పట్టుకోవడం లో విశేష ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్స్ వీరబాబు,కాశి, శివరామకృష్ణ లను పెద్దాపురం డిఎస్ పి నగదు రివార్డ్ తో సత్కరించి గంజాయి, సారా ఇతర అసాంఘిక కార్య కలాపాలు చేపట్టే వారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు.మురారి గ్రామస్తులైన అయిన రాజు, దుర్గా ప్రసాద్ లను దుశ్శాలువాతో సత్కరించినారు. గ్రామాలలో పేకాట, గూండాట, మద్యం మొదలగు అసాంఘిక కార్య కలాపాల గురించి తెలిసినప్పుడు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ప్రజలందరూ ఇదే విధమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. లక్ష్మణరావు పోల్గొన్నారు.

# టీడీపీ, జనసేన ఉమ్మడి సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లాలి

## - కొత్తపేట నియోజకవర్గ ఉమ్మడి సమావేశంలో సత్యానందరావు పిలుపు

**కొత్తపేట, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)**

తాడేపల్లిగూడెంలో ఈ నెల 28వ తేదీన జరగబోయే తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సభకు కొత్తపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని ఇరు పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం ఆయన అధ్యక్షతన తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రెండు పార్టీలు కలిపి తనను కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు, సహకరించిన ఇరు పార్టీల శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ పాలనను అంతమొందించి ప్రజాపాలన తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని కోరారు. తాడేపల్లిగూడెంలో ఈ నెల 28వ తేదీన జరగబోయే ఉమ్మడి సభను విజయవంతం చేయడం ద్వారా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో వైసీపీకి ఓటమి సంకేతాలు పంపాలన్నారు. కొత్తపేట నియోజకవర్గం నుంచి టీడీపీ, జనసేన శ్రేణులు ఏవిధంగా వెళ్లాలనేది ఈ సమావేశంలో కార్యాచరణ రూపొందించుకున్నామని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ, పల్లి శాంతి, చిక్కం శివాజీ నాయుడు, డి.ఎస్.పి. నాయుడు, బాబీ, వాకడ శ్రీను, వెలుగుబంటి సాయి, చోడపనీడి సూరిబాబు, బండారు గంగరాజు, కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు మండలాలకు చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# గురుకుల పాఠశాలలో పట్టించుకోలేని ప్రధాన ఉపాధ్యాయులు

## అనారోగ్యంతో ఉన్న.. తల్లిదండ్రులకు సమాచారం లేదు

**గోకవరం, ఫిబ్రవరి 26 ప్రభాత వార్త**



గోకవరం మండలంలో వీరలంక పల్లి గ్రామంలో ఎంతో పేరుగాంచిన గురుకుల పాఠశాలలో ఈ మధ్యకాలంలో వరుసగా విద్యార్థులకు సమస్యలు ఏర్పడుతున్నాయి. చాదస్తపు ప్రిన్సిపాల్ తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. ఒకప్పుడు ఎంతో పేరు ఉన్న ఈ గురుకుల పాఠశాల ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవడానికి ఈ పాఠశాలలోనే చేర్పించేవారు. కానీ ఇప్పుడు ఆ పేరు కాస్త పోయింది. వివరాల్లోకి వెళితే 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని సుంకర భాను 12 సంవత్సరాల వయస్సు మంచి మార్కులు తెచ్చుకొని గురుకుల పాఠశాలలో సీటు రావడంతో. తల్లిదండ్రులు దుర్గ, వీర వెంకటరమణ దంపతులు ఎంతో సంతోషపడ్డారు, తమ బిడ్డ బంగారు భవిష్యత్తు. మంచి బాటలో నడవాలని చదువు బాగా చదవాలని ఆరవ తరగతి గురుకుల పాఠశాలలో చేర్పించారు. సంవత్సరం కాలం గడిచింది నాలుగు రోజుల నుంచి విద్యార్థిని భానుకు అనారోగ్యం తో బాధపడుతూ ములుగుతూ స్కూల్లోనే ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉంది. తమ తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు చెప్పడంతో తల్లిదండ్రులకు కనీసం సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా ఆసుపత్రికి తీసుకెళ్లారు. విద్యార్థిని తండ్రి గోకవరం పనిమీద వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా టీచరు తన కూతురు భాను ఇద్దరు కలిసి గురుకుల పాఠశాలకు నడిచి వెళుతున్నారు. టీచర్ ని పలకరించిన విద్యార్థిని తండ్రి పక్కనే ఉన్న తన కూతుర్ని గుర్తుపట్టలేకపోయాడు. స్కూల్ టీచర్ మీ పాపండి అని చెప్పగానే ఆశ్చర్యపోయాడు, అంటే తన కూతురు ఎంత అనారోగ్యంగా నీరసపడిపోయిందో చూడండి.. తర్వాత రోజు హాస్టల్ కి వెళ్లి తన కూతుర్ని ఇంటికి తీసుకువెళతానని చెప్పిన ప్రిన్సిపాల్ ఒప్పుకోలేదు. ఎందుకంటే తనకు తమ స్కూలుకు చెడ్డ పేరు వస్తుందని మొఖం చాటేసింది. తండ్రి తన కూతుర్ని చూడడానికి వెళ్తే 100 అడుగుల దూరం నుంచి తన కూతుర్ని చూపించారని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. మరో నాలుగు రోజులు గురుకుల పాఠశాలలో ఉంటే తమ కూతురు తమకు దక్కేది కాదని బోరున విలపించారు. ఇలాంటి సమస్యలు ఎందరో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. బాగా నీరసంగా ఉన్న తన కూతుర్ని ప్రైవేట్ ఆస్పత్రిలో పలు రకాల పరీక్షలు చేయిస్తున్నామని తల్లిదండ్రులు చెప్పారు. టైఫాయిడ్ రక్త కణాలు తగ్గిపోయాయని వైద్యులు అన్నారు. ఏ తల్లిదండ్రులకు ఇలాంటి పరిస్థితి రాకూడదని తక్షణమే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ని మార్చాలని ఆ తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఒకవేళ ఎప్పుడైనా తమ పిల్లలను సెలవు దినాల్లో ఇంటికి తీసుకువెళ్లి తిరిగి మళ్లీ స్కూల్ కి తీసుకువెళ్తే కొంచెం లేట్ అయితే. స్కూల్లో లైట్లు కావాలని కుర్చీలు కొని తేవాలని పరిసమెంటుగా తల్లిదండ్రులతో వారికి కావలసిన సామాన్లను కొనిపించుకుంటున్నారని విద్యార్థిని తల్లిదండ్రులు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గురుకుల పాఠశాల విద్యార్థిని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రభుత్వఖాతాకు మత్స్యకారుల ఓ ఎన్ జి సి పరిహారం సొమ్ము

**యానం ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలోని ఓ ఎన్ జి సి ఒఎన్జిసి సంస్థ వేటనష్టపోతున్న మత్స్యకారులకు అందిస్తున్న నష్టపరిహారం సొమ్ము సోమ, మంగళవారాల్లో ప్రభుత్వ ఖాతాకు జమ అవుతుందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వఖాతాలో జమ అయిన సొమ్ము తిరిగి లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు కొద్దిరోజుల్లోనే జమ అవుతాయన్నారు. పరిహారం వేరేమార్గాలు పట్టకుండా సొమ్ము లబ్దిదారులైన మత్స్యకారులకు మాత్రమేచెందాలన్నదే తన లక్ష్యమన్నారు.



# కొత్తపేట టీడీపీ అభ్యర్థిగా సత్యానందరావు

## - టీడీపీ శ్రేణుల హర్షం

**కొత్తపేట, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)**



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేరును ఖరారు చేసారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ లు ఇరు పార్టీల పొత్తులో భాగంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాలకు సంబంధించి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించగా అందులో భాగంగా కొత్తపేట నుంచి టీడీపీ అభ్యర్థిగా సత్యానందరావు బరిలో ఉంటారని ప్రకటించడంతో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ, జనసేన పొత్తు ఖరారయిన రోజు నుంచి అందరి దృష్టి కొత్తపేట నియోజకవర్గంపైనే ఉంది. ఎందుకంటే ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆయన సొంత తమ్ముడు బండారు శ్రీనివాస్ జనసేన ఇన్చార్జిగా భాద్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీటు ఎవరికి దక్కుతుందో అని ఇరు పార్టీల నాయకులు ఉత్కంఠగా ఎదురుచూసారు. ఎట్టకేలకు మొదటి జాబితాలోనే కొత్తపేట అభ్యర్థిగా బండారు సత్యానందరావు పేరును ప్రకటించడంతో ఉత్కంఠ వీడింది. గత రెండు ఎన్నికల్లో వరుసగా ఓటమి చవిచూసిన బండారు సత్యానందరావు మూడోసారి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డితో తలపడనున్నారు. నియోజకవర్గ రాజకీయాల్లో సీనియర్ అయిన సత్యానందరావు 1994 నుంచి ఇంతవరకు ఆరు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయగా మూడు సార్లు ఓటమి చెందారు. రెండు సార్లు టీడీపీ తరపున (1994,1999), ఒక సారి ప్రజారాజ్యం (2009) తరపున గెలుపొందారు. 2009 ఎన్నికల తరువాత ప్రజారాజ్యం పార్టీని ఆ పార్టీ అధినేత చిరంజీవి కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడంతో కొన్నాళ్ళు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన తిరిగి సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గ టీడీపీ, అధినేత ఉమ్మడి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడి, టీడీపీ, జనసేన పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రెండు పార్టీల నాయకులు కార్యకర్తల సహకారంతో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు. టీడీపీ, జనసేన పార్టీల మధ్య దూరం పెంచేందుకు ప్రత్యర్థులు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తల సంయమనంతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.

# రక్తదానం ప్రాణదానం తో సమానం

## -డా. ఎం శ్రీనివాస రెడ్డి

**గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం.ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల జే ఎన్ టి యూ కే ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరం లో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సుమారు 70 మంది కళాశాల విద్యార్థులు పాల్గొని రక్త దానం చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. తమ విద్యార్థులు అవసరం అయిన సందర్భాలలో రక్తదానం చేయడం అభినందనీయం అని అన్నారు.జె ఎన్ టి యూ కే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరం లో తమ వంతు బాధ్యతగా ఎన్ ఎస్ ఎస్ అధికారులు బి. రాంబాబు, ఐ వి వీరాంజనేయులు పాల్గొన్నారు



# స్మార్ట్ విద్యుత్ మీటర్లను అనుమతించేది లేదు..

## వ్యతిరేకించిన రైతు సంఘం నాయకులు..

**అంబాజీపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త..**

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న స్మార్ట్ విద్యుత్ మీటర్లు ఎట్టి పరిస్థితుల్లో తీసుకునే ప్రసక్తేలేదని రైతు సంఘం నాయకులు వ్యతిరేకించారు. అంబాజీపేట విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద వ్యవసాయ రైతులకు స్మార్ట్ విద్యుత్ మీటర్ల పై ఏడీఏ జి.అన్నవరం అధ్యక్షతన సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు 9 గంటల పాటు ఉచితంగా విద్యుత్ సరఫరాను ఇస్తున్నామన్నారు. రైతులు ఎన్ని యూనిట్లు వినియోగించారో ఈ స్మార్ట్ విద్యుత్ మీటరు ద్వారా తెలుసుకుని రైతుల బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేస్తారని వాటిని తిరిగి విద్యుత్ శాఖకు జమ చేసుకుంటుందన్నారు. స్మార్ట్ విద్యుత్ మీటర్లు వద్దని,ఎట్టి పరిస్థితుల్లో మీటర్లు వేయవద్దని ఏడీఏకు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు పొట్టిపోతు స్వామి నాయుడు, ముత్యాల జమీల్, ఉప్పుగంటి భాస్కరరావు, కొర్లపాటి కోటబాబు, ఏడిద నాగబాబు, మేడిది శ్రీనివాసరావు, పత్తి దత్తుడు, మట్టపర్తి పరమేశ్వరరావు, గుంటూరి మురళీకృష్ణంరాజు,రంకిరెడ్డి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**



రాబోయే శివరాత్రి పండుగ ను పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక రాజమండ్రీ కమిటీ సభ్యులుఅన్నవరం,ఆదిబాబు, దేవి ల ఆధ్వర్యంలో గండేపల్లి మండలంలోని సూరంపాలెం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం జ్ఞానులు ఈశ్వరా అని,సాధారణ మనుషులు శివా అని దైవాన్ని స్మరించే వారన్నారు.కర్మ ను కాల్చివేసే అగ్నిని జ్ఞానాగ్ని అంటామని,రాత్రి అంటే త్రిగుణములు లేని మోక్షం నకు గుర్తని శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానం ను తెలియజేయడం అని కూడా అర్థం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జెడ్.రాగంపేటలో ఘనంగా శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట

**గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం జడ్. రాగం పేటలో యాదవ సంఘ సభ్యుల శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ముందుగా గణపతి పూజతో మొదలుపెట్టి, ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించిన అనంతరం,స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. సుమారు నాలుగు లక్షల నిధులతో గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు ఆలయం నిర్మించారని,విగ్రహ దాత కందుల గోవింద చౌదరి అని, గ్రామ పెద్దలు కంటే రాజు,కంటే సురేంద్ర తదితర గ్రామ పెద్దలు, యాదవ సంఘ సభ్యులు, గ్రామస్తులు ఆర్థిక సాయంతో స్వామివారి గుడికి టైల్స్, గ్రిల్స్ వేయించామని తెలిపారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియోపై సమావేశం

**గోకవరం, ఫిబ్రవరి 26 ప్రభాత వార్త**

గోకవరం మండల కార్యాలయంలో మార్చినెల 3వ తేదీ న జరుగు "పల్స్ పోలియో"కార్యక్రమంనకు సంబంధించిన టాస్క్ పోర్స్ మీటింగ్ నిర్వహించారు. వైసిపి నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఎమ్.డి.ఓ.కె. వసంత అధ్యక్షతన డా.సునీల్ ఆధ్వర్యంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, సొసైటీ ప్రెసిడెంట్ దాసరి చినబాబు ఈ మీటింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జి.కొత్తపల్లి ఎమ్.పిహెచ్.ఈ.ఓ.డి.ఎన్. మూర్తి పల్స్ పోలియో కార్యక్రమం మండలంలోని ఎన్ని బూత్స్ లో జరుగుచున్నదీ, 0నుండి 5సం. ల పిల్లలు వివరాలు ఏర్పాట్లు గురించి మాట్లాడారు.డా.సునీల్ ఈకార్యక్రమంలో ప్రస్థుతం పోలియో నిర్మూలించబడిందని అయిననూ ఇతర ప్రాంతాలనుండి వైరస్ రక్షణకు పోలియో సోకకుండా ఉండేందుకు విధిగా పోలియో చుక్కలు తీసుకోవాలని ప్రస్తుతం ఏవిధమైన కేసులు లేవని తెలిపారు. అనంతరం వై.యెస్.ఆర్ పార్టీ సీనియర్ నాయకులు వరసాల ప్రసాద్ మరియు ఇతర నాయకులు చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని బూత్స్ లో చుక్కలు వేయు%శీ%చుకొనుటకు ప్రతీ తల్లిదండ్రులు అవగాహనకల్గి కార్యక్రమంను విజయవంతం చేయాలని తెలిపారు.ఈరోజు జరిగినకార్యక్రమములో వై. యెస్.ఆర్.పార్టీ సీనియర్ నాయకులు కె.సురారెడ్డి, సంజీవయ్యనగర్ ఎమ్.పి.టి.సి. తోలేటి ప్రసాద్, ఎమ్.ఈ.ఓ.గౌరమ్మ,మరియు చిమ్మరాజుదొరలు,ఈ.ఓ.పి.ఆర్డీరాజేశ్వరరావు కామరాజుపేట ప్రెసిడెంట్ అడపా వెంకట్రావు,డా.నిఖిత, గోకవరం పి.హెచ్.సి.ఎమ్.పి.హెచ్.ఈ. భవాని శంకర్ ఓఐ.సి.డి.యెస్.సూపర్ వైజర్ ఇందిర, హెల్త్ అసిస్టెంట్లు పవన్,రమణ,శ్రీను,అప్పారావు పాల్గొన్నారు



# జె.ఎన్.టి.యు.కె.లో మెగా రక్తదాన శిబిరం

## -పాల్గొన్న ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

కాకినాడ జె.ఎన్.టి.యు. ఎన్.ఎస్.ఎస్. విభాగం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "మెగా రక్తదాన శిబిరం"లో గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల నుంచి 52 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేసారని, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ పి.కృష్ణారావు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల్ని ప్రోత్సహించడంలో ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, ఎన్.ఎస్.ఎస్. విభాగం విద్యార్థినీ, విద్యార్థులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారన్నారు.




Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# నివాసాల మధ్య చేపలు, రొయ్యల వ్యాపారం...

## వ్యర్థాలు, దుర్వాసనను భరించలేకపోతున్నా ప్రజలు

**యానాం, ఫిబ్రవరి 26, ప్రభాత వార్త:**



యానాం నియోజకవర్గం యానాం కోన వెంకటరత్నం నగర్ కొత్త మసీదువీధిలో జన,నివాసాల మధ్య చేపలు, రొయ్యల వ్యాపార కార్యకలాపాలు భారీగా నిర్వహిస్తుండటం వల్ల ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు పలు రకాలుగా నిత్యం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నివాసాలకు దూరంగా చేయవలసిన వ్యాపారం ఇళ్ల మధ్యలో చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గత కొన్ని నెలలుగా రాత్రీ పగలు చేపలు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అయితే దీని వల్ల నిత్యం భరించలేని దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు. అంతే కాకుండా చేపలు, రొయ్యల వ్యర్థాలతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయిని, కుక్కలు, కోళ్లు, కాకులు వ్యర్థాలను ఇళ్ల మధ్య రోడ్లపై వదిలేస్తుండటతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ డ్రైన్లు కూడా లేకపోవడం వల్ల పరిస్థితి దారుణంగా ఉందని, రాత్రీ పగలు తేడా లేకుండా ఆటోలలో చేపలు, రొయ్యలు లోడింగ్ అన్ లోడింగ్ చేయడం వల్ల చాలా పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేపలు, రొయ్యల వ్యర్థాలు నుంచి వచ్చే దుర్వాసన వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఫ్లూ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని సంబంధిత అధికారులు ఇప్పటికైనా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జన, నివాసాల మధ్య చేస్తున్న ఈ వ్యాపారాన్ని ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణమే నిలుపుదల చేయాలని, లేదా వేరే ప్రాంతానికి తరలించేవిధంగా తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని స్తానికులు చెబుతున్నారు.

# సమాచారం ఇప్పించండి

**సీతానగరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మండలంలో భూముల రీ సర్వే నిమిత్తం కాను కోరిన వివరాలను అందించాలని కోరుతూ ఎం శంకర్ తాసిల్దార్ రెహమాన్ ను కోరారు. రెవెన్యూ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలను అడుగుతూ అర్జీ తహసీల్దార్ కు సమర్పించారు. మండలంలో ఎన్ని గ్రామాలలో ప్రభుత్వ రీ సర్వే పూర్తి చేసి ఉన్నారు, ఈ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో ప్రభుత్వ నిధులు కేటాయింపబడ్డాయా, రీ సర్వే నిమిత్తం మండలానికి కేటాయించిన నిధులు ఎంత తదితర వివరాలను తెలియజేయాలని తాసీల్దార్ కు అర్జీ అందించారు. చట్ట ప్రకారం తమకు అందుబాటులో ఉన్న అన్ని వివరాలు తెలుపుతామని తాశీల్దార్ అన్నారు.



# ఆనందోత్సాహాలతో ఇమామే జమానా పుట్టినరోజు...

**మామిడికుదురు.ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.**

ముస్లిం మతస్తుల ఆరాధ్యదైవం ఆఖరి ఇమాం అయిన ఇమామే జమానా పుట్టినరోజు వేడుకలను మండలం లోని నగరం, మామిడికుదురు, మొగలికుదురు గ్రామాలలో ముస్లింలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.పూర్వీకుల ఆత్మ శాంతి కోరుతూ సమాధుల వద్ద ఫాతేహా (పూజలు)చేశారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి స్థానిక హకీం బాషా పంజాలో మీలాద్ జరిగింది.ఈ మీలాద్ లో స్థానికులతో పాటు పలువురు కవులు ఖసీదాలను ఆలపించారు. మత గురువు మౌలానా సయ్యద్ అబ్బాస్ బాఖరి ఇమామే జమానా పుట్టినరోజు విశేషాలను భక్తులకు వివరించారు.మీలాద్ అనంతరం రంగు రంగుల కాగితాలతో తయారు చేసిన ఓడను నగరంలోని హుజ్జతీయా నుండి తీసి ఖసీదాలు ఆలపిస్తూ బాణాసంచా కాల్పుల నడుమ గ్రామంలో ఊరేగించి పీర్ల చెరువులో వదిలారు. ఈసందర్భంగా సోమవారం మంజిలే కార్బలా పంజాలోనూ మీలాద్ జరిగింది.అధిక సంఖ్యలో భక్తులు,యువకులు పాల్గొన్నారు.



# వైభవంగా వీరభద్రుని సంబరం..

**అంబాజీపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త..**

మండలంలోని గంగలకుర్రు అగ్రహారం పంచాయతీ పరిధిలోని అరిగెల వారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం వద్ద వీరభద్ర స్వామి వారి సంబరాన్ని సోమవారం అత్యంత కన్నుల పండువగా జరిపారు. వీరభద్రుని ప్రతిమలతో స్థానిక కౌశిక వరకు శూలాలతో ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు శ్రీ ఉమాపార్వతి సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీరభద్రుని ఆలయ ప్రాంగణంలో స్వామి వారికి పూజలు చేశారు. వీరభద్ర స్వామి సంబరంను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఆలయ ప్రాంగణం వద్ద ఉదయం,సాయంత్రం భారీ అన్నసమారాధన చేపట్టారు.



# ప్రతీ ఒక్కరికీ వైద్య సేవలు అందించాలన్నదే జగన్ లక్ష్యం...

## - రాపాక.

**మామిడికుదురు.ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.**

గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఆదిశ గానే చర్యలు తీసుకుంటున్నారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు,ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పేర్కొన్నారు. మామిడికుదురు మండలం పరిధిలోని ఈదరాడ గ్రామంలో రూ. 20.80 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్,రూ 23.94లక్షలతో నిర్మించిన ఆర్బీకే భవనం,రూ.25 లక్షలతో నిర్మించిన సచివాలయ నూతన భవనాలను ఎమ్మెల్యే రాపాక, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ తో కలిసి సోమవారం ప్రారంభించారు.అనంతరం జరిగిన సమావేశంలో 336 మంది ఇళ్ళ స్థలాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు పట్టాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజకుమారి, శ్రీధర్, జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు,సర్పంచ్ చుట్టుగుల్ల లక్ష్మి,పిఏసీఎస్ చైర్మన్లు బొలిశెట్టి భగవాన్,కటకంశెట్టి ఆదిత్యకుమార్,పార్టీ నాయకులు యెరుబండి సత్యనారాయణ మూర్తి,యెరుబండి సూరిబాబు, వడ్డే ఆదిబాబు,చేట్ల సత్యనారాయణ,యెరుబండి శ్రీరామూర్తి,ఎంపీటీసీలు వలవల పెదబాబు,వర్ధినేని రాము, నయినాల సత్యమూర్తి,పిహెచ్సి వైద్యులు,సచివాలయ సిబ్బంది,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు..



# బీజేపీ బూత్ స్థాయి సమావేశం విజయవంతం చెయ్యండి..

## - చీకురుమెల్లి.

**మామిడికుదురు.ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.**

ఏలూరు లో ఈనెల 27 వ.తేదీన జరిగే బిజెపి బూత్ స్థాయి సమావేశం విజయవంతం చెయ్యాలని బీజేపీ పి.గన్నవరం అసెంబ్లీ కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం పాశర్లపూడి గ్రామంలో జరిగిన బిజెపి అత్యవసర సమావేశంలో చీకురుమెల్లి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. బిజెపి బూత్ కన్వీనర్లు,బూత్ లెవెల్ ఏజెంట్ల బహిరంగ సమావేశం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన జరుగుతుందని, ఈ సభకు ముఖ్య అతిదిగా కేంద్ర రక్షణ శాఖామాత్యులు రాజ్ నాథ్ సింగ్ పాల్గొంటారన్నారు.బహిరంగ సభకు మామిడికుదురు మండల బిజెపి నాయకులు, బూత్ స్థాయి,శక్తీ కేంద్ర ప్రముఖ్ లు పాల్గొని సభను విజయవంతం చెయ్యాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు మెండా ఆదినారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కంకిపాటి సుబ్బారావు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేగి వెంకటేశ్వరరావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కోటిపల్లి సాయిబాబు, మండల ఉపాధ్యక్షుడు పిచ్చుక పోలేశ్వరరావు, తలుపుల రాజా తదితరులు పాల్గొన్నారు.



# వెంకటరత్నం హోటల్ ను సందర్శించిన కవిత

**కొత్తపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం కోనసీమలో పర్యటించారు. పి.గన్నవరం మండలం ముంగండ గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పున:ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్ళే క్రమంలో కొత్తపేట వెంకటరత్నం హోటల్ ను సందర్శించారు. హోటల్ అధినేత సూధ బాలాజీని అభినందించారు. ఆమె ఎప్పుడు కోనసీమకు వచ్చిన కొత్తపేట వెంకటరత్నం హోటల్ ను సందర్శించడం ఆనవాయితీగా వస్తుంది అని బాలాజీ తెలిపారు



# తాడేపల్లిగూడెం భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## -టీడీపీ ఇంచార్జి వరుపుల సత్యప్రభ

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**



ఈ నెల 28 వ తేది బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ప్రత్తిపాడు గ్రామంలో జరిగే జనసేన,టీడీపీ ఉమ్మడి ఎన్నికల కార్యాచరణలో భాగంగా ప్రత్తిపాడు నియెజకవర్గ వ్యాప్తంగా టీడీపీ,జనసైన కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వరుపుల సత్యప్రభ రాజా,అబ్జర్వర్ తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్ పిలునిచ్చారు. చంద్రశేఖర్ యాదవ్ను టిడిపి కార్యకర్తలు మొదటి లిస్టులో సత్య ప్రభ రాజా పేరును ఎందుకు పెట్టలేదు అంటూ అసహనం వ్యక్తం చేసారు. దానికి ఆయన బదిలిస్తూ ప్రత్తిపాడు సీటు వరపుల సత్యప్రభకే కేటాయించడమైనదని, దీనిపై ఎటువంటి అపోహలు నమ్మొద్దని మీరంతా ధైర్యంతో పార్టీ కార్యకలాపాలలో పాల్గొనాలనీ సూచించారు. తదుపరి లిస్టులో సత్య ప్రభ రాజా పేరు వస్తుందని హామీ ఇవ్వడంతో కార్యకర్తలు శాంతించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ జనసేన,టీడీపీ పార్టీల ఆధ్వర్యంలో జరిగే ఉమ్మడి భారీ బహిరంగ సభకు టీడీపీ అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ప్రత్తిపాడు గ్రామం నుండి శ్రీకారం చుట్టారని,ఈ సభకు నియెజకవర్గ వ్యాప్తంగా టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు,అభిమానులు తరలిరావాలని కోరారు.ఈ ప్రచారసభకు సుమారు 15 లక్షల మంది హాజరయ్యే అవకాశం వుందని తెలిపారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా జనసేన,టీడీపీ కార్యకర్తలు నడుం బిగించాలని ఈ సందర్భంగా మీడియాకి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబును ఆశీర్వదించండి

## టిడిపి ఇన్చార్జి వరుపుల సత్యప్రభ

**శంఖవరం ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పోరాడే వ్యక్తి చంద్రబాబు నాయుడుని, ఎన్నికల్లో చంద్రబాబు నీ ఆశీర్వదించాలని ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ పరుపుల సత్యప్రభ కోరారు. శంఖవరం మండలం, కొంతంగి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైస్సార్సీపీ ని వీడి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీ లో చేరారు.శంఖవరం మండలం, కొంతంగి గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సర్ణం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి పల్లా సత్యనారాయణ, వార్డు నెంబర్ బర్ల సత్యనారాయణ, బద్ది సురేష్, సర్ణం అన్నపూర్ణ, బర్ల ఎతిమని, బుద్దాల సత్తిబాబు,కిల్లాడ కాశీ, కోనా సింహాద్రి పలు కుటుంబాలను సత్య ప్రభ రాజా టీడీపీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు...ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో జనసేన,టీడీపీ ల ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పడబోతుంది అని అన్నారు.నియోజకవర్గం లో ప్రతీ గ్రామం నుండి పెద్ద సంఖ్య లో టీడీపీ లో చేరుతున్నారు అని అన్నారు....టీడీపీ లో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది అన్నారు...ఎవరి గౌరవం నకు ఇబ్బంది కలగకుండా అందర్నీ గౌరవించడం జరుగుతుంది అన్నారు..పార్టీ లో చేరిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలుపుతున్నాము అన్నారు...కార్యక్రమం ఇంతగా విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృత్ణతలు అన్నారు...కార్యక్రమం లో స్థానిక టిడిపి నాయకులు సర్ణం గోవింద్, బద్ది లోవరాజు, నడికట్ల ఏడుకొండలు, మండల నాయకులు బద్ది రామారావు, వెన్నా శివ,పర్వత సురేష్,ఉల్లి వీరభద్రరావు, బచ్చల గంగ,బద్ది రమణ, ఒలేటి లక్ష్మి నారాయణ, కీర్తి సుభాష్,పోలం చిన్న, ఈగల దేవుళ్ళు,,పిర్ల అప్పారావు,ముదునూరి మురళీ కృష్ణ రాజు,తదితరులు పాల్గొన్నారు..ఈకార్యక్రమంలో టిడిపి, జనసేన శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# ఇంటింటికి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం

## -గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలోవరుపుల సుబ్బారావు..

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ%శీ% వైసిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు . ప్రత్తిపాడు మండల%శీ% శరభవరం, గజ్జనపూడి గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు గడప గడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని గత ఐదు ఏళ్లలో వైయస్సార్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి దొరబాబు,వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని, సర్పంచి అప్పలరాజు, ఎంపిటిసి లు అమరాధి కాశి, మొల్లి వీరబాబు , వైసిపి గ్రామ కమిటీ కన్వీనర్ బర్ల నాగరాజు, గోనగాల వెంకటరమణ, బర్రె రామకృష్ణ, రామిశెట్టి దొరబాబు, రంగనాథ్ అబ్బాయి,అనకాపల్లి నూకరాజు, బోడపాటి వీర నాగేశ్వరరావు, బత్తుల శ్రీను, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు.

## -ఆర్.జె డి నాగమణి

**గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో పాఠశాల అభివృద్ధికి కాకినాడ వాస్తవ్యులు పైడా వెంకటేశ్వర్ రావు విద్యార్థుల టాయిలెట్స్ కి రెండు లక్షల యాభై వేలు, క్రీడా పరికరాల కోసం 45 వేల రూపాయలు అందించారు.ప్రాంతీయ విద్యా సంచాలకులు నాగమణి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ కూడా పాఠశాలలకు ఇటువంటి సహకారం దాతలు అందించినట్లయితే పాఠశాలు మరింత అభివృద్ధి చెందుతాయని సహకరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు వీటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు, మాజీ సర్పంచ్ ఆడబాల భాస్కరరావు, ఎంఈఓ కే. హెచ్ నాయక్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ఈశ్వరరావు, పైడా వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి

## మాదిరెడ్డి పిలుపు

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

త్వరలో జరగనున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ విజయానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కృషి చేయాలని వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు అన్నారు. మండలంలోని కొండెవరంలో సోమవారం పార్టీ నాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీయం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నివర్గాల అర్హులైన లబ్ధిదారులకు చేరుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలు నూతన అర్హులకు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గాది గంగబాబు, మాజీ జెడ్పీటీసీ వెంగళ సుబ్బారావు, గాది బాబ్జీ, ఇంటి బాబ్జీ, గాది గోపీ, ఉలవల వీరబద్రరావు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రాభివృద్ధి కావాలంటే జగనే ముఖ్యమంత్రి కావాలి

## మాజీ మంత్రి తోట నరసింహం

**గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**



రాష్ట్రాభివృద్ధి కావాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని మాజీమంత్రి, మాజీ పార్లమెంటు సభ్యుడు జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తోట నరసింహ అన్నారు. గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట లో సర్పంచ్ ములంపాక సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు నీలాద్రి రావు పేటలో అనేక అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు. 30 సంవత్సరాల క్రితం నీలాద్రి రావు పేటకు వాటర్ ట్యాంక్ కట్టించింది మా అన్నయ్య తోట వెంకటాచలం అని తెలిపారు. గ్రామంలో ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని, ముఖ్యంగా ఇల్ల స్థలాల సమస్య అని, ఎన్నికలైన అనంతరం ఆ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు.ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించిన వాడే నాయకుడని నరసింహ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు తోట రాంజీ, ఎంపీపీ చలగళ్ళ దొరబాబు,రామకుర్తి మూర్తి,పరిమి వెంకటేశ్వరరావు,ఇనుగంటి గోపాలకృష్ణ, పాలచర్ల వెంకన్న చౌదరి,తాళ్లూరి మధు కుమార్,ఒబిన్ని వీరబాబు, మద్దిపట్ల రామకృష్ణ,సానిపిని తారకం,పాము సూరిబాబు,పోకల సుబ్బారావు, అధిక సంఖ్యలో మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# పవన్ పై నమ్మకం ఉంది.

## జనసేన నేత పితాని

**అమలాపురం/ముమ్మిడివరం, పిబ్రవరి26,ప్రభాతవార్త**

ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ సీటును పొత్తులో భాగంగా తెలుగుదేశంకు కేటాయించడంతో జనసేన వీర మహిళలు కన్నీటిపర్యంతం అయ్యారు.ముమ్మిడివరం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ పి.ఎ.సి సభ్యులు పితాని బాలకృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు.పొత్తులో భాగంగా ముమ్మిడివరం అసెంబ్లీ సీటును తెలుగుదేశంకు కేటాయించడం కొంచెం బాధాకరంగా వుందని,పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏ ఒత్తిలకు గురయ్యారో తెలియదని ఆయన అన్నారు.గతంలో నన్ను వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో అన్యాయం జరిగిందని, అయినప్పటికీ జగన్ మోహన్ రెడ్టి నన్ను పిలిచి ఎం.ఎల్.సి ఇస్తానని అన్నారన్నారు.నేను ప్రజలలో గెలిచి చూపిస్తానని ఆ పార్టీనుండి బయటకు వచ్చానని తరువాత పవన్ కళ్యాణ్ నన్ను పిలిచి పార్టీ కండువాకప్పి ఆహ్వానించా రన్నారు.నేను పోలీసు నేపథ్యం నుండి వచ్చిన వాడినని పవన్ కళ్యాణ్ తండ్రి కూడా పోలీసు నేపథ్యంనుండి వచ్చిన వారే కాబట్టి నన్ను ఒక కుటుంబ సభ్యుడిలా చూసారన్నారు. నేను నిన్న పవన్ కళ్యాణ్ ను కలవడానికి వెళ్లానని ఆయన ఒత్తిడిలో ఉండడంతో నాదెండ్ల మనోహర్ తో మాట్లాడమని చెప్పారన్నారు.ఆయన నాకు తప్పకుండా ఎక్కడో ఒకచోట సీటు ఇస్తామని చెప్పారని నాకు గతంలో జగన్ మోహన్ రెడ్డి ఎం.ఎల్.సి ఇస్తానని చెప్పినా నేను బయటకు వచ్చానన్నారు.పవన్ కళ్యాణ్ నాకు తప్పకుండా న్యాయం చేస్తారని మనస్ఫూర్తిగా నమ్ముతున్నానని,కార్యకర్తలు అందరూ సంయమనం పాటించండంటు కోరుతున్నా నన్నారు.తాడేపల్లిగూడెం సభ తరువాత అధిష్టానం మనకు న్యాయం చేస్తుందని అధిష్టానం నూటికి నూరుపాళ్లు నాకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కడో ఒకచోట అసెంబ్లీ సీటును కేటాయిస్తారని నమ్ముతున్నానని పితాని పేర్కొన్నారు.కోనసీమ వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల లో శెట్టిబలిజ సామాజిక వర్గం ఓటర్లు ప్రతీ నియోజకవర్గంలోనూ సుమారుగా నలభై వేల ఓటర్లు ఉన్నారనినాకు ఎక్కడ అసెంబ్లీ సీటు కేటాయించి నా సామాజిక వర్గం,కాపు సామాజికవర్గం కలిసి నా గెలుపు ఖాయంగా చెప్పుకొచ్చారు.పితాని బాలకృష్ణ అనే వ్యక్తి పవన్ కళ్యాణ్ వెంటే నడుస్తాడు,జిల్లాలో ఎక్కడో ఒకచోట నుండి పార్టీ తరపున పోటీలో ఉంటారని వెల్లడించారు.



# జనసేన,టిడిపి సభ విజయవంతం చేయాలి.

## జనసేన నేత శెట్టిబత్తుల

**అమలాపురం,పిబ్రవరి26,ప్రభాతవార్త.**

ఈ నెల 28వ తేదీ బుధవారం తాడేపల్లిగూడెంలో జరుగు ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయాలని అమలాపురం జనసేన ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు పేర్కొన్నారు.ఇందుకోసం గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. తెలుగు జన విజయకేతనం జెండా మీకోసం మీ వెంటే అనే నాదంతో వైసీపీ విముక్తా ఆంధ్ర రాష్ట్రం కోసం పవన్ కళ్యాణ్,చంద్రబాబు నిర్వహిస్తున్న జెండా బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. అమలాపురం గడియార స్తంభం సెంటర్ లో జరిగిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని రాజబాబు కోరారు. ఈ కార్యక్రమంలో చిక్కాల సతీష్, మహాదశ నాగేశ్వరరావు,గండి మణికంఠ స్వామి,సుధా చిన్న, అర్లపల్లి దుర్గ,చిక్కం భీముడు, సందడి శ్రీను,తాళ్ల రవి,ఆకుల బుజ్జి,సందడి శ్రీను,మోకా బాలయోగి,రొక్కల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# జగనన్న సిఎం ఎమ్మెల్యేగా నరసింహం ఎంపి సునీల్ ను గెలిపించేందుకు మేము సిద్ధం..

## -బూత్ కమిటీ సభ్యులు ప్రమాణం

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**

రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహం కాకినాడ పార్లమెంటు సభ్యులుగా చలమలశెట్టి సునీల్ ను గెలిపించుకుంటామని వైయస్సార్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. జగ్గంపేట సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశంలో మాజీ మంత్రి మాజీ పార్లమెంటు సభ్యులు జగ్గంపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా జే సి ఎస్ కన్వీనర్ ఒమ్మి రఘురాం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని అందుకు మేము సిద్ధం అంటూ ప్రమాణం చేయించారు. నరసింహం మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# మేలో రైల్వే గర్డర్స్ పనులు

**అమలాపురం,పిబ్రవరి26,ప్రభాతవార్త**

కోనసీమ రైల్వే కి సంబంధించి కోటిపల్లి గౌతమి నది రైల్వేపిల్లర్స్ పై గర్డర్స్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఇందుకు సంబంధించి టెండర్ దక్కించుకున్న ప్రసాద్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని హైదరాబాద్ లో సందర్శించినట్లు ఏయూ పూర్వ విద్యార్థినేత బండారు రాంమోహన్ రావు సందర్శించడం జరిగింది.గత సం లోనే టెండర్ ఖరారైనప్పటికీ, సంబంధిత పనులు ఇంకా ప్రారంభం కాకపోవడం గురుంచి కంపెనీ మేనేజర్ ఎం.మనిందర రాజు తో సంప్రదించినట్లు ఆయన తెలిపారు.బొంబాయి కు చెందిన ఆర్కిటెక్ట్ తో ఇప్పటికే డిజైన్(బ్లూ ప్రింట్) గీయించి అప్రివెల్ కొరకు రైల్వే కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు.చిన్న చిన్న మార్పులు,చేర్పులు సూచించే అవకాశం ఉందిని లేని పక్షంలో డైరెక్ట్ గా అప్రివెడ్ చేస్తే వెంటేనే పనులు ప్రారంభించడానికి యాజమాన్యం సిద్దంగా ఉందని చెప్పారు.ఇప్పటికే టీమ్ కోటిపల్లి ప్రాంతాన్ని రెండు సార్లు సందర్శించి గర్డర్స్ కి అవసరమైన స్టీల్ ను కూడా కొనుగోలు చేశామని సంబంధిత పనులు హైదరాబాద్ శివారులో ప్రారంభించ బోతున్నారు.గర్డర్స్ ఇక్కడే పూర్తి చేసి డైరెక్ట్ గా పిల్లర్స్ పై అమర్చడం జరుతుందన్నారు. మే నుంచి పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉందని తెలియచేశారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు.

**మామిడికుదురు.ఫిబ్రవరి 26 ప్రభాతవార్త.**

కులం పేరుతో దూషించి దాడిచేసిన పెదపట్నంలంక గిడుగువారిపాలెం కు చెందిన గుండాబత్తుల తరుణ్ పై ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసు నమోదు చేశామని నగరం ఎస్.ఐ.పి.సురేష్ సోమవారం తెలిపారు.అదే గ్రామానికి చెందిన బాధితుడు ముత్తాబత్తుల రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.శనివారం రాత్రి తరుణ్ తనను కులం పేరుతో దూషించి,దుర్భాషలాడి దాడి చేశాడని ఫిర్యాదు చేశాడన్నారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.దీంతో పాటు ముత్తాబత్తుల రవి శనివారం రాత్రి దాడి చేశాడంటూ గుండాబత్తుల తరుణ్ ఇచ్చిన ఫిర్యాదు పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు.

# దారి దోపిడీకి గురైన 3.5 కేజీల బంగారు నగలు రికవరీ

## -15 లక్షల విలువైన రెండు కార్లు స్వాధీనం.

## -9 మంది ముద్దాయిలు అరెస్టు

## -తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**



ఈ నెల 21 వ తేదీ సాయంత్రం జంగారెడ్డిగూడెం నుండి భీమవరం కారులో వెళుతున్న బంగారు నగల వ్యాపారి బాలు నాథూరాం కారును తమ ఇన్నోవా కారుతో అడ్డగించిన 5 మంది ముద్దాయిలు, వారిని మరియు వారి డ్రైవరు ను బెదిరించి, తమ కారులో ఎక్కించుకుని, బంగారు నగలతో వున్న వారి కారును వారిలో వొక ముద్దాయి నడుపు చుండగా, మరొక బ్రేజా కారులో మిగిలిన ముద్దాయిలు వెంటరాగా, వారిని రాజమహేంద్రవరం 4 వ వంతెన వద్ద జీరో పాయింట్ వద్ద వారి కారులోని బంగారు నగలు సుమారు 3.5 కేజిలు నగదు సుమారు 5 లక్షలు దొంగిలించి, వారిద్దరినీ, వారి కారును అక్కడ వదిలి పారిపోయినారు. దీనిపై బాలు నాథూరాం యిచ్చిన రిపోర్ట్ పై నల్లజర్ల పోలీస్ స్టేషన్ లో డెకాయిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్ మొత్తం 4 స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, టెక్నికల్ సాక్ష్యాలను, పాత నేరస్థుల కదలికలను పరిశీలించుచుండగా, రాజమహేంద్రవరం నుండి కొంతమంది అనుమానాస్పదమైన వ్యక్తులు వొక ఇన్నోవా క్రిష్ట కారు లోనూ, స్విఫ్ట్ డిజైర్ కారు లోనూ విజయవాడ వైపు వస్తున్నారని తెలిసి దర్యాప్తులో వున్న అధికారులు సిబ్బంది నేరస్తులు 5 మందిని వారికీ సహకరినిచిన మిగతా 4 మందిని మొత్తం 9 మందిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి మొత్తం 181 బంగారు గొలుసులు, కరిగించిన బంగారం ముద్దలు మొత్తం సుమారు 3.5కేజిల బంగారు నగలు స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఎస్పి జగదీష్ బాబు తెలిపారు. ఇంకా కొంతమంది ముద్దాయిలు పరారిలో వున్నారని వారిని కుడా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. కొవ్వూరు ఎస్.డిపిఓ కే. సిహెచ్. రామారావు, రాజమహేంద్రవరం నార్త్ జోన్ డి.ఎస్.పి కే. శ్రీనివాసులు ఆద్వర్యంలో, నల్లజర్ల ఇన్స్పెక్టర్ కె.దుర్గా ప్రసాద్ రాజమహేంద్రవరం సి సిఎస్ ఇన్స్పెక్టర్ లు కె.రజనీ కుమార్ కె. విజయబాబు, ఉమామహేశ్వర రావు, దేవరపల్లి ఎస్ఐ కె శ్రీహరి సురేష్, నల్లజర్ల .అయ్యప్ప రెడ్డి ఐట కోర్ సిబ్బంది సహాయంతో కేసును దర్యాప్తు చేసి, ముద్దాయిలను అరెస్ట్ చేసామన్నారు



# మర్రెడ్డి ని పరామర్శించిన నల్లమిల్లి

**అనపర్తి, ఫిబ్రవరి 26 ( ప్రభాతవార్త) :**

తెలుగు రైతు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పై ఇటీవల జరిగిన హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే, ఈ సంఘటనలో ఒంగోలులోని ఓ ఆస్పత్రి వద్ద కొంతమంది దుండగులు ఆయనపై కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో మర్రెడ్డి శ్రీనివాసరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. ఘటన తర్వాత ఆయన్ని నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్తితి నిలకడగానున్న నేపథ్యంలో తాడేపల్లి లోని ఆయన స్వగృహానికి చేరుకున్నారు. ఈ సంధర్భంగా సోమవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనపర్తి నియోజకవర్గ టిడిపి – జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ని ఆయన నివాసంలో పరామర్శించారు. ఆరోగ్యపరిస్తితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బాపట్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గోవర్ధన రెడ్డి, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాంబిరెడ్డి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు శిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి వెంకట రామారెడ్డి, అనపర్తి మండలం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబురావు తదితరులు ఉన్నారు.



# రాజానగరం నియోజకవర్గంలో వైసీపీ నుండి జనసేనకు చేరికలు

## -బత్తుల ఆధ్వర్యంలో జనసేన తీర్థం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**





రాజానగరం నియోజకవర్గంలో జనసేన టిడిపి కూటమికి రోజురోజుకు బలం పెరుగుతుంది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణను ప్రకటించడంతో నియోజకవర్గంలో గ్రామాల నుండి వైసిపి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువులో మార్గాన రాంబాబు కొనకళ్ళ గంగరాజు ఆధ్వర్యంలో పలువురు వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ వారికి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోనికే ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు ఆయన రాజకీయ ప్రయాణం కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఆయన చేస్తున్న సేవా దృక్పథం నచ్చి పార్టీలో చేరామన్నారు. అదే విధంగా రాజానగరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బలరామకృష్ణ సేవా తత్వం, దయాగుణం అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చూసి పార్టీలో చేరామన్నారు. ఆయన విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మార్గాన్ని రాంబాబు మార్గాన్ని శ్రీనివాస్ గంగరాజు నాగేశ్వరరావు రమణ వెంకన్న బొమ్మిరెడ్డి సత్యనారాయణ బొమ్మిరెడ్డి ప్రసాద్ తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి పార్టీలో నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసిని సందర్శించిన కేరళ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్ల బృందం



కేరళ బృందంతో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌నగరానికి గ్రీన్అండ్ క్లీన్‌సిటీగా రూపొందించ డానికి ప్రత్యేక దృష్టిసారించి ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. కేరళా రాష్ట్రం మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు మొత్తం 58మంది బృందం జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయడానికి సోమవారం హైదరాబాద్ వచ్చారు. ఈసందర్భంగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను మర్యాదపూర్వంగా కలిశారు. జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుద్ధ్యం నిర్వహాణతోపాటు పచ్చధనాన్ని పెంచడం, టౌన్‌ప్లానింగ్, క్లీన్అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా చర్యలు చేపట్టి అందులో సత్ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఈసందర్భంగా నగర అభివృద్ధికి చేపట్టిన కార్యామాలతోపాటు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెకనష్ట నిర్వాహణ, ఇంటింటికి చెతనత సేకరణ, సిఅండ్‌డి వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ,వేస్ట్ రీసైక్లింగ్ మెటిరియల్ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# సముద్రంలోకి వెళ్లి పూజలుచేసే మోడీకి మణిపూర్ వెళ్లడానికి సమయం లేదా? : విహెచ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సముద్రంలోకి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైంలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు విమర్శించారు. గాంధీభవన్‌లో సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేవుడిపేరుతో ఓట్లు సంపాదించాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మోదీ మణిపూర్ వెళ్లి అక్కడ జరిగిన మారణహోమం పరి శీలించి బాధితులను ఆదుకోవాలి, బాధ్యులను శిక్షించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో ఖమ్మం నుంచి పోటీచేసి తీరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావు ప్రకటించారు. నాకంటే ఎక్కువ కష్టపడ్డవాళ్లు ఉన్నారా? రేవంత్‌పై నాకు నమ్మకం ఉంది. నేనేం తప్పుచేశాను నన్ను ఎందుకు పక్కనపెట్టారని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా వచ్చినవాళ్ళు టికెట్టు అడిగితే నాలాంటి సీనియర్ల పరిస్థితి ఏమిటని ఆయన గళమెత్తారు.

# ముగ్గురు ఐపిఎస్‌ల బదలీ

## మల్టీ జోన్-1 ఐజిగా రంగనాథ్, ఆర్గనైజేషన్స్ ఐజిగా విశ్వప్రసాద్, టి.నాబ్ ఎస్‌పిగా శరత్‌చంద్ర పవార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగర పోలీ సు విభాగంలో ట్రాఫిక్ చీఫ్‌గా వున్న విశ్వప్రసాద్‌ను డిజిపి కార్యాలయంలో ఆర్గనైజేషన్స్ ఐజిగా బదిలీ చేశారు. దీంతో పాటు సిటీ పోలీసు విభాగంలో క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న ఏ.వి రంగనాథ్‌ను మల్టీ జోన్ 1 ఐజిగా నియమించారు. ఈ పోస్టు రెండు నెలలుగా ఖాళీగా వుంది. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన షా నవాజ్ ఖాసీం సిఎం రేవంత్ రెడ్డి పేషీకి బదిలీ అయిన తరువాత ఎవరినీ నియమించలేదు. మల్టీ జోన్ 2 ఐజిగా వున్న సుధీర్ బాబు ఈ బాధ్యతలను నిర వ్వహించసాగారు. కాగా టి.నాబ్ ఎస్‌పిగా నగర పోలీసు విభాగంలోని సెంట్రల్ జోన్ డిసిపిగా వున్న శరత్‌చంద్ర పవార్‌ను నియమించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్‌గా వున్న వి శ్వప్రసాద్, క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ రంగనాథ్, సెంట్రల్ జోన్ డిసిపి శరత్‌చంద్ర పవార్‌లు రెండు నెలల క్రితమే నియమితులు కాగా అంతలోనే వా రిని సర్కారు బదిలీ చేసింది. ఎన్నికల నిబంధనల మేరకు రంగనాథ్, విశ్వప్రసాద్‌లు చాలాకాలంగా హైదరాబాద్‌లో పనిచేస్తుండడంతో బదిలీ అయినట్లుగా తెలిసింది. అయితే పవార్ హైదరాబాద్‌లో తొలిసారిగా వచ్చారు. ఆయన బదిలీ వెనుక కారణాలు తెలియరావడం లేదు. కాగా విశ్వప్రసాద్, రంగనాథ్, శరత్‌చంద్ర పవార్ స్థానాల్లో ఇంకా ఎవరినీ నియమించలేదు.

# మెడికల్ వాల్యూ టూరిజం కేంద్రంగా హైదరాబాద్

## మెడికల్, పారామెడికల్ పూర్తిచేసిన అభ్యర్థులకు వెస్టన్ ఆస్ట్రేలియాలో ఉద్యోగ అవకాశాలు

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రసిద్ధి చెందిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ అండ్ పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు వెస్టన్ ఆస్ట్రేలియాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా.. గవర్నమెంట్ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా హెల్త్ మినిష్టర్ అంబర్- జడ్ సండర్సన్‌తో చర్చలు జరిపినట్టు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన చర్చలు సోమవారం హైదరాబాద్‌లో జరిగినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో డాక్టర్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తోపాటు 22,970 మంది పారామెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిటిటెడ్(టామ్‌కామ్) ద్వారా నర్సింగ్, పారామెడికలన కోర్సులు పూర్తి చేసిన వారికి



ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వరు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

# మోడీ, అమిత్‌షా ముద్దులబిడ్డ కెసిఆర్!

## ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తగినవాడు.. ఆయన చేతిలోనే నా భవిష్యత్

## బిఆర్ఎస్, బిజెపి డ్రామాలకు అంతమే లేదు

## కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మోడీ అమిత్‌షాల ముద్దుల బిడ్డ కెసిఆర్ అని తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తగిన వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్ అన్నారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాలో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీల డ్రామాలకు అంతంలేకుండా పోతున్నదని ఆయన ఆరోపించారు. లిక్కర్ డ్రామాతో బిజెపి లబ్ధిపొందాలని చూస్తున్నదని ఆయన అన్నారు.కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న పార్టీలపై బిజెపి దాడి చేస్తుందని దయాకర్ మండి పడ్డారు. ప్రతిది తమకు అనుకూలంగా మార్చుకోవాలనే ప్రయత్నంలోబిజెపితో జోడి కట్టి బిఆర్ఎస్ అంతర్థానం అయ్యే పరిస్థితి వచ్చిందని దయాకర్ తెలిపారు. కవిత రూపంలో బిఆర్ఎస్‌ను బిజెపి బెదిరిస్తున్నదని ఆయన అన్నారు. కవితను నోటిసులు ఇస్తున్నారు కరెక్టేనని ఎందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కేసు నుంచి తప్పించారన్నారు. మా అలయెన్స్‌ను విచ్చినం చేసే కుట్ర బిజెపి చేస్తోందని ఆయన ఆవేదన చెందారు. కవితకు నోటిసులుఇచ్చారని అయితే కేజ్రీవాల్‌ను టార్గెట్ చేస్తున్నారన్నారు. బిజెపి బిఆర్ఎస్ బలపడేందుకు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. కవిత అరెస్టు పేరుతో గతంలో హైడ్రామ చేశారన్నారు. కిషన్‌రెడ్డి కెసిఆర్‌కు అనుకూలంగా ఉంటారనిఆయన అన్నారు. అందుకే బండి సంజయ్‌ను మార్చారన్నారు. హేమంత్‌సోరెన్ కూడా దర్యాప్తు సంస్థలకు లేఖ రాశారని సోనియా రాహుల్ లను కూడా దర్యాప్తు సంస్థలు వదలలేదన్నారు. కవిత లేఖరాయగానే కవితకు ఎలా సాధ్యం అవుతుందని,నిజమైన అవినీతి పరులను బిజెపి నేతలు దాస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.కెసిఆర్‌ను కాపాడింది బిజెపి అని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు తుంగతుర్తి టికెట్టు అడిగానని మళ్ళీ పార్టీనినేను ఏమీ అడగలేదని పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యమని దయాకర్ అన్నారు. కాంగ్రెస్ అమ్ములపొదలో దయాకర్ అనే ఒక ఆయుధం ఉందని పార్టీ ఎలా వినియోగించుకోవాలో ఎప్పుడు వినియోగించుకోవాలో తెలుసఅని నాకు మంచి అవకాశం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఏఐసిసి అదిష్ఠానం చేతిలో నా భవిష్యత్ ఉందని ఆయన చెప్పుకొని సమాధానపరుచుకున్నారు.

# దేశంలో రెండు, మూడుకులాల చేతుల్లోనే ప్రజాస్వామ్యం

## బహుజనులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యం

## ఎసిబి రిటైర్డ్ డిజి, బిఎస్పీ ఎపి కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశంలో రెండు, మూడు కులాల చేతుల్లోనే ప్రజాస్వామ్యం బందీ అయిందని అన్ని రంగాల్లో ఆయా కులాలదే పెత్తనం నడుస్తుందని ఏసిబి రిటైర్డ్ డైరెక్టర్ జనరల్, బిఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు అన్నారు. మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసిసమాజ్-మహాత్మాజ్యోతిభాపూలే ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శాలీవాహన (కుమ్మర) రాజకీయ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. దీనికి పూర్ణచంద్రరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. దేశ జనాభాలో నూటికి 80శాతం ఉన్నప్పటికీ అందరం వేర్వేరు కులాల పేరుతో ఉండటం వల్ల ఐక్యత సాధించలేకపోతున్నామన్నారు. దేశంలని రెండుమూడు కులాలను ప్రజాస్వామ్యాన్ని తమ పట్టులో పెట్టుకున్నాయని ఎస్సీ,ఎస్టీ,బిసిల పాస్‌వర్డ్, పిన్‌నెంబరున్న వారి చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఉత్పత్తి కులాలైన ఎస్సీ,ఎస్టీ ,బిసి వర్గాల పేరిట వచ్చే వేలాది కోట్ల నిధులు దోచుకుతింటున్నారని ఇక నుంచి మన ఓటుబ్యాంకును మనవే వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం బాగుపడాలంటే పాలన బహుజనుల చేతుల్లోకి రావాలని అప్పుడే రాజ్యాధికారం కల సాధ్యమవుతుందన్నారు. తాను చదువుకుని డిజిస్థాయికి ఎదిగానంటే మహాత్మాజ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తినే కారణమన్నారు. బహుజనులందిరినీ ఐక్యం చేయాలన్న ఉద్దేశ్యంతోనే తాను బిఎస్పీలో చేరానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి రెండు రాష్ట్రాల్లో పర్యటించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా బిసిసమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, మహాత్మాజ్యోతిభాపూలే ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవిశంకర్‌ల ఆధ్వర్యంలో పూర్ణచంద్రారావును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిసి కళామండలి అధ్యక్షులు రామలింగం, శ్రీశైలం అన్నదాన సంత్రం అధ్యక్షులు బండారఉ బిక్షపతి, మల్లె రఘునాథం తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** స్వచ్ఛత కలిగి ఉండే అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రంలో తయారు చేసిన ఆర్గానిక్ తేనెను మంత్రి కొండా సోమవారం అరణ్య భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది. ఈ సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్ధతులలో అభివృద్ధి చేసిన తేనెను వైల్డ్ ఫ్లేవర్స్ బ్రాండ్





పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది. ములుగు ఫారెస్ట్ కాలేజీలో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్ఘీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# 25వేల టీచర్ పోస్టులకు మెగాడిఎస్సీ ప్రకటించాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

## విద్యా శాఖ కమిషనరేట్‌ను ముట్టడించిన నిరుద్యోగులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే టెట్‌కు పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది నిరుద్యోగులు సోమవారం సైఫాబాద్‌లోని విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్ర నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన


ముట్టడి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

నిరుద్యోగులు పాల్గొన్నారు. ఆ ఆందోళనకు జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డిఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాని టెట్‌కు కూడా నోటిఫికేషన్ విడుదల చేయాలని, టీచర్ పోస్టుల సంఖ్య విషయంలో అధికారులపై ఆధారపడకుండా నిరుద్యోగ సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు చేపట్టాలని, మెగా డిఎస్సీ ప్రకటించక ముందే వారితో చర్చలు జరపాలని కోరారు. 10, 11 వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అధికారులు ప్రకటిస్తున్నారని, కాని ఇది సరికాదని, పిఆర్‌సి కమిటి రిపోర్టులో పేర్కొన్న విధంగా 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని, అలాగే పది వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్లు పోస్టులు భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్కూల్స్‌లో టీచర్లు లేక ఖాళీ కుర్చీలు వెక్కిరిస్తున్నాయని, పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లు కరువైనారని, ఇలా అయితే రాష్ట్రం విద్యలో ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే మెగా డిఎస్సీని ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ముట్టడి కార్య క్రమంలో నీల వెంకటేశ్‌తోపాటు బిసి నాయకులు రాజేందర్, అనంతయ్య, పి.సుధాకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లంకె బిందెల్లాంటి తెలంగాణ అప్పులకుప్ప

## మతితప్పి మాట్లాడుతున్న కెటిఆర్ : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్‌నేతలకు కర్రుకాల్చి వాత పెట్టినా బుద్దిరాలేదు లంకెబిందెలాంటి తెలంగాణు అప్పల కుప్పగా చేశారు అని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పైంట్ వద్ద ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖలు ఆయన ఖండించారు. రైతు బిడ్డ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెటిఆర్ జీర్ణించు కోలేపోతున్నారు. ఆయన తీరు మార్చుకోకపోతే ప్రజలు తరిమికొడుతారని హెచ్చరించారు. పదేళ్ళు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అనేక హామీలు అమలు చేయలేదని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను సరిచేసేందుకు నాటి ప్రధాని పివినర్సిహరావులా అహర్నిశలు కష్టపడుతున్నారని చెప్పారు. కెటిఆర్ ఉనికి కాపాడుకోవడానికి సిఎంపై విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు కృష్ణా జలాలు రాయలసీమకు ధారదత్తం చేసిన పాపం మీదికాదా కెఆర్ఎంబికి అప్పగించాలనే కుట్ర మీదికాదా అన్ని ప్రశ్నించారు. కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగింది అందుకే కూలిపోయింది ఇంకోసారి అవినీతిపరులైన మీరు రేవంత్‌రెడ్డిపై అవాకులు చెవాకులు విసిరితే తాట తీస్తామని హెచ్చరించారు.

# రైతుల అణిచివేతకు పాల్పడుతోన్న మోడీ సర్కారు

## సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తమ పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మోదీ ప్రభుత్వం క్రూరమైన అణిచివేతకు పాల్పడుతున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల బాధలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నిరసనగా మోదీ ప్రభుత్వం, భారీ పోలీసులు, సైనిక అణిచివేతను నిరసిస్తూ సోమవారం ఆనేక మంది సిపిఐ కార్యకర్తలు లిబర్టి చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ నారాయణ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ రైతుల ఆందోళనలను అణిచివేయాలని మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నదని, పోలీసులతో పాశవికంగా దాడులు చేయిస్తూ హత్యాకాండలకు పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. పంజాబ్-హర్యానా రాష్ట్రాల సరిహద్దులలో నిరసన తెలుపుతున్న రైతులపై జరిగిన పోలీసు కాల్పులలో యువ రైతు శుభకరణ్‌సింగ్ మృతి ఘటనపై కేంద్ర ప్రభుత్వంపై హత్యాకేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు అధాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని తప్పుడు వాగ్ధానాలు చేసి రైతులను ముంచారని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.టి.నర్సింహా, పశ్య పద్మ, శంకర్, బాలమల్లేష్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, నాయకులు జంగయ్య, కమతం యాదగిరి, బి.స్టాలిన్, నెర్లకంటి శ్రీకాంత్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న డా.కె.నారాయణ. చిత్రంలో చాడ వెంకట్‌రెడ్డి తదితరులు

# రేవంత్ సిఎం అని ప్రకటిస్తే కెసిఆర్, కెటిఆర్, హరీశ్ కూడా ఓడిపోయేవారు!

## ఆశావహుల జాబితాలో నాగర్‌కర్నూల్ నుంచి 26 మంది ఉన్నాం: ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అని అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్ హరీష్‌రావులు కూడా ఓటమి పాలయ్యేవారని జోస్యం చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరు ఎంత సింగారించుకొంటారో మీ లిక్కర్ చెల్లిని అడుగు సంపత్ సలహా ఇచ్చారు.

గత ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులు చిత్తుగా ఓడిపోయి బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. పది సంవత్సరాలు యురాజుగా కెటిఆర్ కొనసాగి ఆర్థిక దోపిడిచేశారని ఆరోపించారు. ఎవరు బుడ్డరఖానో ఎవరు తిస్మార్‌ఖానో ప్రజలు తేల్చిచెబుతారని ఆయన వివరించారు. అంతరిక్షంలోకి పిలిచినా వస్తా అని కెటిఆర్ అంటున్నారు ఆయనను ఎవరు పిలుస్తారు అని సంపత్ ఎద్దేవా చేశారు. 24 సంవత్సరాలు మీ కారు షెడ్‌కు పరిమితమై పోతుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌లో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ఒక ప్రాసెస్ ప్రకారం జరుగుతోంది. ఆశావహుల లిస్టులో మల్లురవి మాత్రమే ఉన్నారని చెప్పు కున్నారని కానీ నేను మల్లురవి తోపాటు 26 మందిమి ఆశావాహుల్లో ఉన్నామని అన్నారు. సరైన సమయంలో సరైన అభ్యర్థులను పార్టీ ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు ఎదుర్కొన్నవారు ఉన్నారన ఆయన అన్నారు.

# తెలంగాణలో 17 సీట్లు గెలిపించి రాహుల్‌ను ప్రధాని చేస్తాం

## బిజెపివి గాడ్సే పాలిటిక్స్.. రాహుల్‌వి పబ్లిక్ పాలిటిక్స్

## తండ్రిచాటు కొడుకు కెటిఆర్: మీడియా సమావేశంలో జగ్గారెడ్డి


సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ ఎంపిలను గెలిపించి రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేస్తామని ఆయన పాలనలో పెట్రోల్ డిజిల్ ధరలు తగ్గుతాయని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకున్నారని ఇప్పుడు న్యాయయాత్ర కొనసాగుతోన్నదని ఆయన గుర్తుచేశారు. రాహుల్‌గాంధీ పాలనలో దేశప్రజలు తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని జగ్గారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ ఎప్పుడు మతరాజకీయం చేయరు బిజెపి మాత్రం మతాన్ని రెచ్చగొట్టుతుందని ఆవేదన చెందారు.బిజెపి పుట్టిన తరువాత దేవుళ్ళను మొక్కుతున్నారనట్టు ఒక భావన సృష్టించారని ఆయన ఎద్దేవా చేశారు. గుడి కట్టి దేవుడి గుడి కూడా రాజకీయానికి వాడుకోవాలని బిజెపి దిగజారుడు రాజకీయం చేస్తోందని ఆయన తెలిపారు.దేవుడి గురించి ఎమోషనల్ ప్రాలిటిక్స్ చేస్తున్న బిజెపి దేవుడి గురించి మాట్లాడే బిజెపి నేతలు పెట్రోల్‌డిజిల్ నిత్యవరస దరల గురించి మాట్లాడరు అని ఆయన అన్నారు. ధరలపెరుగుదలపై మాట్లాడే ధైర్యం తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కి లేదని దుయ్యబట్టారు. ప్రజలకు మోసం చేసే మాటలు బిజెపి చెబతుందని ప్రజలు గమనించి వచ్చే ఎన్నికలలో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఓటు వేయాలని ఆయన కోరారు. మైనార్టీ సోదరులకు విజ్ఞప్తి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేసి హైదరాబాద్‌లో కూడా కాంగ్రెస్‌ను గెలిపించాలి అని ఆయన కోరారు. రాముడు, హనుమంతుడు అంటూ ఎమోషన్స్ చెపుతుంది కానీ యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత బిజెపి విస్మరించిందని ఆయన విమర్శించారు. దేవుళ్ళు,గుడి,మతం పేరు చెప్పే ప్రధానమంత్రిని ప్రజలు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. బిజెపి గాడ్సే పాలిటిక్స్ చేసుంది రాహుల్‌గాంధీ పబ్లిక్ పాలిటిక్స్ చేస్తారు. ధనవంతుల జేబులు నింపే ఎజెండా బిజెపిది పేదల కడుపు నింపే ఎజెండా కాంగ్రెస్‌ది అని ఆయన అన్నారు. బిజెపి పుట్టకముందు నేను పుట్టిన బిజెపి నేతలు షార్ట్ కట్ లీడర్లు గుడి ప్రారంభంకూడా ఎన్నికల ముందు పెట్టారు ఓట్లకోసం రామమందిరం కట్టారు. తొమ్మిదిఏళ్ళలో మోడీ ఏంచేశారు కనీసం 400 ఉద్యోగాలు ఇచ్చారా ఎలా నాలుగువందల సీట్లు వస్తాయనని అనుకుంటున్నారు. 420 బిజెపి పార్టీ దానిపై చీటింగ్‌కేసులు పెట్టాలని ఆయన నిందించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ముందే ప్రకటించే సాంప్రదాయం లేని పార్టీ అని గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రమే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని ప్రజాస్వామ్యం తెలియని తండ్రిచాటు బిడ్డ కెటిఆర్ అని జగ్గారెడ్డిసానుభూతి వ్యక్తంచేశారు. మాజీ సిఎం కొడుకుకు అంతకంటే మించి ఏమీతెలియదని అన్నారు.

# వీటితో చేతులు మృదువుగా..



ఇంటి పని, వంట పని, గిన్నెలు తోమడం, బట్టలుతకడం.. వంటి రోజువారీ పనులు కారణంగా పదే పదే చేతులు నీళ్లలో నాని మరింత పొడిగా తయారవుతాయి. ఫలితంగా దురద, మంట పుట్టడం, అలర్జీలు. వంటి సమసనయలొచ్చే అవకాశం ఉంది.



మరి, వీటి నుంచి బయటపడాలంటే ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలతో స్క్రబ్స్ తయారుచేసుకొని వాడితే ఫలితం ఉంటుందంటున్నారు సౌందర్య. లభించే కొన్ని పదార్థాలతో స్క్రబ్స్ తయారుచేసుకొని వాడితే ఫలితం ఉంటుందంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, చేతులినన తేమగా, కోమలగా మార్చే ఆ న్యాచురల్ స్క్రబ్స్ ఏంటో తీలుసుకొని, మనమై ట్రై చేసేద్దామా..!

✦ ఓట్‌మీల్ పొడితో..
టేబుల్‌స్పూన్ ఓట్‌మీల్ పొడి, అర టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె.. ఈ రెండింటినీ బాగా కలుపుకొని చేతులు, మణికట్టుపై ఆస్కలా అప్లై చేసుకోవాలి. పావుగంట పాటు అలాగే ఉంచుకొని ఆపై గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఓట్‌మీల్ చర్మానికి తేమనందించి కోమలంగా మార్చుతుంది. ఈ ప్యాక్‌ను రోజూ ప్రయత్నించవచ్చు.

✦. ఓట్‌మీల్ పొడిని ఇలా కూడా ఉపయోగించుకోవచ్చు. ఒక టొమాటోను మధ్యలోకి రెండు ముక్కలు చేసి. ఒక ముక్కను ఓట్‌మీల్‌లో పొడిలో అద్దాలి. ఒక చేతిపై, మణికట్టుపై పదిహేను నిమిషాలు పాటు మర్దన చేయాలి. ఆపై మరో టొమాటో ముక్కను ఇంతకుముందులాగే ఓట్‌మీల్ పొడిలో ముంచి మరో చేతిపై రుద్దుకోవాలి. ఆపై చల్లటి నీటితో కడిగేసుకుంటే సరి.

✦ రెండు టేబుల్‌స్పూన్ల చక్కెరలో ఐదారు చుక్కల మిటమిన్ 'ఇ' నూనె వేసి బాగా కలుపుకోవాలి. దీన్ని చేతులు, మణికట్టుపై అప్లై చేసి రెండు నిమిషాల పాటు మృదువుగా రుద్దుకోవాలి. ఆ తర్వాత గోరువెచనచటి నీటితో కడిగేసుకోవాలి. విటమిన్ 'ఇ' డ్యామేజ్ అయిన చర్మాన్ని రిపేర్ చేసి తిరిగి ప్రకాశవంతంగా మార్చుతుంది.

✦. టేబుల్‌స్పూన్ కొబ్బరి నూనె, టేబుల్‌స్పూన్ తేనె, పావు కప్పు చక్కెర, పావు కప్పు ఉప్పు, కొన్ని చుక్కల నిమ్మరసం.. వీటన్నింటినీ ఒక గిన్నెలో తీసుకొని బాగా కలుపుకోవాలి. ఇలా తయారైన స్క్రబ్‌ని గాలి చొరబడని జార్‌లో నిల్వ చేసుకోవచ్చు. రోజూ కొద్దిగా ఈ స్క్రబ్ మిశ్రమాన్ని తీసుకొని చేతులకు, మణికట్టుపై నిమిషం పాటు రుద్దుకొని, గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది.

✦. ఇంట్లో లభించే పండ్లతోనే అప్పటికప్పుడు స్క్రబ్స్ తయారుచేసుకొని



ఉపయోగించచ్చు. ఉదాహరణకు ఇంట్లో ఉండే అరటిపండ్ల ముక్కలు, మామిడి పండు ముక్కలు లేదంటే దాని తొక్కను కూడా ఉపయోగించచ్చు. ఇలా వీటిని చక్కెరలో అద్ది.. దాంతో చేతుల్ని స్క్రబ్ చేసుకోవచ్చు. ▫

# కేన్సర్‌పై పెద్ద పోరాటమే చేశారు !

కేన్సర్.. ఆ పేరు వింటేనే కళ్లల్లో భయం, మాటల్లో వణుకు, గుండెల్లో దడ.. మృత్యువు వెంటాడుతున్నట్లే అనిపిస్తుంది. అలాంటిది.. ఆ రక్కసి కోరల్లో చిక్కుకున్నా..ధైర్యంగా ఎదుర్కొని.. దాన్ని జయించడమే కాదు, ఆ పోరాటాన్ని చెబుతూ మరింత మందికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సెలెబ్రిటీలు. వీళ్ల గెలుపు గూర్చి తెలుసుకుందా.

**బాధితురాల్ని కావానుకోలేదు - హంసానందిని....**
సంతోషాల్ని ఎంత ఆనందం ఆ స్వీకరిస్తామో, కష్టాలను దాటేయడానికి అంతే సానుకూలత ప్రదర్శించాలి. అప్పుడే ప్రతికూల పరిస్థితుల్నీ ధైర్యంగా ఎదుర్కోగలం అంటోంది టాలీవుడ్ నటి హంసానందిని. తాను రొమ్మక్యాన్సర్ బారి నుంచి ఎలా బయటపడిందీ చెబుతోందిలా.. చిన్న జ్వరం వస్తేనే.. మణికిపోతాం. అలాంటిది ప్రాణాంతకరమైన కేన్సర్ అని తెలిస్తే? నాకైతే ప్రపంచమే చీకటిగా మారిపోయింది. ఎన్నో భయాలు.. ఆందోళన, ఏ పనీ చేయలేని ఒత్తిడి చుట్టుముట్టేశాయి. పద్దెనిమిదేళ్ల క్రితం మా అమ్మ కూడా ఈ మహమ్మారితో పోరాడి ఓడి పోయింది. ఆ గాయం



తాలూకు చేదు జ్ఞాపకాలు ఇంకా నన్ను వెంటాడుతూనే ఉన్నాయి. ఈలోగా 2020లో రొమ్ములో గడ్డ వస్తే పరీక్ష చేయించా. గ్రేడ్ 3 కార్సినోమా అన్నారు వైద్యులు. మొదట షాకయ్యా క్రమంగా నాకు నేనే ధైర్యం చెప్పుకొని ఎలాగైనా దాంతో పోరాడాలనుకున్నా. చికిత్స మొదలయ్యాక భరించలేని నొప్పులు, జుట్టంతా రాలిపోయింది. ఈ బాధలన్నీ పంటి బిగువునే భరించా. ఇలా తొమ్మిది కీమో థెరపీలూ, సర్జరీ పూర్తవడంతో 'హమ్మయ్య .. బతికి బయటపడ్డా అని ఊపిరి పీల్చుకున్నానో లేదో ఆ వెంటనే ఇంకో పిడుగు పడింది. భవిష్యత్తులో మరో రొమ్ముకి కూడా క్యాన్సర్ సోకే ప్రమాదం 70 శాతం ఉందనీ, అది వంశపారంపర్యంగా వచ్చేది కాబట్టి మరికొన్ని చికిత్సలు అవసరమనీ చెప్పారు. దాంతో మళ్లీ 7 కీమోలు, శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది. ఈదశల్ని దాటడం అంత సులువైన విషయమేమీ కాదు. జీవితర జీవితంలో ప్రతి నిమిషాన్ని ఆస్వాదిస్తూ, ఇదే చివరి నిమిషం అనుకుంటూ.. బతికేస్తే చాలని నిర్ణయించుకున్నా. క్యాన్సర్ వంశచరిత్రలో ఉన్నా లేకున్నా, తరచూ నివరణ పరీక్షలుచేయించుకోవడం మంచిది.

**జీవితాన్ని కొత్తగా చూస్తున్నా - మనీషా కోయిరాలా**
ఉత్తరాది, దక్షిణాది చిత్రసీమల్లో మెరిసి, దివా అనిపించుకుంది మనీషా కోయిరాలా. కెరియర్‌లో దూసుకెళుతున్న సమయంలో ఒవేరియన్ క్యాన్సర్ బారిన పడ్డ ఆమె అదే అందమైన చిరునవ్వుతో తిరిగొచ్చింది. నాలాంటి సీరియస్ కేస్‌ని ఇంతకుముందు డీల్ చేశారా? క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లాక డాక్టర్‌ని అడిగిన ఏకైక ప్రశ్న ఇది. ఆయన అవును అన్నాకే నాకూ బతుకుతానన్న ఆశ చిగురించింది. అందరిలాగే క్యాన్సర్ అనగానే నేనూ చనిపోవడం ఖాయం అనుకున్నా. పైగా నాది అడ్వాన్స్‌డ్ దశ. చివరి రోజుల్లో ఉన్నా అనుకున్నాక జీవితాన్ని వృథా చేశా అనిపించింది. పదో తరగతి పూర్తయిందో లేదో రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టా. మోడలింగ్, సినిమాలు అన్నిచోట్లా విజయాలే. ఈ రోజు అమెరికాలో ఉండే రేపు మరోచోట. విరామమేలేకుండా పరుగులు తీశా.



అప్పుడు నన్ను నేను సంతోషంగా ఉంచుకోవడానికి నాకు కనిపించిన దారి 'ఆల్కహాల్'. దాని కారణంగా అయినవాళ్లు దూరమయ్యారు. అపజయాలు పలకరించాయి. అయినా నేను మారలేదు. దీనికితోడు వైవాహిక జీవితమూ విఫలమైంది. ఐవీఎఫ్, ఒంటరి జీవితం.. అప్పటికీ నా శరీరం చిన్న చిన్న సూచనలు ఇస్తూనే ఉంది. నేనే పట్టించుకోలేదు. క్యాన్సర్ బయటపడ్డాక అందరికీ వీడ్కోలు కూడా పలికా. చివరి



ప్రయత్నంగా అమెరికా వచ్చా. ఎంత ధైర్యంగా ఉన్నా వరుస కీమోథరపీలు, మారిన రూపం, నొప్పి భరించలేక చనిపోవడమే మేలని ఏడ్చేసేదాన్ని. ఆ సమయంలో నన్ను నడిపింది చిన్న చిన్న ఆనందాలే. జీవితాన్ని కొత్తగా ఆస్వాదిస్తున్నా. ఆరోగ్యానికి విలువివ్వండి. పోరాడకుండా ఓటమినిఒప్పుకోవద్దు. ఈ తరానికి నా సలహా ఇది.

**.ఇప్పుడిది మరోజన్మ - తాహిరా కశ్యప్** రచయిత్రి, ప్రొఫెసర్, లఘుచిత్రాలడైరెక్టర్‌గా.. ఇద్దరు పిల్లల బాగోగులతో క్షణంతీరిక లేనిజీవితం గడుపుతోంది 35 ఏళ్ల తాహిరాకశ్యప్. అలాటి సమయంలో..డాక్టర్ చెప్పినో చేదు మాట ఏడాదిపాటూ ప్రపంచాన్ని తలకిందులు చేసింది. ఆ తర్వాత..? ఆ మౌనాన్ని బద్దులుకొట్టాలనే నిర్ణయానికొచ్చింది తాహిరా. తనకి క్షీర నాళాల్లో క్యాన్సర్. అంటేఒక రకం రొమ్ముక్యాన్సర్. దీనిపై తను పోరాడుతూ తోటి మహిళల్లో అవగాహణ తీసుకురావానుకుంది. ఆ సమయంలో ఆమె భర్త ప్రముఖ బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా తనకు అండగా నిలిచాడు. ఇద్దరూ హైస్కూల్ నుంచీ స్నేహితులు. ఆమె కథ రాస్తే, అతనుతెరపై నటించేవాడు. ఆమె డైరెక్టరైతే అతను హిరో అయ్యాడు. కష్టకాలంలో తను నాకు తోడుగా ఉన్నట్టే ఇప్పుడు నేను తోడుగా ఉండాలనుకుంటున్నా అంటూ ఓ పాడ్ కాస్ట్‌లో చెప్పుకొచ్చాడు ఆయుష్మాన్. ఇక తాహిరా.. స్టేజ్ జీరోలో ఉండగా నాలో క్యాన్సర్ ఉనికి బయటపడింది. క్యాన్సర్ విస్తరించ డానేఇకి ముందు దశ ఇది. చికిత్సలో ఉండగా నాలో క్యాన్సర్ ఉనికి బయటపడింది. క్యాన్సర్ విస్తరించడానికి ముందు దశ ఇది. చికిత్సలో భాగంగా కుడిరొమ్మని తొలగించారు. ఈ క్రమంలో.. మహాయాన బైద్ధంలోని నిచిరెన్ విధానాలు నాకు దీనిపై పోరాడే శక్తినిచ్చాయి. నా వ్యాపకాలు ఎటూ ఉన్నాయి. నెమ్మదిగి కోలుకున్నా. ఇప్పుడు నాకు 39 ఏళ్లు. గతంలో కంటే ఎక్కువగా నన్ను నేను ప్రేమించు కుంటున్నా. శక్తిమంతంగా మారా నాకిది 2.0 అనుకోండి. ఓ సినిమాకి దర్శకత్వం వహించా, మరిన్ని పుస్తకాలు రాస్తున్నా. మన శరీరంలోని మార్పులని గమనించుకోవాలి. అనూనం వస్తే పరీక్షలు చేయించుకోండి. ఇంతకు మించి ముందు జానరగతనత మరొకటి లేదు అంటోంది తాహిరా.

**వాడి ఆశే.. బతికించింది.. సోనాలీ బెంద్రే..**
జీవితంలో అక్కర్లేని ఎన్నో విషయాల వెనక పరుగులు పెడతాం. కానీ మన ఆరోగ్యం అన్నింటికంటే ముఖ్యమని అప్పుడు తెలుసుకోలేం అంటూ స్టేజ్ 4 దశలోని (మెటాస్టాటిక్) క్యాన్సర్‌ని తన సంకల్ప బలంతో జయించిన తీరుని వివరించింది నటి సోనాలీ బెంద్రే. స్టేజ్ 4. బతకడానికి 30 శాతమే ఛాన్స్ ఉందని డాక్టర్లు అన్నప్పుడు నా పరిస్థితిఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పైగా క్యాన్సర్ అని టైప్ చేస్తే ఇంటర్‌నెట్‌లో బోలెడు సామాచారం. అందులో ఏది, ఎంతవరకూ వాస్తవమో తెలియదు. ఇవన్నీ నా పన్నెపండేళ్ల కొడుకు చదివి ఎక్కడ బాధపడతాడో అన్న భయం నన్ను అన్నింటి కంటే ఎక్కువ వేధించేది. వాడి కళ్లలో నాపై పెట్టుకు ఆశే నన్ను బతికించింది. అత్యాధునిక వైద్య విధానాలూ, నా కుటుంబ సభ్యు సహకారం నా సంకల్పనికి తోడు నిలిచాయి. చికిత్సలో భాగంగా సర్జరీ చేశారు. 24 గంటల్లో నువ్వు నడిచి.. ఆస్పత్రి నుంచి బయటపడాలి అన్నారు వైద్యులు. ఎందుకంటే అక్కడ ఎక్కువ సేపు ఉంటే ఇన్‌ఫెక్షన్లు సోకుతాయి. అది నా



ప్రాణాంతకం కాబట్టి, కానీ అది అంత తేలిక కాదు. 24 అంగుళాల కోత పెట్టారు. ఎలా నడవాలి? ఐవిని చేతికి తగిలించుకుని అలాగే చెప్పడానికి బిసి ఎసి అంటాం కదా! నా విషయంలో బిసి, ఎసి అంటే బిఫోర్ క్యాన్సర్.. ఆఫ్టర్ క్యాన్సర్ అని. నా శరీరంపై ఉనన కత్తిగాటుని చూసినప్పుడల్లా క్యాన్సర్‌తో నేను చేసిన పోరాటమే గుర్తుకొస్తుంది. అయితే క్యాన్సర్ తగిపోతే దాని జయించినట్టు కాదు ఆరోగ్యకరమైన జీవినశౌలిని జీవితాంతం అనుసరించాలి అనే సోనాలి ప్రస్తుతం టివి షోలకు జడ్జిగా వ్యవహరిస్తోంది. ఒక వరునచవల్ బుక్ క్లబ్‌నీ నడుపుతోంది. ▫

# అందమైన పీచులు

వంటింట్లో ప్రతి వస్తువునీ ఇష్టంగా, పొందిగ్గా సర్దుకొనే ఇల్లాలికి అంటునల తోముకొనేపీఉకుని చూస్తే మాత్రం ఎకనకడలేని చిరాకూ పుడుతుంది. మీరూ అదే బాపతా! అయితే ఈ ప్రత్యేకమైన పీచులు మీకోసమే! రంగుల్లో పండ్లఆకృతిలో వచర్చిన స్క్రాబ్బరుల్ల చూడముచ్చటగా ఉంటయి. ఇవి మురికిని తేలిగ్గా తొలగించడంతోపాటు యాంటీమైనరకోబియల్ గుణాలు ఉండటంతో క్రిములని వ్యాపించకుండా చూస్తాయట. తోమిన తర్వాత ఎంచక్కా అరబెట్టుకోవచ్చు. వీలుగా పిటిని రూపొందించారు.





భూమిలో తేలిగ్గా కలిసి పోయే బయో డిగ్రేడబుల్ రకాలు కావడం వీటికున్న మరో ప్రత్యేకత. ▫

# రుచితో చికెన్ పచ్చడి


చికెన్ పచ్చడి చేసుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలి. మొదటిది చికెన్-బోన్‌లెస్ చికెన్ పచ్చడి చాలా బావుంటుంది. ఎముకలు లేని కోడిమాంసాన్ని ఎంచుకోవాలి. మొదట ముక్కలు కడిగి టిష్యూ పేపర్‌పై ఉంచి ఆరనివ్వాలి. సాధ్యమైనంత వరకు అన్ని ముక్కలూ ఒకే సైజులో ఉండేలా చేసుకోవాలి. కొన్ని పెద్దవి, మరికొన్ని చిన్నవి తీసుకుంటే వేయించేటప్పుడు చిన్నముక్కలు మరీ గట్టిగా అవుతాయి. లేదా మాడిపోతాయి. దాంతో పచ్చడి రుచి మారి పోతుంది. ముక్కలకు అల్లం వెల్లుల్లి ముద్ద, పసుపు, ఉప్పు. కారం పట్టించి పక్కన పెట్టుకోవాలి. నూనె బాగా కాగిన తరువాత ముక్కలు వేసి వేయించాలి. అలాగేముక్కలు వేశాక మంటను చిన్న పెట్టాలి. ముక్క బయటి వైపు అంతాక్రిస్పీ మంటను చిన్న పెట్టాలి. ముక్క ఒయటి వైపు అంతా క్లిస్పీ అయేంద్యవరకు వేయించుకోవాలి. లేకపోతే పచ్చడి పాడవుతుంది. చికెన్ ముక్కలు ఫ్రై చేసిన నూనెలోనే అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేంచాలి. ఇప్పుడు మసాలా జత చేయాలి. మసాలా దినుసులు



వాడాలి కానీ గరంమసాలా పొడి వద్దు యాలకులు, లవంగాలు, జీలకర్ర. దాల్చిన చెక్క , అవాలు మెంతులను వేయించుకోవాలి. కావాలనుకుంటే గసగసాలు వేసుకోవచ్చు. పచ్చడి నుంచి నూనె పైకి తేలేటప్పుడు స్టవ్ ఆఫ్ చేయాలి. చల్లారిన తర్వాత నిమ్మరసం కలపాలి. కారానికి బదులు ఎండుమిర్చి వాడుకోవచ్చు. ఎండుమిర్చితోపాటు మిరియాల కూడా వేసుకుంటే ప్రత్యేకమూన రుచి వస్తుంది. నిమ్మరసం బదులు ఆమ్‌చూం పొడినీ వాడుకోవచ్చు. చికెన్ ఫ్రై చేసే నూనెలో మొదట కొన్ని వెల్లుల్లి రెబ్బలు కూడా వేసి పక్కన పెట్టుకోవాలి. నిల్వ పచ్చడి కాకుండాతక్కువ మోతాదులో అప్పటికప్పుడే కావాలనుకుంటే నూనెలో కరివేపాకు కూడా వేసుకోవచ్చు. రిఫైండ్ ఆయిల్‌కు బదులుగా నువ్వుల నూనె వాడితే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ▫

# సర్దుకుందామిలా..

ఇంటిని శుభ్రం చేయాల్సిన రోజు వస్తుందంటే చాలు.. మహిళల్లో కంగారు మొదలవుతుంది. ఉద్యోగినుల పరిస్థితి అయితే మరింత దారుణం. దీనికి కారణాలేవైనా కొన్ని మెలకువలు పాటిస్తే మాత్రం ఆ పని సులువే అంటారు నిపుణులు



**. వారికి ఇచ్చేయండి..**
కొందరికి ఏ వస్తువులైనా పడేయాలంటే మనసొప్పదు. వంటపాత్రైనా, దుస్తులైనా సరే.. వాటినస్సలు వాకపోయినా సరే ఎవరికీ ఇవ్వడానికి ఒప్పుకోరు. కొందరు తల్లులైతే పిల్లల దుస్తులూ, బొమ్మలను జ్ఞాపకాలుగా చెబుతూ ఏళ్లతరబడి పోగేస్తుంటారు. ఏ జ్ఞాపకమైనా ఒకటీ, రెండు బాగుంటాయి. లెక్కకు మించితే ఇల్లంతా గందరగోళం. ఒకవేళ అదే కారణమైతే అమ్మ చీర, బుజ్జాయి మొదటిసారి వేసుకున్న డ్రెస్ వంటివాటిని చక్కగా ఫ్రేమ్ చేయించి గోడకు తగిలించండి. ఎప్పుడూ కళ్లముందు కనిపిస్తాయి. లేదంటే ఇలా ఓ రెండు మూడింటిని మీ దగ్గర పెట్టుకోండిచాలు. మిగిలిన అవసరమున్న వారికి ఇచ్చేయండి. అప్పుడు షెల్ఫ్‌లన్నీ ఖాళీ అవుతాయి. మిగిలినవాటిని ఎంచక్కా అమర్చుకోవచ్చు.

**సోటరేజ్ బాక్సులతో..** అవసరమున్నా లేకున్నా కనిపించిందల్లా కొని ఇంటిని నింపేసానతరు. చాలామందే కానీ, కొన్ని సార్లు అవి తమ దగ్గర ఉన్న విషయమూ వారికి జ్ఞాపకం ఉండదు. ఈ పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే.. ఆర్గనైజింగ్, స్టోరేజ్ బాక్సులు కొనండి. వీటిపై ఒక్కసారి పెట్టుబడి పెడితే.. ఏళ్లపాటు సులువుగా వాడుకోవచ్చు. సౌకర్యం కూడా. అయితే, ఇవి ఒకే రంగులోనో, ఒకే తరహాలో ఉంటే చూడ్డానికీ బాగుంటాయి. మదులూ, స్టేషనరీ, బ్యూటీ ఉత్పత్తులు పిల్లల యాక్సెసరీలను వేటికవే సర్దేయండి. ఏ వస్తువు ఎందులో ఉందో లేబులింగ్ చేసుకుని పెట్టుకోండి. దీంతో ఏది అవసరముందో దాన్నే బయటకు తీసి వాడుకుంటారు. శుభ్రం చేయాల్సి వచ్చినప్పుడూ అదే సూత్రాన్ని పాటిస్తే సమయం కలిసి వస్తుంది. శ్రమా ఉండదు. మడత పెట్టేవరకూ చాలా మంది ఇళ్లల్లో ఉతికిన దుస్తులే కుప్పలుగా పోసి ఉంటాయి. వాటిని మడతపెట్టే సమయం ఉండకపోవడమే ఓ కారణం. ఇలాంటప్పుడు వాటిని మంచాలమీదో, సోఫాల మీదో వేసి ఉంచేయకుండా ఆరినవాటిని ఓ పెద్ద బాస్కెట్ పెట్టి అందులో వేసేయండి. సమయం ఉన్నప్పుడు ఒక్కక్కటిగా ఫోల్డ్ చేసి షెల్ఫ్‌లో పెట్టేయొచ్చు. అప్పుడీ పని మీకు శ్రమ అనిపించదు. ▫

# తలనొప్పిని తగ్గించే పరిమళాలు..

**ఇంట్లో పిల్లలతో, ఆఫీసు పనితో తలనొప్పి సర్వ సాధారణం. విశ్రాంతి కోసం ఏదో బామ్‌ను రాసేస్తుంటాం. అలా కాకుండా కొన్ని పరిమాళాలతోనూ తలనొప్పి దూరం చేయొచ్చు అట. అదెలాగంటారా!**

✦. చాలామంది తలనొప్పికి ఓ టాబ్లెట్ వేసి ముసుగు కప్పి నిద్రపోతుంటారు. దీనికి బదులుగా, కొన్ని చుక్కల లావెండర్ నూనెను వేడినీటిలో వేసి నోరు, కళ్ల మూసి ఆవిరి పీల్చుకోవాలి. దీని పరిమళం ఒత్తిడినీ తద్వారా విచ్చే తలనొప్పి



తీవ్రతనూ తగ్గిస్తుంది.

✦. పుదీనా ఎసెన్షియల్ ఆయిల్‌ను అరోమాథెపీలో తలనొప్పితో పాటు నరాలు, కండరాల నొప్పికి ఉపయోగిస్తారు. దీన్ని నుదుటిపై రాయడమో, వాసన చూడటమో చేస్తే.. తలనొప్పి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది.

✦. చర్మ సౌందర్యానికి ఉపయోగించే రోజ్‌మేరీ ఆయిల్ కూడా ఉపశమనం అందిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఒత్తిడిని తగ్గించి ప్రంశాతతను కలిగిస్తాయి.

✦. టెన్షన్‌లో ఉన్నప్పుడు కూడా తలనొప్పి ఎక్కువ వస్తుంటుంది. అలాంటప్పుడు చమేలీ ఆయిల్ బాగా పనిచేస్తుంది. అందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆందోళన, ఒత్తిడిని తగ్గించి విశ్రాంతిని అందిస్తాయి. ▫

# కరుణించే దైవం వరుణుడు

ఆధ్యాత్మికం

సకల జీవరాశికీ మేలు చేసేది భగవంతుడు ఒక్కడే. కరువు కాటకాలు సంభవిస్తే దేవుడికే మొర పెట్టుకుంటారు. చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణించేది వరుణుడే. ఈ లోకాన్ని సదా సంరక్షించే వరుణదేవుడికరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాల్లో కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే.. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించడంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిర్లక్షనయంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని,. వాటితో విశ్వాన్ని గమనిస్తూ, ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తాడని పురాణ కథలు చెబుతున్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదీరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మహే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణఃప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు, వరుణుడి సంతానం వరుణ దేవుడు చతుర్భుజాలతో ధ్యనమిస్తాడు. భక్తితో ప్రార్థిసేటనత ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టీ, అనావృష్టీ ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరతాయి. ▫

# విడిపోవాలనుకుంటున్నారా ?

**ఆలుమగల బంధంలో అపోహలు, అపార్థాలు, అహాలకు చోటిస్తే ఎంతటి చిన్న వివాదమైనా సరే, సర్దుబాటులేని సమస్య అవుతుంది. ఇరువురినీ దూరం చేసేంత పెద్దదవుతుంది. ఇలాంటప్పుడు విడాకులే పరిష్కారం అనుకునేవారికోసం కలిసుండేందుకు నిపుణులు చెబుతోన్న చిట్కాలివి..**

● ఈ రోజుల్లో ఉద్యోగాలు చేసే భార్యాభర్తలు ఎక్కువే. బాధ్యతలు, పని ఒత్తిడి వంటివి ఎదుటివారికి సమయం కేటాయించే, పట్టించుకునే విషయంలో ఉదాసీనతకు కారణం అవ్వొచ్చు. కానీ అతలివారిలోనేమో ఈ తీరు అనుమానాలకూ, అపార్థాలకూ దారితీయొచ్చు. దీర్ఘకాలంలో ఇది మీ బంధాన్నీ బీటలు వార్చే ప్రమాదమూ ఉంది. అలాకాకూడదంటే.. ముందు మీ పరిస్థితిని అవతలివారికి అర్థమయ్యేలా చెప్పండి. తర్వాత కలిసి కూర్చుని ఇద్దరికీ అనువైన సమయమో, రోజో మీకోసం కేటాయించుకోండి. ఇది ఇరువురి పైనా ఒత్తిడి తగ్గిస్తుంది.



అలాగని దానికే ఫిక్సయిపోకుండా ఎప్పుడు సమయం ఉంటే అప్పుడు.. సరదాగా ఏ కాఫీ దుకాణానికో, పార్కుకో వెళ్లి రండి. మనసెంత హాయిగా ఉంటుందో !

● కొందరు తమకెంత ప్రేమున్నా దాన్ని ఎదుటివారికి సరిగా వ్యక్తపరచలేరు. ఇది కూడా కొన్నిసార్లు సమస్యలకు కారణం కావొచ్చు. ఎప్పుడైనా దంపతుల మధ్య అలకలు ఎదురైతే ఎడమొహం, పెడమొహంగా ఉండకండి. కాస్త ప్రేమ చూపించండి. దానికి ఎంతటి కోపాన్నైనా మంచులా కరిగించే శక్తి ఉంది. చేతిలో చేయ్యేసి అభద్రతను దూరం చేసేలా భరోసా ఇవ్వడం, హత్తుకోవడం, ఓ చిన్న ముద్దు, ఆశ్చర్యపరిచే చిన్నకానుక.. వంటివన్నీ మీ బంధాన్ని శాశ్వతం చేస్తాయి. మీ సమస్యల్ని దూరం చేస్తాయి. ▫

# సిరీస్ స్వీప్‌చేసిన టీమిండియా



## 192 పరుగుల టార్గెట్ ఛేదించి 3-1తో ఐదు టెస్టుల సిరీస్

**రాంచి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా కైవసంచేసుకుంది. నాలుగో టెస్టులో 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యం ఛేదించింది. విజయానికి మరో 70 పరుగులు అవసరమైన దశలో ఐదు వికెట్లు కోల్పోయిన భారత్‌ను శుభ్‌మన్‌గిల్, ధ్రువ్‌జురెల్‌ను ఆదుకున్నారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టుకు విజయం అందించారు. దీనితో ఐదు మ్యాచ్‌లు సిరీస్‌లో భారత్ నాలుగు మ్యాచ్‌లు ముగిసే రికి 3-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి మ్యాచ్‌లో భారత్ గెలిచినా, ఓడినా, డ్రాచేసుకున్నా సిరీస్ వశమైనట్లే. నాలుగో టెస్టులో బాధ్యతాయుతంగా ఆడిజట్టు విజయంలో కీలకపాత్రపోషించినయ ఉపవ ఆటగాడు వికెట్‌కీపర్‌ధ్రువ్ జురేల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఓవర్‌నైట్ స్కోరు 40 తో నాలుగోరోజు ఆటప్రారంభించిన టీమిండియా ఒకదశలో 84/0తో నిలిచింది. స్వల్ప వ్యవధిలో రోహిత్‌శర్మ 55, యశస్విజైస్వాల్ 37, రజత్‌పటీదార్, రవీంద్రజడేజా నాలుగు, సర్ఫరాజ్‌ఖాన్‌లు పరుగులే లేకుండా ఔట్ కావడంతో 120 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. స్పెషలిస్టు బ్యాటర్లు శుభ్‌మన్‌గిల్; ధ్రువ్ జురెల్‌లు మాత్రమే ఉన్నారు.

దీనితో వీరిద్దరిన ఔట్‌చేసి మ్యాచ్ లాగేయాలని ఇంగ్లండ్ చూసింది. కానీ ఇంగ్లండ్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. అబేధ్యమైన ఆరవ వికెట్‌కు 72 పరుగులుజోడించిన ఈ యంగ్ బ్యాటర్లు టీమిండియాకు సిరీస్ విజయాన్ని అందించారు. శుభ్‌మన్‌గిల్ 52, ధ్రువ్‌ఝురెల్ 39పరుగులతోనాటౌట్‌లు గా నిలిచారు. సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టుమార్చి ఏడునుంచి ధర్మశాల వేదికగా జరుగుతుంది. ఇప్పటికే సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది. దీనితో ఆమ్యాచ్‌ఫలితంతో సంబంధంలేకుండా సిరీస్‌ను టీమిండియా దక్కించుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్‌ఖ్సు 353 ఆలౌట్, భారత్ తొలి ఇన్నింగ్స్ 307 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 145కే ఆలౌట్‌కాగా భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు నష్టానికి 192 పరుగులచేసి టార్గెట్‌ఛేదించి సిరీస్ గెలిచింది.



## అంచనాలను మించిన యువ ఆటగాళ్లు

### -రోహిత్

**రాంచి:** యువ ఆటగాళ్లతోకూడిన టీమిండియా టెస్టు సిరీస్‌లో అదరగొట్టింది. దూకుడుమీదున్న ఇంగ్లండ్‌ను నేలకు దించి వరుసవిజయాలు సాధించింది. యశస్విజైౌస్వాల్ సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్ వంటి యంగ్‌ప్లేయర్లు అంచనాలకు మించి రాణించారు. నాలుగో టెస్టు విజయం అనంతరం రోహిత్‌శర్మ జట్టుకూర్పుగురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. సీనియర్లు తిరిగి వచ్చినా జట్టు కూర్పుపరంగా ఒత్తిడికి లోనుకాబోమని రోహిత్ అన్నాడు. కఠినమైన టెస్టు సిరీస్‌లో మాప్రదర్శనపట్ల సంతృప్తిగా ఉన్నామని మాకుర్రాళ్లు సత్తా చాటారని, ఇంగ్లండ్‌నుంచి ఎదురైన సవాళ్లను తట్టుకుని గెలవడం చాలా సంతోషంగా ఉందని, మేం ఎలా ఆడాలని అనుకున్నామో అలాగే ఆడామని, కొత్తగా జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు అంచనాలకు మించి రాణించారని, కోచ్‌రాహుల్‌ద్రవిడ్ చేసిందొకటే వాళ్లకు స్వేచ్ఛనిచ్చి వాళ్ల ఆట వాళ్లను ఆడనిచ్చాం. వారు ఒత్తిడికి గురికాకుండాచూసుకోవడమే మా బాధ్యత అనుకున్నానని రోహిత్ అన్నాడు. ధ్రువ్ జురేల్ ఈమ్యాచ్‌ను మావైపు తిప్పాడన్నాడు. గిల్ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని యశస్వి అంచనాలకు మించి రాణించాడని రోహిత్ అన్నాడు. యువ ఆటగాళ్లతో టీమిండియా నిండిపోయింది. కోహ్లి సహా ఇతర సీనియర్లు వచ్చినా మాకేం ఇబ్బందిలేదు. జట్టులో మార్పుల గురించి మాపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగానిర్ణయాలు తీసుకుంటామని చివరి మ్యాచ్‌లో కూడా ఇదే ఉత్సాహంతో బరిలోకి దిగుతామని రోహిత్‌అన్నాడు.

## థాంక్యూ రోహిత్ భయ్యా.. రాహుల్‌సర్!

### -ధ్రువ్‌జురేల్ భావోద్వేగం

**రాంచి:** ఇంగ్లండ్‌తోజ రిగిన టెస్టుసిరీస్‌లో రాంచి టెస్టులో ధ్రువ్‌జురేల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనపై నమ్మకం ఉంచినందుకు కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌లకు ధన్యవాదాలు తెలిపాడు. ఇంగ్లండ్‌తోమూడో టెస్టు సందర్భంగా రాజ్‌కోట్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. వికెట్‌కీపర్ బ్యాటర్‌గా తుదిజట్టులో చోటు దక్కించుకున్న యూపీ ఆటగాడు అరంగేట్రంలోనే



పర్వాలేదనిపించాడు. రాజ్‌కోట్‌లో కీపింగ్ నైపుణ్యంతోపాటు బ్యాటింగ్ మెరుపులనూ చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులతో మెరిసి రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ అవసరమే లేకుండా సహచరులు జట్టును గెలిపించారు. అర్థశతకానికి నాలుగుపరుగుల దూరంలోనిలిచిన ధ్రువ్ నాలుగో టెస్టులోమాత్రం అద్భుతప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగులుసాధించాడు. సెంచరీ చేజారినా అంతకంటే గొప్ప ఇన్నింగ్సే ఆడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్ 52 నాటౌట్‌తోకలిసి జట్టుకు విజయం తెచ్చాడు. 39 పరుగులతో అజేయంగా నిలిచాడు. తద్వారా టీమిండియాను గెలిపించి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఆవార్డు అందుకున్నాడు. ఈసందర్భంగా ఎక్స్ వేదికగా ఆనందం పంచుకుంటూ రోహిత్‌భయ్యా, రాహుల్‌సర్ ఈ కుర్రాడిని నమ్మినందుకు మీకు ధనయవాదాలు అంటూ వాళ్లిద్దరినీ ఆత్మీయంగా ఆలింగనంచేసుకున్న ఫోటోలు పంచుకున్నాడు.ధ్రువ్ జురేల్ తండ్రి కార్గిల్‌యుద్ధంలో పాల్గొన్నారు.



## ప్రొఫెషనల్ క్రికెట్‌లోకి పాండ్యా రీఎంట్రీ!

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా నాలుగునెలల విరామం తర్వాత మళ్లీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు. ఐపిఎల్ 2024 ఆరంభానికి ముందు ఆతడు ముంబై వేదికగా జరుగుతున్న డివై పాటిల్ టి20 కప్ 2024లో రీఎంట్రీ ఇచ్చాడు. వన్డే వరల్డ్‌కప్‌లో పూణే వేదికగా బంగ్లాతోజరిగిన మ్యాచ్‌లో బౌలింగ్‌చేస్తూ కాలికి గాయమైన హార్ధిక్ కీలక సిరీస్‌లన్నింటికీ దూరం అయ్యాడు. ఎడమ కాలిమడమకు గాయం కావడంతో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకున్న పాండ్యా కొద్దిరోజులపాటు బరోడాలోని కిరణ్‌మోరే అకాడమీలో శిక్షణ తీసుకన్నాడు. అక్కడ అన్న కృనాల్ పాండ్య,ఇషాన్ కిషన్‌లతో కలిసిశిక్షణ పొందాడు. బెంగళూరులోని ఎన్సీలో చేరి రిషబ్ పంత్‌తోకలిసి వార్మప్ మ్యాచ్‌లు ఆడాడు. జాతీయ జట్టులోకి రావాలన్నా, ఐపిఎల్‌లు ఆడాలన్నా దేశవాళీలు తప్పనిసరి అని బిసిసిఐ ఆదేశించడంతో పాండ్యా డీవై పాటిల్ టి20 కంప్‌లో ఆడుతున్నాడు. ఈటోర్నీలో రిలయన్స్‌వన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్ధిక్ పాండ్యా టీమ్‌లో తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, విష్ణువినోద్‌లు ఉన్నారు. వీళ్లంతా ఐపిఎల్‌లోముంబయి ఇండియన్స్‌కు ఆడేవారే. తొలిమ్యాచ్‌లో బిపిసిఎల్‌తో తలపుడుతోంది.

## ఆంధ్ర క్రికెట్‌కు ఇకపై ఆడేది లేదు

### -హనుమ విహారి



అమరావతి: ఆంధ్రక్రికెట్ జట్టుకు ఇక భవిష్యత్తులో ఆడబోనని క్రికెటర్ హనుమ విహారి స్పష్టంచేసాడు. క్రికెట్‌లో ఏపీ రాజకీయ నాయకుని జోక్యం ఉందని మనస్తాపం వ్యక్తంచేస్తూ ఇన్‌స్టాలో విహారిపోస్టుచేసాడు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట ఉండలేనని తెలిపాడు. రాజకీయ నేత కుమారడికోసం నన్ను కెప్టెన్సీనుంచి తప్పించారని, రంజీ మ్యాచ్ సందర్భంగా 17వ ఆటగాడిపై ఆటపరంగా అరిచాను. ఆతడు నాపై రాజకీయ నేత అయిన తన తండ్రికి చెప్పాడు. ఆయన నాపై చర్యలకోసం ఆంధ్రక్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడిచేసాడు. ఆ ఒత్తిడితోనే నన్ను కెప్టెన్సీనుంచి తప్పించారు.వ్యక్తిగతంగా తాను ఎవ్వరినీ ఏమీ అనలేదని ఆన్నాడు. రంజీట్రోఫీలో టైటిల్‌కోసం మేం ఎంతోసపోరాడామని, ఆంధ్ర జట్టుతరపున మరో క్వార్టర్స్ఓడిపోవడం చాలా బాధగా ఉందని, నేను చేసే ఈపోస్టుతో కొన్ని వాస్తవాలు మీకు చెపుతున్నానని హనుమ విహారి అన్నాడు. బెంగాల్‌తో ఆడిన ఫస్ట్‌మ్యాచ్‌కు నేనే కెప్టెన్‌గాఉన్నానని,మ్యాచ్‌సమయంలో తాను 17వ ఆటగాడిపై అరిచానని దానితో కోపంచెందిన ఆతడి తండ్రి ఎసిఎపై ఒత్తిడి తెచ్చాడని, అందువల్లనే ఎలాంటి తప్పులేకపోయినా కెప్టెన్సీ తొలగించారన్నాడు.

## డబ్ల్యుటిసి రికార్డుల్లో మెరుగుపడిన భారత్



**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిన భారత్‌ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023'25 సీజన్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్‌ను సమీపించింది. భారత్‌స్థానంలో మార్పులు లేనప్పటికీ విజయాల శాతంలో మాత్రం వృద్ధినమోదయింది. ప్రస్తుతం భారత్‌రెండోస్థానంలో 64.58 శాతంతో కొనసాగుతోంది. ఈ టెస్టుకుముందు టీమిండియా విజయాలశాతం 59.52గా ఉండేది. పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 75శాతంతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 55, బంగ్లాదేశ్ 50, పాకిస్థాన్ 36.66శాతంతో తొలి ఐదుస్థానాల్లో నిలిచాయి. భారత్‌చేతిలో సిరీస్‌ను కోల్పోయిన ఇంగ్లండ్‌స్థానం మరింత పతనమైంది. ప్రస్తుతం 19.44శాతంతో ఎనిమిదోస్థానానికి పడిపోయింది. ఇక రాంచీ టెస్టులో భారత్ 200 కంటే తక్కువ స్కోరును ఛేదించి గెలవడం 30వ సారి. మొత్తం 33 మ్యాచ్‌ల్లోమూడింటిని డ్రాచేసుకుంది. ఒక్క మ్యాచ్‌ను కూడా కోల్పోలేదు. పదేళ్లలో స్వదేశం వేదికగా భారత్ 150ప్లస్ టార్గెట్‌ను ఛేదించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 2013లో ఢిల్లీలోజరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. భారత్ 0-1తేడాతో వెనకబడి సిరీస్‌ను సొంతంచేసుకోడం ఏడోసారి. ఇందులో ఇంగ్లండ్‌పై మూడు సిరీస్‌లు ఉండటం విశేషం. ఇక భారత్‌లో వరుసగా 17వ ద్వైపాక్షిక సిరీస్‌ను గెలుచుకుంది. బెన్‌స్టోక్స్ బ్రెండన్ మెక్‌కల్లమ్ నేతృత్వంలో తొలిసారి ఇంగ్లండ్ సిరీస్‌ను కోల్పోయింది. వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడమూ ఇదే మొదటిసారి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ అశ్విన్ 17 వికెట్లు తీసాడు. నాలుగోటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లప్రదర్శనచేసాడు. టెస్టుల్లో ఇలా అత్యధికసార్లు చేసిన బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. కుంబ్లేకూడా వికెట్లుతీసినా 132 టెస్టులపట్టాయి. స్వదేశంలో అత్యధిక వికెట్లుతీసిన బౌలర్‌గా అశ్విన్ 354, అనిల్‌కుంబ్లేను 350 వికెట్లపరంగా అధిగమించాడు.

# వాణిజ్యం

## పేటిఎం షేర్ల ర్యాలీ


**ముంబై, ఫిబ్రవరి 26:** బ్యాంకింగ్ రెగ్యులేటరీ ఆర్‌బిఐ ఇటీవల తీసుకున్న కఠిన నిర్ణయాలు పేటిఎం కంపెనీని ఒక్కసారిగా పాతాళానికి పడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో పెట్టుబడి దారులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. అయితే సోమవారం పేటిఎం షేర్లు తిరిగి పుంజుకున్నాయి. దాదాపు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నెలకొంది. పేలవ ప్రదర్శన నుంచి పేలుడు పెరుగుదలకు ఒక వార్త కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి యుపిఐ చెల్లింపుల కోసం థర్డ్ పార్టీ అప్లికేషన్‌గా వ్యవహరించడానికి అనుమతించమని పేటిఎం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని అభ్యర్థించిన విషయం విదితమే. ఈ విషయంలో పేటిఎం అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్‌పిసిఐకి సూచించినట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. నిబంధనల ప్రకారం పేటిఎం యుపిఐ కోసం థర్డ్ పార్టీ యాప్‌గా పనిచేయవచ్చో లేదో పరిశీలించాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. పేటిఎం



పేమెంట్స్ యుపిఐ చెల్లింపుల కోసం పేటిఎం ఎన్‌పిసిఐ నుంచి అనుమతి పొంది నట్లయితే, అది వారికి గొప్ప ఉపశమనాన్నిచ్చే వార్త అవుతుంది. అయితే దీనికోసం వారు కొత్త బ్యాంకును గుర్తించాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో యుపిఐ చెల్లింపులు నిర్వహించేందు కు వీలుగా ఉన్న 4-5 బ్యాంకుల వివరాలను పేటిఎం ఎన్పీసిఐకిఅందించాలని రిజర్వ్‌బ్యాంకు వెల్లడించింది. ఈ వ్యవహారంలో పేటిఎం ఎన్‌పిసిఐ నిర్ణయం కోసం వేచి ఉంది. ఇది పేటిఎంకు అనుకూలంగా వస్తుందో లేదో చూడాలి. అయితే మొత్తానికి వార్త సానుకూలమైనది కావడంతో సోమవారం షేర్లు 5శాతం లాభంతో రూ.428.10 వద్ద మార్కెట్లో కొనసాగింది.

## చిప్‌తయారీ రంగానికి 21 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ సెమీ కండక్టర్ల తయారీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన విదేశీ కంపెనీలు ఇపుడిపుడే భారత్‌లో చిప్‌తయారీ కంపెనీల ఏర్పాటుకు సిద్ధం అవుతు న్నాయి. మొత్తంగాచూస్తే 21 బిలియన్ డాలర్ల సెమికండక్టర్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. వీటి లో ఇజ్రాయిల్‌కు చెందిన టవర్‌సెమికండక్టర్ యూనిట్ తొమ్మిది బిలియన్ డాలర్ల ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తోంది. టాటాగ్రూప్ 8 బిలియన్ చిఫ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్‌లోనే ఈరెండు ప్లాంట్లు వస్తున్నాయి. దేశీయ సామర్థ్యాలను పెంచుకుంటూ పోతుంటే ఇపుడు అమెరికా, జపాన్, చైనా దేశాలు ఈ సెమికండక్టర్ తయారీ రంగానికి ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నా యి. దీనితో ఇపుడు




చిప్‌ల తయారీలో భారత్ గ్లోబల్ ఉత్పత్తిహబ్‌గా మారు తోంది. అంతర్జాతీయ చిప్ తయారీదారులు దేశంలోనికి ఎక్కువ మంది వస్తున్నారు. ఈరంగాన్ని తమ గ్రిప్‌లో ఉంచుకునేందుకుగాను ఎక్కువ పెట్టుబడులు కూడా పెడుతున్నారు. చిప్ తయారీ రంగంలో ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీలు రాయితీలు ఇస్తోంది. ఈ రంగంలో వచ్చి పెట్టుబడుల్లో సగం వరకూ ముందు ప్రభుత్వపరంగా భరిస్తుంది. ఇందుకోసం ప్రాథమికంగా పది బిలియన్ డాలర్ల బడ్జెట్‌ను కూడా కేటాయించింది. ప్రపంచంలోనే వర్ధమాన దేశంగా వర్ధిల్లుతూ అభివృద్ధి చెందిన దేశంగా వేగంగా ముందుకు పోతున్న భారత్ ఇపుడు ఈ రంగం పై ఎక్కువ ఫోకస్ పెంచింది. ఇందుకోసం ప్రోత్సాహకాలను కూడా భారీగా ఇస్తోంది. వేదాంత రిసోర్సెస్‌తో విదేశీ కంపెనీలు టైఅప్‌కు వస్తున్నాయి. తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ టెక్నాలజీగ్రూప్ భారత భాగస్వాములను అన్వేషి స్తోంది. చిప్ డిజైన్ టెక్నాలజీలో భారత్‌తో టైఅప్‌తోనే నడుస్తుందని అంచనా. యాపిల్ ఇంక్ కంపెనీ ఐఫోన్‌లలో ఎక్కువ పెట్టుబడులు పెట్టి ఎగుమతులు చేస్తోంది. సెమికండక్టర్ ఫండ్ అమెరికా మెమెరీ మేకర్‌మైనరకాన్ టెక్నాలజీ ఇంక్‌కు 2.75 బిలియన్ డాలర్లతో కూడిన అసెంబ్లీ టెస్టింగ్ కేంద్రం గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోంది.

## టాటా గ్రూప్ నుంచి మరో ఐపిఒ!

**ముంబై, ఫిబ్రవరి 26:** టాటాగ్రూప్ మరో ఐపిఒ కి సన్నద్ధమవుతున్నట్లు తెలిసిం ది. విద్యుత్తు వాహన తయారీ కంపెనీ 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్'ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోం ది. దీని ద్వారా 1-2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకి స్తూ ఒక సంస్థ వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపిఒ ఉండొచ్చని తెలిసింది. టాటా మోటార్స్‌కు అనుబంధంగా పని చేస్తున్న టిపిఇఎం దేశంలో అతి పెద్ద విద్యుత్తు వాహన తయారీ సంస్థగా కొనసాగుతోంది.నెక్సన్, టియాగో వంటి వాటిల్లో ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతానికి ప్రయాణికుల వాహన విభాగంలో దేశీయంగా ఈ కంపెనీదే 80 శాతం మార్కెట్ వాటా. 2023 జనవరిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ



టిపిజి నుంచి టిపిఇఎం ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించిందఇ. అప్పటికి కంపెనీ విలువ 9.5-10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే లక్ష్యంలో భాగంగా ఈ మొత్తం సమకూర్చుకుంది. 2023-24లో టాటా మోటార్స్ 53వేల విద్యుత్తు కార్లను విక్రయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష వాహనాల వరకు అమ్ముడవుతాయని అంచనా. 2024 జనవరిలో కంపెనీ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 69శాతం పుంజుకొని 6,979 యూనిట్లకు చేరాయి. వచ్చే 3-4 యేళ్లలో మొత్తం 10 విద్యుత్తు కార్లను తీసుకురావాలని యోచిస్తోంది. టాటా నెక్సాన్. ఎలక్ట్రిక్ కార్ల ధర ఇప్పుడు రూ.14.49 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. టియాగో ఎలక్ట్రిక్ వాహనాలు రూ.7.9 లక్షల నుంచి లభిస్తోంది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు తగ్గగా, టియాగోపై రూ.70వేల వరకు రాయితీ ఇస్తోంది. గత యేడాది టాటా టెక్ ఐపిఒకి వచ్చిన విషయం విదితమే. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ గ్రూప్ నుంచి వచ్చిన పబ్లిక్ ఇష్యూ ఇది. అంతా ఊహించినట్లుగానే దీనికి భారీ స్పందన లభించింది. రూ.3,042 కోట్లు సమీకరించేందుకు వచ్చిన ఈ ఇష్యూలో 4.5 కోట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 69.4 రెట్ల స్పందన లభించింది. ఒక్కో షేరు ఇష్యూ ధరను రూ.500గా నిర్ణయించగా, స్టాక్ ఎక్స్ఛేంజీల్లో రూ.1,200 దగ్గర లిస్టయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.